సాహితీ సంచిక / ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha Digital
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
17-1-2026 శనివారం సంపుటి: 31 సంచిక: 346 పేజీలు: 10+4 వెల: 6.50


తన 'శాంతి'ని ట్రంప్‌కు ఇచ్చిన మచాడో

జస్టిస్ వర్మకు సుప్రీం కోర్టులో చుక్కెదురు 5లో






# స్పీకర్‌కు ఇదే చివరి ఛాన్స్

## ఎమ్మెల్యేల కేసుపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు


## 2 వారాల్లో స్పష్టమైన వివరాలు అందిస్తే మరో రెండు వారాలు గడువు ఇస్తామని వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 16:** బిఆర్ఎస్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీం కోర్టులో విచారణ వాయిదా పడింది. రెండు వారాల తరువాత ముగ్గురు(కడియం శ్రీహరి, దానం నాగేందర్, సంజయ్)ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేపట్టిన ప్రక్రియపై అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. అయితే నాలుగు వారాల సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ న్యాయస్థానాన్ని కోరారు. ఈ కేసులో పురోగతిని పరిశీలించి అవసరమైతే మరో రెండు వారాల గడువు పెంచుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు ఇదే చివరి అవకాశం అంటూ ఈ సందర్భంగా సుప్రీంకోర్టు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని ఈలోపే నిర్ణయం తీసుకోవాల్సి ఉండేదని ధర్మాసనం పేర్కొంది. ఇకపై కూడా నిర్ణయం తీసుకోకుండా ఉండా ఆలస్యం చేస్తే తగిన పరిణామాలు తప్పవని సుప్రీకోర్టు స్పీకర్‌కు హెచ్చరించింది. శుక్రవారం ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, >>2

### పోచారం, కాలె యాదయ్యకు అసెంబ్లీ స్పీకర్ క్లీన్-చిట్ 2



శుక్రవారం గోల్కొండలో అట్టహాసంగా ప్రారంభమైన హాట్ ఎయిర్‌బెలూన్ ఫెస్టివల్



# రాజధానిలో హాట్ ఎయిర్‌బెలూన్ వేడుకలు

## పర్యాటకంలో కొత్త అధ్యాయం: మంత్రి జూపల్లి

**హైదరాబాద్ (మెహిదీపట్నం), జనవరి 16, ప్రభాతవార్త :** పర్యాటక రంగంలో హార్ట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ ఒక కొత్త అధ్యాయమని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అభివర్ణించారు. వినూత్న ఆలోచనలకు తెలంగాణ వేదిక అని చాటి చెప్పడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. చారిత్రక గోల్కొండ కోట గోల్ఫ్ క్లబ్ వేదికగా నిర్వహించిన హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ కార్యక్రమానికి మంత్రి జూపల్లి ముఖ్య అతిథిగా హాజరై అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం మంత్రి స్వయంగా హాట్ ఎయిర్ బెలూన్‌లో విహరించి సందడి చేశారు. గోల్కొండ కోట >>2


## రెండేళ్లలో ప్రభుత్వ ఉద్యోగాలు

# 70 వేలు ఇచ్చాం

### నిరుద్యోగ యువత పార్టీల చేతిలో ఆయుధాలు కావొద్దు

### ఉద్యోగుల జీతంలో 10శాతం కట్ చేసి తల్లిదండ్రులకు అందిస్తాం

### గ్రూప్-3 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసిన సీఎం రేవంత్‌రెడ్డి




శుక్రవారం హైదరాబాద్‌లో గ్రూప్-3 అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 16:** బిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగుల ఆశలు నెరవేరలేదని, నిరుద్యోగుల జీవితాలతో బిఆర్ఎస్ పాలకులు ఆడుకున్నారని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. బిఆర్ఎస్ పాలనలో ఆ పార్టీ నేతలు.. వారి స్వప్ర యోజనాలే చూసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ పెద్దల ఉద్యోగాలు ఊడగొట్టి, తమకు ఉద్యోగాలు ఇచ్చే ప్రజా ప్రభుత్వాన్ని యువత తెచ్చుకున్నారని అన్నారు. శుక్రవారం హైటెక్ సిటీ సమీపంలోని శిల్పకళా వేదికలో కొలువుల పండగ కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా >>2

# సదర్మాట్ తో సాగునీటి విప్లవం

### గోదావరి జలాలతో ఉత్తర తెలంగాణకు జీవం

### కొరాట చనాక నుంచి నీటి విడుదల

### సదర్మాట్ బ్యారేజ్ జాతికి అంకితం చేసిన సిఎం రేవంత్‌రెడ్డి



సదర్మాట్ బ్యారేజ్‌ను జాతికి అంకితం చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 16, ప్రభాతవార్త :** నిర్మల్ జిల్లా అభివృద్ధి చరిత్రలో ప్రజల చిరకాల స్వప్నానికి రూపం దాల్చుతూ, శుక్రవారం సువర్ణాధ్యాయం నమోదైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల సమక్షంలో జిల్లాలోని కొరాట చనాక బ్యారేజ్ నుంచి అధికారికంగా నీటిని విడుదల చేశారు. అనంతరం మామడ మండలం పొన్కల్ గ్రామ సమీపంలో నిర్మించిన సదర్మాట్ బ్యారేజీని లంఛానంగా జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ >>2



# ముంబై కార్పొరేషన్‌లో బిజెపి కూటమి హవా

### అధిక స్థానాలు 'మహాయుతి'కే

**మంబయి, జనవరి 16:** మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి క్లీన్ స్వీప్ దిశగా దూసుకుపోయింది. ముఖ్యంగా ఆసియాలోనే అత్యంత ధనిక మున్సిపల్ కార్పొరేషన్ అయిన బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ)పై గత 25 ఏళ్లుగా ఉన్న ఠాక్రేల పట్టును బిజెపిషిండే సేన కూటమి బద్దలు కొట్టింది. బీఎంసీ పరిధిలో మొత్తం 227 స్థానాలు ఉండగా మేయర్ పీఠాన్ని దక్కించు కోవడానికి 114 స్థానాలు అవసరం కాగా మహాయుతి కూటమి స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించింది. బిజెపి, షిండే శివసేన నేతృ త్వంలోని మహాయుతి కూటమి >>2

### గాదె ఇన్నయ్యకు 48 గంటల బెయిల్ 2

# ధరణి కుంభకోణం సూత్రధారి బస్వరాజు!

### అక్రమాల వలయాన్ని ఛేదించిన పోలీసులు

### రంగంలోకి ఎసిబి, సైబర్ విభాగాలు

### అక్రమార్కుల మెడకు బిగుస్తున్న ఉచ్చు

### 15 మంది అరెస్టు, మరో 9 మంది పరార్

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:** ధరణి, భూభారతి రిజిస్ట్రేషన్ వ్యవస్థలోనే లొసుగులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొట్టిన కుంభకోణం గుట్టు ఎట్టకేలకు రట్టయింది. జనగామ, యాదాద్రి జిల్లాలను కుదిపేసిన రూ.3.90 కోట్ల కుంభకోణంలో అసలు సూత్రధారి పసునూరి బసవరాజుగా పోలీసులు నిర్ధారించారు. మొత్తం ముఠాలోని 15 మంది నిందితులను అరెస్టు చేయగా, మరో 9 మంది పరారీలో ఉన్నారు. కేసు తీవ్రత దృష్ట్యా ఏసీబీ, సైబర్ సెక్యూరిటీ విభాగాలుదర్యాప్తులోకి దిగాయి.

**నిందితుల నుంచి పోలీసులు భారీగా స్వాధీనం**

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నకిలీ డాక్యుమెంట్ల సృష్టికర్తలను ఆదుపులోకి తీసుకొని పోలీసులు కూపీలాగడంతో అసలు బండారం బట్టబయలు అయింది. నిందితుల నుంచి రూ.63.19 లక్షల నగదు, సుమారు రూ.1 కోటి విలువైనవి ఆస్తి పత్రాలు, 1 కారు, 2 ల్యాప్‌టాప్‌లు, 5 డెస్క్‌టాప్ కంప్యూటర్లు, 17 సెల్‌ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ పరికరాల్లో ధరణి లాగిన్ వివరాలు, మార్పు చేసిన చలాన్లు, మధ్యవర్తుల జాబితాలు ఉన్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ విలేకరుల ముందు పూర్తి వివరాలను వెల్లడించారు. >>2





శుక్రవారం తమిళనాడులోని అవనీయపురంలో సాగిన జల్లికట్టు పోటీల దృశ్యం

# తమిళనాడు జల్లికట్టులో హింస

## కట్టుతప్పి జనంలోకి దూసుకెళ్లిన ఎద్దు

## ఒకరి మృతి, పది మంది పరిస్థితి విషమం

## 50 మందికిపైగా తీవ్రగాయాలు

**అవనీయపురం(తమిళనాడు), జనవరి 16:** సంక్రాంతి పండగ అయినా ఇంకా తమిళనాడు జల్లికట్టు పోటీలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా ఈ పోటీల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. వేలూరు జిల్లాల్లో జరుగుతున్న జల్లికట్టు పోటీల్లో యువకులపై ఎద్దులు దూసుకెళ్లాయి. చికిత్స పొందుతున్న క్షతగాత్రుల్లో ఒకరు మృతి చెందారు. తమిళనాడు లో సంక్రాంతి పండగ సందర్భంగా జరిగే సాంప్రదాయ క్రీడ జల్లికట్టు లో పెను ప్రమాదం జరిగింది. మకర సంక్రాంతి సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో జల్లికట్టు క్రీడలను నిర్వహిస్తారు. ఎద్దులను లొంగదీసుకోవడం జల్లికట్టులో ప్రధానాశం. వేలూరు జిలాలోని అవనీయపురంలో జరిగిన ఈ జల్లికట్టు ఎద్దుల పందాలు పోటీలు జరుగుతున్నాయి. ఈ జల్లికట్టు కార్యక్రమంలో ఎద్దు ప్రజలపైకి వచ్చి చాలా మందిని గాయపరిచింది. ఇందులో చాలా ఎద్దులు పాల్గొన్నాయి. జల్లి కట్టు పోటీలను చూడానికి వచ్చిన కొందరు యువకులపై ఎద్దులు దూసుకెళ్లాయి. దీంతో క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న యువకుడు మృతి చెందాడు. విషమంగా ఉన్న 10 మందికి చికిత్స కొనసాగుతుంది. సుమారు 50 మందికిపైగా తీవ్రగాయాలపాలయినట్లు తెలుస్తోంది. 600 మందికిపైగా క్రీడాకారులు పాల్గొన్న ఈ ఈవెంట్‌లో వెయ్యికిపైగా ఎద్దులు పాల్గొన్నట్లు నిర్వాహకులుచెపుతున్నారు.

# ధరణి కుంభకోణం సూత్రధారి బస్వరాజు!

>> కుంభకోణం ఎలా జరిగింది? ..(పోలీసుల దర్యాప్తు ప్రకారం)... యాదగిరిగుట్టలో ఆన్‌లైన్ సేవా కేంద్రం నడిపే పసునూరి బసవరాజు, జెల్లా పాండు ఈ నెట్‌వర్క్‌కు కేంద్రంగా వ్యవహరించారు. మరో కీలక నిందితుడు గణేష్ కుమార్ రైతులను సంప్రదించి,ఎన్‌ఆర్‌ఐ ఖాతా ద్వారా చెల్లిస్తాం , పని త్వరగా పూర్తవుతుందని చెప్పి పూర్తి మొత్తాన్ని మీ-సేవ కేంద్రాల ద్వారా నగదుగా వసూలు చేసేవాడు.తర్వాత ఆ చలాన్లను బసవరాజు ధరణి/భూభారతి పోర్టల్‌లోని ఎడిట్ అప్లికేషన్ ఫీచర్‌తో మార్చి ఫీజు మొత్తాన్ని తగ్గించి మొబైల్ ద్వారా రైతులకు తిరిగి పంపేవాడు. ఆ మార్పు చేసిన (నకిలీ) చలాన్లను స్థానిక ఎమ్మార్వో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మధ్యవర్తుల ద్వారా సమర్పించి, ప్రభుత్వానికి తక్కువ మొత్తం చెల్లించి మిగతా సొమ్మును ముఠా పంచుకున్నట్లు గుర్తించారు.

**కమీషన్ల వ్యవస్థనే అక్రమాలకు బీజం**

పోలీసుల విచారణలో కీలక అంశాలు బయటపడినాయి. మీ-సేవ నిర్వాహకులు, ఆన్‌లైన్ ఏజెంట్లు, మధ్యవర్తులకు 10 శాతం నుంచి 30 శాతం వరకు కమిషన్ బోగస్ డాక్యుమెట్ల సృష్టికర్త బస్వరాజు చెల్లిస్తూ ప్రభుత్వ ఆదాయానికి కోట్లలో గండి కొట్టారు.ధరణి పత్రాలను బయట కేంద్రాల్లో కాకుండా ప్రధాన నిందితులే తమ వద్దే నమోదు చేయడం ద్వారా పూర్తి నియంత్రణ తమ చేతుల్లో ఉంచుకున్నారు. ఈ ముఠా రెండు జిల్లాల్లో 1,080 భూమి రిజిస్ట్రేషన్ పత్రాల్లో అవకతవకలకు పాల్పడింది. మొత్తం 22 కేసులు నమోదు కాగా: జనగామ జిల్లాలో7 కేసులు, యాదాద్రి జిల్లాలో15 కేసులు తాసిల్దార్ల ఫిర్యాదుల మేరకు నమోదు అయ్యాయి. కేసు విచారణ దర్యాప్తు మరింత ముందుకెళ్తే ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం లేకపోలేదు.

**పోలీసులు అరెస్టు చేసిన నిందితులు వీరే**

నకిలీ డాక్యుమెంట్ల కుంభకోణంలో కీలక పాత్ర పోషించిన 15 మంది అరెస్ట్...అరెస్టు అయిన వారిలో..పసునూరి బసవరాజు (32) యాదాద్రి,జెల్లా పాండు (46) యాదాద్రి,మహేశ్వరం గణేష్ కుమార్ (39) యాదాద్రి,ఈగజులపాటి శ్రీనాథ్ (35) జనగామ,యెనగంధుల వెంకటేష్ జనగామ, కోదురి శ్రావణ్ (35) జనగామ,కొలిపాక సతీష్ కుమార్ (36) కొడకండ్ల, తడూరి రంజిత్ కుమార్ (39) నర్మెట్ట,దుంపల కిషన్ రెడ్డి (29) - ఆత్మకూర్(ఎం) యాదాద్రి జిల్లా, దశరథ మేఘావత్ (28) తురుపల్లి యాదాద్రి జిల్లా, నారా భాను ప్రసాద్ (30) యాదగిరిగుట్ట, గొపగాను శ్రీనాథ్ (32) అమంగళ్, ఒగ్గు కర్ణాకర్ (42) యాదాద్రి, శివకుమార్ (33) అమంగళ్, అలేటి నాగరాజు (32) యాదాద్రి ఉన్నారు.పరారీలో ఉన్న 9 మంది కోసం లుక్ అవుట్ నోటీసులు జారీ జారీ చేయడంతో పాటు నిందితుల కోసం పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తును ముమ్మరం చేస్తున్నారు.వ్యవస్థలోని లొసుగులే ఆయుధంగా మలుచుకొని నిందితులు ఈ అక్రమాలకు పాల్పడ్డారు. ధరణిలో ఎడిట్ ఆప్షన్‌కు సరైన ఆడిట్ ట్రయిల్ లేకపోవడం మీ-సేవ కేంద్రాలపై కఠిన పర్యవేక్షణ లేకపోవడంమే.

**ఎసిబి, సైబర్ దర్యాప్తు ముమ్మరం**

ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఉందా? సర్వర్ లాగ్స్, డిజిటల్ ఫుట్‌ప్రింట్స్ విశ్లేషణ ,బ్యాంకు లావాదేవీల ట్రాకింగ్,మరిన్ని ఆస్తుల గుర్తింపు కోసం ఏసీబీ బృందాలు, సైబర్ సెక్యూరిటీ విభాగాలు వేరువేరుగా ఈ కేసును మరింత వేగవంతంగా పూర్తి చేసినందుకు ప్రత్యేక దర్యాప్తు చేస్తున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది .ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీ పండరి చేతన్, ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్ రెడ్డి తదితర సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.



మాజీ సిఎం కెసిఆర్ నివాసంలో జరిగిన సంక్రాంతి వేడుకల దృశ్యం

# రాజధానిలో హాట్ బెలూన్ వేడుకలు

>> గోల్ఫ్ క్లబ్ నుంచి ప్రారంభమైన హార్ట్ ఎయిర్ బెలూన్ లో గంటన్నర సేపు 13 కిలో మీటర్లు విహరించి అప్పొజిగూడ శివారులో దిగారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఒకవైపు ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ ద్వారా తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను మరియు ఆతిథ్యాన్ని చాటుతుండగా, మరోవైపు హాట్ ఎయిర్ బెలూన్ డ్రోన్ ఫెస్టివల్ ద్వారా ఆధునిక సాంకేతికతను, భవిష్యత్తు దృక్పథాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రపంచ పర్యాటక కేంద్రంగా తెలంగాణలోని సహజ సౌందర్యాన్ని, చారిత్రక వారసత్వాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్మన్నారు. డెస్టినేషన్ తెలంగాణ అనే బ్రాండ్‌ను బలోపేతం చేస్తూ..కేవలం దేశీయ పర్యాటకులనే కాకుండా విదేశీ పర్యాటకులను కూడా ఆకర్షించేలా ఇటువంటి సాహసోపేత క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. పర్యాటకులు కేవలం సందర్శించడమే కాకుండా, ఒక గొప్ప అనుభూతిని పొందేలా వినూత్న కార్యక్రమాలను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పర్యాటక విధానం ద్వారా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షిస్తూ, భాగస్వామ్య పద్ధతిలో ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, నాణ్యమైన సేవలను అందుబాటులోకి తీసుకు వస్తున్నామని వివరించారు. ఈ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి, ఆదాయ మార్గాలను పెంచడమే లక్ష్యయమన్నారు. ఇదొక అద్భుత అనుభూతి, తెలంగాణ సంప్రదాయానికి గౌరవం, సాంకేతికతకు స్వాగతం పలుకుతూ పర్యాటక రంగంలో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతామన్నారు. నేడు ఆకాశంలో ఎగురుతున్న ఈ బెలూన్లు..తెలంగాణ పర్యాటక రంగం ప్రపంచ స్థాయి ఎత్తులకు చేరుకోబోతోందనడానికి నిదర్శనమన్నారు. కుటుంబ సభ్యులు, యువత, పిల్లలందరికీ ఈ ఫెస్టివల్ ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోతుందని, ప్రతి ఒక్కరూ ఈ వేడుకల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరక్టర్ క్రాంతి వల్లూరి, పర్యాటక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ముంబై కార్పొరేషన్‌లో...

>> 116 స్థానాలు దక్కించుకుంది. అందులో బీజేపీ 88 సీట్లు సాధించగా షిండే సేన 28 స్థానాల్లో విజయం సాధించింది. ఇక ఠాక్రే కూటమికి 82 సీట్లు రాగా అందులో ఉద్ధవ్ శివసేన 74 స్థానాల్లో, రాజ్ ఠాక్రే నేతృత్వంలోని మహారాష్ట్ర నవ నిర్మాణ సేన 8 స్థానాల్లో గెలుపొందింది. కాంగ్రెస్ పార్టీ 23 సీట్లను సాధించుకుంది. శరద్ పవార్ ఎన్సీపీ, అజిత్ పవార్ ఎన్సీపీ, ఎంఐఎం పార్టీలు కలిసి 6 సీట్లను సాధించుకున్నాయి. ముంబై మాత్రమే కాకుండా మహారాష్ట్రలోని మిగిలిన 28 మున్సిపల్ కార్పొరేషన్లలో కూడా బిజెపి కూటమి ఘనవిజయం సాధించింది. మొత్తం 29 కార్పొరేషన్లలోని 2,869 సీట్లలో బిజెపి కూటమి సుమారు 1,517 పైగా స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. మరో వైపు పూణే మున్సిపల్ ఎన్నికల్లో కూడా బిజెపి స్పష్టమైన ఆధిక్యంతో (80 సీట్లు) దూసుకుపోతోంది.

## గాదె ఇన్నయ్యకు 48 గంటల బెయిల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జనవరి 16:** మావోయిస్టులకు మద్దతుగా మాట్లాడిన గాదె ఇన్నయ్య ఇటీవల అరెస్టయిన విషయం తెలిసిందే. కాగా, తన తల్లి అంత్యక్రియలో పాల్గొనేందుకు నాంపల్లిలోని ఎన్ఐఏ కోర్టు 48 గంటల బెయిల్ మంజూరు చేసింది. హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలు నుంచి ఆయన విడుదలయ్యారు. గురువారం రాత్రి ఇన్నయ్య తల్లి థెరిసమ్మ జనగామ జిల్లా జఫర్‌గడ్‌లో కన్నుమూశారు. శనివారం ఆమె అంత్యక్రియలు జరగనున్నట్లు సమాచారం.

# సదర్మాట్‌లో సాగునీటి విప్లవం

>> కొరాట చనాక, సదర్మాట్ బ్యారేజీల ద్వారా జిల్లాలోని పలు మండలాలకు శాశ్వత సాగునీటి భరోసా లభించునుందని, వర్షాధార వ్యవసాయానికి ముగింపు పలుకుతూ రైతు ఆదాయం పెంచే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయంగా నిలుస్తుందని అన్నారు. జిల్లా ప్రజల అభిప్రాయం మేరకు చనాక కొరాటకు రామచంద్ర రెడ్డి, సదర్మాట్ బ్యారేజికి నర్సింహ రెడ్డి పేర్లుగా నామకరణం చేస్తున్నట్లుగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి పాలమూరు జిల్లాతో సమానంగా నిధులు ఇస్తామని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో యూనివర్సిటీని బాసర ట్రిపుల్ ఐటీ లో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లిని అదేశించారు. నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కోరినట్లుగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఎర్ర బస్సు వెళ్లలేని ఆదిలాబాద్ జిల్లా ప్రాంతానికి ఎయిర్‌పోర్టు నిర్మాణం చేపట్టేందుకు ప్రధాని, కేంద్ర మంత్రులను కలుస్తూ అనుమతులు కోరుతున్నామన్నారు. ఆదిలాబాద్‌లో పారిశ్రామిక రంగం అభివృధికి 10 వేల ఎకరాల భూమిని సేకరించాలని, మంత్రులకు సూచించారు. నిర్మల్ జిల్లాలో ఇంటిగ్రెటెడ్ స్కూల్ ఏర్పాటుకు హామీ ఇచ్చారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు కోరినట్లుగా నాగోబా జాతరకు రూ. 20 కోట్లు మంజూరు చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల అభివృద్ధి కోసం వడ్డీ లేని రుణాలను అందజేస్తుందని, హైదరాబాద్ నగరంలో శిల్పారామం దగ్గర 1000 కోట్ల విలువ గల 4 ఎకరాల భూమిలో సాంకేతిక సెంటర్లు, మహిళలు ఉత్పత్తి చేసిన వస్తువులను అమ్మేందుకు సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఐటిఐ విద్యార్థుల కోసం రాష్ట్రంలో రూ. 2400 కోట్ల నిధులతో నూతన టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. రాజధానిలో 30 వేల ఎకరాల్లో ప్రపంచం చూపును ఆకర్షిం చేలా ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. నూతన రేషన్ కార్డుల మంజూరుతో పాటు సన్నబియ్యం అందజేస్తున్నామని, ప్రతి నియోజకవర్గనికి 3500 ఇందిరమ్మ ఇండ్లను పేద ప్రజలకు మంజూరు చేశామని అన్నారు. 10 సంవత్సరాలు పాలించిన గత ప్రభుత్వం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు తీరని అన్యాయం చేసిందని, తుమ్మిడిహెట్టి వద్ద రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన అంబేద్కర్ సుజల స్రవంతి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పనులు నిలిపేసి మెడిగడ్డకు తరలించి రైతులకు శాపంగా నిలిచిందన్నారు. ఉమ్మడి జిల్లాలో ఆదేశించిన అభివృద్ధి పనుల నివేదికను బడ్జెట్ సమావేశాల కల్ల సిద్ధం చేయాలని, జిల్లా ఇంచార్జ్ మంత్రి, ఎమ్మెల్యేలకు, అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కొరాట చనాక ప్రాజెక్టు లో భూములు కోల్పోయిన రైతులకు గత ప్రభుత్వం కొంతమందికి నష్టపరిహారం కూడా ఇవ్వకపోతే 5 లక్షల కోట్లు అప్పు చేసి పరిహారం అందించి పనులు పూర్తి చేసి ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ గోడెం నగేష్, ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, వెడ్మ బొజ్జు, రామారావు పటేల్, పాయల్ శంకర్, ఎమ్మెల్సీలు దండే విఠల్, అంజి రెడ్డి కలెక్టర్ అభిలాష అభినవ్, వివిధ కార్పొరేషన్ల ఛైర్మెన్లు, తదితరులు పాల్గొన్నారు. ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్త్ నిర్వహించారు.

# స్పీకర్‌కు ఇదే చివరి ఛాన్స్

>> జస్టిస్ అగస్టిన్ జార్జ్‌ల ధర్మాసనం ముందు ఈ కేసు విచారణకు వచ్చింది. బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలలో ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని.. మిగతా ముగ్గురు ఎమ్మెల్యేలపై నిర్ణయానికి కొంత సమయం కావాలని స్పీకర్ తరపు న్యాయవాది కోరారు. స్పీకర్‌కు కంటి శస్త్ర చికిత్స జరగడంతో ఆస్పత్రిలో ఉన్నారని, కొత్త అసెంబ్లీ సెక్రటరీ జనరల్ వచ్చినందున ప్రక్రియ ఆలస్యమైందని న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ కోర్టుకు నివేదించారు. ఇప్పటివరకు 7 మంది ఎమ్మెల్యేలపై స్పీకర్ తీసుకున్న నిర్ణయాలను నివేదిక రూపంలో ఆయన కోర్టుకు సమర్పించారు. మిగతా ముగ్గురు సభ్యులపై నిర్ణయం తీసుకునేందుకు నాలుగు వారాల సమయం కావాలని ధర్మాసనానికి స్పీకర్ తరపు న్యాయవాది విజ్ఞప్తి చేశారు.గత ఏడాదిగా ఇదే చెబుతున్నారని బీఆర్ఎస్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గతంలో 3 నెలల్లోనే ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించినా పట్టించుకోలేదని పాడి కౌశిక్ రెడ్డి తరఫు న్యాయవాది శేషాద్రి నాయుడు న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని, మిగిలిన ముగ్గురిపై నిర్ణయం తీసుకునేందుకు సమయం కావాలని స్పీకర్ తరపు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ కోర్టును కోరారు. అయితే రెండు వారాలు సమయం ఇస్తున్నామని.. రెండు వారాల్లో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నారో కోర్టుకు చెప్పాలని ధర్మాసనం ఆదేశించింది. ఆ తరువాత అవసరం అయితే మరో రెండు వారాలు సమయం ఇస్తామని సుప్రీం కోర్టు ధర్మాసనం చెబుతూ.. తదుపరి విచారణను వాయిదా వేసింది. తమ పార్టీకి చెందిన 10 మంది శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి(గద్వాల), ఎం.సంజయ్(జగిత్యాల), గూడెం మహిపాల్‌రెడ్డి(పటాన్‌చెరు), పోచారం శ్రీనివాస్‌రెడ్డి(బాన్సువాడ), కాలె యాదయ్య (చేవెళ్ల), తెల్లం వెంకట్రావు(భద్రాచలం) అరెకపూడి గాంధీ(శేరిలింగంపల్లి), ప్రకాశ్‌గౌడ (రాజేంద్రనగర్), కడియం శ్రీహరి (స్టేషన్‌ఘన్‌పూర్), దానం నాగేందర్ (ఖైరతాబాద్)లు కాంగ్రెస్ పార్టీలో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, కేపీ వివేకానంద, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, చింత ప్రభాకర్, పాడి కౌశిక్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. అయితే ఈ ఫిర్యాదులపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దీంతో సుప్రీంకోర్టు విచారించగా పార్టీ ఫిరాయింపు ఫిర్యాదులపై నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు ఒకసారి 3 నెలలు, మరోసారి 4 వారాల గడువు ఇచ్చింది. డిసెంబర్ 19వ తేదీతో రెండోవిడత గడువు ముగిసింది. ఈ మేరకు న్యాయ నిపుణులు, అడ్వకేట్ జనరల్‌తో చర్చించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆ 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీచేశారు.

**వారం - వర్జ్యం**

17-01-2026, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం,,ఉత్తరాషాఢ కార్తె
చతుర్దశి రా.12.02
మూల ఉ.8.11
వర్జ్యం : సా.6.36-8.20
దు.ఉ.6.40-8.13
రాహుకాలం - ఉ.9.00-10.30

**వార్తాఫలం**

**మేషం:** సన్నిహితులతో కలిసి సంతోషంగా గడుపుతారు. గృహనిర్మాణ ఆలోచనలు అమలు చేస్తారు. సోదరుల కలయిక.

**వృషభం:** మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. నూతన అవకాశాలు లభిస్తాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**మిథునం:** ఎంతోకాలంగా వేధిస్తున్న దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**కర్కాటకం:** ఉద్యోగులలో ఆర్థిక ప్రయోజనాలు ఉంటాయి. ఇంతకాలం పడ్డ శ్రమ ఫలిస్తుంది.శ్రమ అధికం.

**సింహం:** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. నూతన విద్యావకాశాలు లభిస్తాయి.

**కన్య :** వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ప్రత్యర్థులు మిత్రులుగా మారి చేయూతనందిస్తారు.

**తుల:** పూర్తిగా ఆశలు వదులుకున్న కార్యక్రమాలను సానుకూలము చేసుకోవటానికి కృషి చేసి పురోభివృద్ధి సాధిస్తారు.

**వృశ్చికం:** స్త్రీలతో వివాదాలు ఏర్పడకుండా జాగ్రత్తలు పాటించండి. కోర్టు కేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి.

**ధనుస్సు:** ఊహించని విధంగా అవకాశాలు పొందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మకరం:** ఋణబాధల నుండి విముక్తిని పొందుతారు. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సహం.

**కుంభం:** స్పెక్యులేషన్ లాభించదు. పనులు నిదానంగా పూర్తి చేస్తారు. నూతన ఒప్పందాలు చేసుకుంటారు.

**మీనం:** వివాదాలకు దూరంగా ఉండండి. దూరప్రాంతాల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. వాహన సౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పోచారం, కాలె యాదయ్యకు స్పీకర్ క్లీన్‌చిట్

## వారు పార్టీ మారినట్లు ఆధారాల్లేవని వెల్లడి

## ఇప్పటికే ఐదుగురికి క్లీన్-చిట్ ఇచ్చిన స్పీకర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 16:** తెలంగాణలో ఇద్దరు ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ క్లీన్‌చిట్ ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలె యాదయ్య బీఆర్ఎస్‌లోనే ఉన్నట్టు స్పీకర్ వెల్లడించారు. ఇద్దరు ఎమ్మెల్యేలు పార్టీ మారారని ఎలాంటి స్పష్టమైన ఆధారాలు లేవని తెలిపారు. ఇద్దరు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని వేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై శుక్రవారం సుప్రీంకోర్టులో విచారణ జరగనుందని సమాచారం ఉండటంతో స్పీకర్ ముందే తీర్పును వెల్లడించారు. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ క్లీన్‌చిట్ ఇచ్చిన విషయం తెలిసిందే. గురువారం మరో ఇద్దరికి క్లీన్‌చిట్ ఇచ్చిన ఆయన మరో ఎమ్మెల్యేకు సంబంధించి తీర్పు రిజర్వ్‌లో ఉంచారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ అనర్హత పిటిషన్‌పై విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి అనర్హత పిటిషన్లపై ఇంకా విచారణ పూర్తికాలేదు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు చెందిన అనర్హత పిటిషన్లపై విచారణ కొనసాగాల్సి ఉంది. నోటీసులు ఇచ్చిన తర్వాత నెలల సమయం తీసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పీకర్‌కు తన సమాధానాన్ని రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. దీంతో నోటీసులు స్వీకరించిన వారిలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఒక్కరే సమాధానం ఇవ్వనట్లుగా తెలుస్తోంది. ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, టి.ప్రకాశ్‌గౌడ్, అరెకపూడి గాంధీలపై దాఖలైన అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేసిన సంగతి తెలిసిందే.ఫిర్యాదులు, రికార్డుల్లో ఉన్న ఆధారాల పరిశీలన, అలాగే సంబంధిత అన్ని పక్షాలకు సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా పూర్తి వాదనలు వినే అవకాశం కల్పించిన అనంతరం స్పీకర్ తన నిర్ణయాన్ని వెలువరించారు. పదో షెడ్యూల్‌లోని పేరా 6 ప్రకారం ట్రైబ్యునల్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తూ తెలంగాణ శాసనసభ (పార్టీ మార్పు కారణంగా అనర్హత) నియమాలు1986 ఆధారంగా స్పీకర్ ఈ తీర్పునిచ్చారు. తమ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి(గద్వాల), అరెకపూడి గాంధీ(శేరిలింగంపల్లి), ఎం.సంజయ్(జగిత్యాల), గూడెం మహిపాల్‌రెడ్డి(పటాన్‌చెరు), పోచారం శ్రీనివాస్‌రెడ్డి(బాన్సువాడ), కాలె యాదయ్య (చేవెళ్ల), తెల్లం వెంకట్రావు( భద్రాచలం), కడియం శ్రీహరి(స్టేషన్‌ఘన్‌పూర్), దానం నాగేందర్ (ఖైరతాబాద్), ప్రకాశ్‌గౌడ్ (రాజేంద్రనగర్)లు కాంగ్రెస్ పార్టీలో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, చింత ప్రభాకర్, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కేపీ వివేకానంద, పాడి కౌశిక్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదులపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. విచారించిన సుప్రీంకోర్టు పార్టీ ఫిరాయింపు ఫిర్యాదులపై నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు ఒకసారి 3 నెలలు, తర్వాత మరో 4 వారాల సమయాన్ని ఇచ్చింది. ఈ నేపథ్యంలో న్యాయనిపుణులు,అడ్వకేట్ జనరల్‌తో చర్చించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆ 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీచేశారు.ఎనిమిది మంది ఎమ్మెల్యేలు తమ వివరణలను సభాపతి ప్రసాద్ కుమార్‌కు సమర్పించారు. తాము బిఆర్ఎస్ పార్టీ మారలేదని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నామని వారు తమ వివరణల్లో పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో భాగంగా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశామని, ఈ సందర్భంగా సీఎం తమను సత్కరించడమే తప్ప తాము పార్టీ కండువా కప్పుకోలేదని వారు అఫిడవిట్ సైతం దాఖలు చేశారు. మరోవైపు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ఆ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారంటూ ఆధారాలను సభాపతికి సమర్పించారు.

# 70 వేలు ఇచ్చాం

>> ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి.. గ్రూప్-3కి ఎంపికైన 1,370 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలకుల ఉద్యోగాలు పోతేనే మీకు ఉద్యోగాలు వచ్చాయని గ్రూప్- 3 విజేతలను ఉద్దేశించి వ్యాఖ్యా నించారు. పిల్లల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు ఎంతో కష్టపడుతున్నారని చెప్పారు. ఉద్యోగాలు ఇవ్వకూడదని కోర్టుల్లో కేసులూ వేశారంటూ బీఆర్ఎస్ నేతల వైఖరిని తప్పు పట్టారు. అన్ని అవరోధాలు అధిగమించి ఉద్యోగాలు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.గతంలో నియామక పరీక్షలు కూడా సరిగా నిర్వహించలేదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దీంతో నిరుద్యోగులు తమ విలువైన సమయం కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువత రాజకీయ పార్టీల చేతుల్లో ఆయుధాలుగా మారొద్దు, ఎవరూ మనకు చెప్పాల్సిన అవసరం లేదు, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం.నాకు సంపూర్ణ అవగాహన ఉంది, ప్రభుత్వంలోనే కాదు ప్రైవేటు రంగంలో కూడా రూ.లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి ప్రపంచంతోనే పోటీ పడే విధంగా యువతను తీర్చి దిద్దే బాధ్యత నాది అని సిఎం హామీ ఇచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీలో, అశోక్ నగర్ చౌరస్తాలో నిరుద్యోగులు ఏం మాట్లాడుకుంటున్నారో నాకు తెలుసు అని పేర్కొన్నారు. తాము వచ్చాక తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేశామన్నారు. యూపీఎస్సీ తరహాలోనే టీజీపీఎస్సీని సంస్కరించామని తెలిపారు. ఇప్పటి వరకు 70 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని వివరించారు. గతంలో అర్హత లేనివారికి టీజీపీఎస్సీలో కీలక ఉద్యోగాలు ఇచ్చారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై సీఎం రేవంత్ నిప్పులు చెరిగారు.పుట్టిన బిడ్డ ప్రయోజకుడు అయితే తల్లిదండ్రుల ఆనందం అంతా ఇంతా కాదు.. కూలీ పని చేసి మరీ తల్లిదండ్రులు చదవించి పోటీ పరీక్షలకు తయారు చేశారని పేర్కొన్నారు. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీల్లో విద్యార్థులు ఉద్యమ కారులయ్యారు. విద్యార్థులు అవసరమైన సందర్భంలో ప్రాణత్యాగాలు చేసి తెలంగాణను సాధించారు అని చెప్పారు. '10 ఏళ్లలో రెండు సార్లు సీఎం అయిన వ్యక్తులు రాజకీయ, కుటుంబ, పార్టీ ప్రయోజనాల కోసమే పనిచేశారు.ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ పైన ఆలోచన చేయలేదు.. కుటుంబం మొదటి ప్రాధాన్యత, పార్టీ రెండో ప్రాధాన్యత, రాజకీయాలు మూడో ప్రాధాన్యతగా గత పాలకులు ఆలోచించారు. తెలంగాణ యువత గురించి ఆలోచించలేదు అని చెప్పారు. వాళ్ల ఉద్యోగాలు తొలగిస్తేనే మాకు ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగ యువత నడుం బిగించారు కాబట్టే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్నారు. టీజీపీఎస్సీలో దారుణ పరిస్థితులు అందరికి తెలుసు,14 యేళ్ల పాటు గ్రూప్-1 నియామకాలు చేపట్టలేకపోయారు.. +ఇంత కంటే దారుణం, ఘోరం ఎక్కడైనా ఉంటుందా..? అని ప్రశ్నించారు. తమ హయాంలో 563 గ్రూప్-1 ఉద్యోగాల కోసం 5 లక్షల మంది అప్లికేషన్లు పెట్టుకున్నారు.. 731 గ్రూప్ 2 ఉద్యోగాల కోసం కూడా 5 లక్షల మంది అప్లై చేశారు అని పేర్కొన్నారు.. గత ప్రభుత్వం పరీక్షలను సరిగా నిర్వహించలేదు.. ప్రశ్నా పత్రాలను పల్లీ బఠానీల్లా అమ్మితే వారికి చీమకుట్టినట్లైనా లేదు. టీజీపీఎస్సీని సమూలంగా ప్రక్షాళన చేశాం....యూపీఎస్సీని స్వయంగా పరిశీలించి టీజీపీఎస్సీని ఏర్పాటు చేశాం అని చెప్పారు. ఆర్ ఎంపీ డాక్టర్, డిప్యూటీ ఎమ్మార్వో, రిటైర్డ్ టీచర్‌ను టీజీపీఎస్సీ సభ్యులుగా గత ప్రభుత్వం నియమించింది..తెలంగాణ నిరుద్యోగుల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. తాము తెలంగాణ పట్ల చిత్తశుద్ధి ఉన్నవాళ్లనే టీజీపీఎస్సీ సభ్యులు గా నియమించాం.. ప్రభుత్వ టీచర్లు, గ్రూప్ 1,2,3 వంటి ఉద్యోగాలను ఒక బాధ్యతతో ఎలాంటి తప్పులు లేకుండా భర్తీ చేశాం అని చెప్పారు. నియామకపత్రాలు ఇవ్వొద్దని కుట్రలు చేసినా కోర్టుల ముందు కొట్లాడి భర్తీ చేశాం.. రెండేళ్లలో దాదాపు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం అని పేర్కొన్నారు. ఈ కొలువుల పండగ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజా రుద్దీన్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు ఆరెకపూడి గాంధీ, కాలే యాదయ్య, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గౌరీలంకేష్ హత్యకేసు నిందితుడు ఎన్నికల్లో గెలుపు




**ముంబై, జనవరి 16:** జర్నలిస్ట్ గౌరీ లంకేష్ హత్య కేసు నిందితుడు శ్రీకాంత్ పంగర్కర్, స్వతంత్ర అభ్యర్థిగా గెలిచాడు. జల్నా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించాడు. ఫలితాలు వెలువడిన తర్వాత తన మద్దతుదారులతో కలిసి విజయోత్సవాలు జరుపుకున్నాడు. గౌరీ లంకేష్ హత్య కేసులో ఇప్పటి వరకు తనకు ఎలాంటి శిక్ష పడలేదని శ్రీకాంత్ పంగర్కర్ తెలిపాడు. న్యాయ ప్రక్రియ ఇంకా కొనసాగుతున్నదని పేర్కొన్నాడు. కాగా, జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త అయిన గౌరీ లంకేష్‌ను 2017 సెప్టెంబర్ 5న కర్ణాటకలోని బెంగళూరులో ఇంటి బయట కాల్చి చంపారు. ఆమె హత్య దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. ఈ హత్య కేసులో శ్రీకాంత్ పంగర్కర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. 2024 సెప్టెంబర్ 4న కర్ణాటక హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. మహారాష్ట్రలోని జల్నా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 13 వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా శ్రీకాంత్ పంగర్కర్ పోటీ చేసి విజయం సాధించడం మరోసారి చర్చకు దారితీసింది.

# శబరిమల యాత్రలో విషాదం

### మంచిర్యాలకు చెందిన దంపతులు రోడ్డు ప్రమాదంలో మృతి


పాలకుర్తి సత్యనారాయణ, రమాదేవి (ఫైల్)

**లక్షెట్టిపేట, జనవరి 16, ప్రభాతవార్త:** మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట పట్టణంలో వ్యాపారం నిర్వ హిస్తున్న సత్యనారాయణ జనరల్ స్టోర్ యజమాని పాలకుర్తి సత్యనారాయణ (63), రమాదేవి (59) దంపతులు అయ్యప్ప మాలలో ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో శబరిమల దర్శనానికి వెళ్లారు. 15న అయ్యప్ప స్వామి దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణంలో కన్యాకుమారి వద్ద బైపాస్ రోడ్‌లో నిన్న సాయంత్రం 6 గంటల 55 నిమిషాలకు అయ్యప్ప స్వాముల కోసం రెండు గంటల సేపు టూరిస్ట్ నిలిపివేశారు. సముద్ర స్నానం, అక్కడున్న దేవాలయాలు సందర్శించి టూరిస్ట్ బస్సు ఆపిన హోటల్ కి రాత్రి 9 గంటలకు దంపతులు రోడ్డు దాటుతుండగా ఓ వాహనం ఢీ కొని దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన దంపతుల మృతదేహాలను కన్యాకుమారి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి పోలీసులు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నారు. పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఏపి, టిజి జల వివాదాలు

### పరిష్కారానికి 15 మందితో కమిటీ ఏర్పాటు

### 30న తొలిసారి కమిటీ భేటీ

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య జరుగుతున్న జల వివాదాల పరిష్కారానికి కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీ తొలి సమావేశం ఖరారైంది. ఈ నెల 30వ తేదీన ఢిల్లీలోని సేవా భవన్‌లో మధ్యాహ్నం 3 గంటలకు ఈ భేటీ జరగనుంది. ఈ మేరకు ప్రాజెక్టు అప్రైజల్ ఆర్గనైజేషన్ (పీఏవో), సీడబ్ల్యూసీ శుక్రవారం సమావేశ నోటీసును జారీ చేసింది. పోలవరం–నల్లమలసాగర్ ప్రాజెక్టు సహా రెండు రాష్ట్రాల మధ్య జల నిర్వహణకు సంబంధించిన ప్రధాన సమస్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఇందుకు గాను గోదావరి, కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు నుంచి అవసరమైన సమాచారాన్ని సేకరించనున్నారు. అనివార్యమైతే ఇంజనీరింగ్ నిపుణులు, సీనియర్ ఇంజినీర్లను కమిటీకి సహాయకులుగా నియమించడం వంటి అంశాలపై ఇందులో చర్చించనున్నారు. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం, నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాలకూ సూచించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి 15 మంది అధికారులతో ఈ నెల 2వ తేదీన కేంద్రం ప్రత్యేక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. సీడబ్ల్యూసీ చైర్మన్ నేతృత్వంలోని కమిటీలో ఇరు రాష్ట్రాల నుంచి నలుగురు చొప్పున అధికారులు, కేంద్ర సంస్థల నుంచి నలుగురిని నియమించింది. మూడు నెలల్లోగా నివేదిక ఇవ్వాలని కమిటీకి కేంద్ర జల్‌శక్తి శాఖ సూచించింది. కేంద్ర జల సంఘం చైర్మన్ అతుల్ జైన్ నేతృత్వం వహించే ఈ కమిటీలో తెలంగాణ నుంచి ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ ఆదిత్యానాథ్‌దాస్‌తోపాటు, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్‌బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్, ఈఎన్సీ అమ్జద్ హుస్సేన్, ఆంధ్రప్రదేశ్ నుంచి ఆ రాష్ట్ర జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ప్రభుత్వ సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ న ర్సింహమూర్తి, అంతర్రాష్ట్ర జలవనరుల విభాగం సీఈలను మెంబర్లుగా నియమించింది. అలాగే కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చైర్మన్ బిశ్వాస్, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చైర్మన్ బీపీ పాండే, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ సీఈ దాస్, సీడబ్ల్యూసీ ప్రా జెక్టు అప్రయిజల్ ఆర్గనైజేషన్ సీఈ పైథాంకర్‌ను కేంద్రం నుంచి సభ్యులుగా కమిటీలో చోటు కల్పించడంతో పాటు, సాంకేతిక నిపుణులను సైతం నియమించుకొనే వెసులుబాటు కల్పించింది.

### మాంజానుంచి తప్పించుకోబోయి

# ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి



**సూరత్, జనవరి 16:** మకర సంక్రాంతి పండుగ వేళ మాంజా నుంచి తప్పించుకోబోయి ఒకే ఫ్యామిలీకి చెందిన ముగ్గురు దుర్మరణం చెందారు. గుజరాత్‌లోని సూరత్‌లో జరిగిన ఈ ఘటన స్థానికంగా ఆందోళన రేకెత్తించింది. సూరత్‌కు చెందిన రెహాన్ రహీమ్ షేక్ (35) తన భార్య రెహానా, పదేళ్ల కుమార్తె ఆయేషాతో కలిసి బుధవారం తన ద్విచక్రవాహనంపై బయటకు వెళ్లాడు. అతను చంద్రశేఖర్ ఆజాద్ ఫ్లైఓవర్ వద్దకు రాగానే ఆకస్మాత్తుగా ఒక పతంగి దారం ( మాంజా ) వారికి అడ్డుగా వచ్చి బైక్‌కు చుట్టుకుంది. దాన్ని చేతితో తొలగించే క్రమంలో అదుపుతప్పడంతో డివైడర్‌ను ఢీకొట్టి, 70 అడుగుల ఎత్తు ఉన్న ఆ ఫ్లైఓవర్ నుంచి కిందపడిపోయారు. కింద నిలిపి ఉన్న ఓ ఆటోరిక్షాపై వారు పడ్డారు. ఈ ప్రమాదంలో రెహాన్, ఆయేషా అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రగాయాలైన రెహానాను హుటాహుటిన సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ గురువారం రాత్రి రెహానా కూడా కన్నుమూసింది.

## రాష్ట్రంలో 14.19 లక్షల టన్నుల పత్తి కొనుగోలు

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణలో ఇప్పటి వరకూ రైతుల వద్ద నుండి 14.19 లక్షల టన్నుల పత్తి కొనుగోలు జరిగింది. ప్రస్తుత 2025–20 సీజనుకు సంబంధించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ఈ కొనుగోళ్లు జరిపినట్లు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ తెలిపింది. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 336 కొనుగోలు కేంద్రాల ద్వారా 7,66,408 మంది రైతులు పత్తిని విక్రయించినట్లు వెల్లడించింది. రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లాలో అత్యధికంగా 1,29,385 టన్నుల మేర పత్తిని రైతులు విక్రయించినట్లు తెలియచేసింది. అలాగే ఆదిలాబాద్‌లో 1,20,096 టన్నులు, వరంగల్‌లో 1,04,079.52 టన్నులు, ఆసిఫాబాద్‌లో 1,02,232 టన్నుల మేర పత్తి కొనుగోళ్లు జరిగింది.

# మావోయిస్టులపై ఆఖరి పోరుకు పోలీస్ ఆపరేషన్

## టార్గెట్ పశ్చిమ బస్తర్ డివిజన్ కార్యదర్శి పాపారావు..

## లొంగిపోయిన నక్సల్స్ సహకారంతో పోలీసుల గాలింపు

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** మావోయిస్టు ఏరివేతకు డెడ్‌లైన్ దగ్గర పడుతుండడంతో ఛత్తీస్‌ఘడ్‌లో భద్రతా బలగాలు నక్సల్స్ విముక్త్ ఆపరేషన్‌ను మరింత వేగవంతం చేశారు. గడచిన మూడు నెలల కాలంలో అనూహ్యంగా వెయ్యి మందికి పైగా నక్సలైట్లు లొంగిపోవడం, వంద మంది వరకు ఎన్‌కౌంటర్ లో చనిపోవడం, భద్రతా బలగాల తరపున ఎలాంటి నష్టం లేక పోవడంతో పోలీసులు ఉత్సాహంగా మావోయిస్టుల ఏరివేతకు అంతిమ యుద్ధం మొదలుపెట్టారు. ఈసారి పోలీసులు టార్గెట్‌గా ఛత్తీస్‌ఘడ్‌లోని పశ్చిమ బస్తర్ డివిజన్ కార్యదర్శి పాపారావును ఎంచుకుని ముందుకు సాగుతున్నట్లు తెలిసింది. పాపారావు దశాబ్దకాలానికి పైగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నారు. ఆయనపై 50 లక్షల రూపాయల రివార్డు వుంది. వచ్చే మార్చి నెలాఖరుకు దేశంలో మావోయిస్టులను లేకుండా చేస్తామని ప్రకటించిన కేంద్రం అందుకు అనుగుణంగా నక్సల్స్‌కు పట్టున్న ఛత్తీస్ ఘడ్ అటవీ ప్రాంతంలో వేల సంఖ్యలో భద్రతా బలగాలను మోహరించడం తెలిసిందే. పోలీసుల ఒత్తిడి ఫలించడంతో వందల సంఖ్యలో నక్సలైట్లు ఛత్తీస్‌ఘడ్‌తో పాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తెలుగు రాష్ట్రాల్లో లొంగిపోతుండడం విదితమే. దీంతో పాటు ఛత్తీస్‌ఘడ్‌లో ఇప్పటికీ ఎన్‌కౌంటర్లు జ రుగుతూనే వున్నాయి. పోలీసులకు టార్గెట్‌గా వున్న ముఖ్య నేతల్లో హిడ్మా సహా పలువురు ఎన్‌కౌంటర్‌లో చనిపోగా మల్లోజుల, దేవా సహా మరికొందరు లొంగిపోయారు. లొంగిపోయిన నక్సలైట్ల సహకారంతో అజ్ఞాతంలో వున్న నక్సలైట్లతో పోలీసులు సంప్రదింపులు జరిపి వారిని కూడా లొంగిపోయేలా చేస్తున్నారు. ఇక తాజా విషయానికి వస్తే ఛత్తీస్‌ఘడ్‌లో మరో కీలక నేతను భద్రతా బలగాలు టార్గెట్ చేశాయి. మావోయిస్టు ఉద్యమంలో ముఖ్య భూమిక వహించిన వారిలో ఒకడుగా వున్న సున్నం చంద్రయ్య అలియాస్ ముంగు ఊరఫ్ పాపారావును పోలీసులు లక్ష్యంగా చేసుకుని కూంబింగ్ చేబట్టారు. సుక్మా జిల్లా నిమ్మలగూడెం గ్రామానికి చెందిన పాపారావు పశ్చిమ బస్తర్ డివిజన్‌కు కార్యదర్శిగా, దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడుగా వున్నారు. మావోయిస్టు పార్టీలో ప్రస్తుతమున్న పది మంది కీలక నేతల్లో పాపారావు ఒకరు కావడం, ఆయన ఆధ్వర్యంలోనే దండకారణ్య విభాగం పనిచేస్తుండడంతో భద్రతా బలగాలు ఆయననే టార్గెట్ చేసుకున్నాయి. బీజాపూర్, సుక్మా జిల్లాలలో వంద మంది వరకు చ రుకైన నక్సలైట్లు ఇప్పటికీ వున్నారని, వీరందరికి పాపారావు నాయకుడని పోలీసు బలగాలకు సమాచారం అందింది. పోలీసుల నుంచి వీరంతా సు లభంగా తప్పించుకుంటున్నారని, దీనివెనుక పాపారావు వ్యూహాలు వున్నాయని భద్రతా బలగాలు గుర్తించాయి. పాపారావు వ్యూహాలను గమనించిన పోలీసులు దానికి విరుగుడుగా లొంగిపోయిన నక్సలైట్లను తమ వెంట తీసుకుని ప్రతి వ్యూహాలను అమలు చేస్తున్నారని తెలిసింది. పాపారావుపై 50 లక్షల రూపాయల రివార్డు వుండడంతో ఆయనను ఈ నెలాఖరులోగా ఎలాగైనా పట్టుకోవాలని పోలీసులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే గాలి ంపును పెంచారు. పాపారావు వుండే ప్రాంతంలోనే మావోయిస్టు అగ్రనేతలు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, గణపతి తదితరులు వుం డివుంటారని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ఇదే సమయంలో మావోయిస్టు పార్టీలో వివిధ హోదాలో పనిచేసి వున్నట్లుండి అజ్ఞాతంలో వెళ్లిన 52 మంది గురించి కూడా భద్రతా బలగాలు ముమ్మరంగా గాలింపు చేబట్టాయి. అజ్ఞాతంలో వున్న వారిలో 17 మంది చురుకుగా వున్నటు పోలీసులకు సమాచారం అందగా మిగతావారి ఆచూకీ వెలుగు చూడలేదు. వీరిలో తెలంగాణకు చెందిన వారు ఎక్కువ.

# ఖాళీ అవుతున్న మావోయిస్టుల కంచుకోట

## పోలీసుల ముందు 52మంది లొంగుబాటు..

### లొంగిపోయిన వారిలో 21మంది మహిళలు, 31మంది పురుషులు..

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** భారత దేశంలో గత 50సంవత్సరాలుగా దక్షిణాది రాష్ట్రాలలో అనాటి పీపుల్స్‌వార్ పార్టీ, నేటి మావోయిస్టు పార్టీ 8రాష్ట్రాలలో పాలకప్రభుత్వాలకు సమాంతర ప్రభుత్వాలను నడిపి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ముప్పతిప్పలు పెట్టి అంతర్గత భద్రతకు సవాల్ విసిరిన మావోయిస్టు కేంద్ర, రాష్ట్రాల కమిటీలు అపరేషన్ కగార్ అమలు చేయడంతో అతలాకుతలమైన చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, బీహార్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కేంద్ర భద్రత బలగాలు ఆయా రాష్ట్రాల పోలీస్ బలగాలు దండకారణ్యాన్ని రెండు సంవత్సరాలుగా నలుదిక్కుల జల్లెడ పడుతుండడంతో సంవత్సరన్నర కాలంలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అగ్రనాయకులు, రాష్ట్ర కమిటీ నాయకులతో పాటు వందలాది మంది ఎదురుకాల్పుల్లో మృత్యువాత పడగా, సుమారు 1500మందికి పైగా ప్రభుత్వాల ముందు, పోలీసుల ముందు లొంగిపోయారు. మావోయిస్టు కేంద్ర కమిటీ బలగాలకు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని కర్రగుట్టలు భద్రత వలయంగా ఉండేవి. కర్రగుట్టలను పోలీసులు చుట్టు ముట్టడంతో చెట్టుకొకరు, పుట్టకొకరుగా చెల్ల చెదురైన మావోయిస్టులు వారి మధ్యన సమాచార వ్యవస్థ లేక ఎదురుకాల్పుల్లో మృతిచెందేవారు మృతిచెందారు. ప్రభుత్వాలు పునరవాస పథకాలు ప్రకటించడంతో లొంగిపోయేవారు నేటికి ఇంక లొంగిపోతునే ఉన్నారు. ఆ దిశలో భాగంగానే గురువారం చత్తీస్‌ఘడ్ రాష్ట్ర బీజాపూర్ ఎస్పి డాక్టర్ జితేందర్ కుమార్ యాదవ్ ఎదుట 52మంది మావోయిస్టు నక్సల్స్ ఆయుదాలతో లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో 21మంది మహిళలు, 31మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారంత దండకారణ్యం స్పెషల్ జోన్ కమిటీ ఎవోబి మ్రాఘర్ ఎరియా కమిటీ సభ్యులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో 49మంది నక్సల్స్‌పై కోటి 41లక్షల రూపాయల రివార్డు ఉందని పోలీసులు వెల్లడించారు. సరెండర్ అయిన వారిలో దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీకి చెందిన నాయకులు కాగా, ఎవోబి బామ్రాఘర్ ఎరియా కమిటీ మహారాష్ట్రకు చెందిన మావోయిస్టులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పునరావాస కార్యక్రమంలో వీరంత లొంగిపోయినట్లు జిల్లా ఎస్పి జితేందర్ కుమార్ యాదవ్ వెల్లడించారు. ఇప్పటికి దండకారణ్యంలో అక్కడక్కడ మిగిలి పోయిన మావోయిస్టులు కాలంచెల్లిన సిద్దాంతాలతో బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా జనజీవన స్రవంతిలోకి రావాలని బీజాపూర్ ఎస్పి మావోయిస్టులకు పిలుపునిచ్చారు. ఇది ఇలా ఉండగా, చత్తీస్‌ఘడ్, ఆంధ్ర ప్రాంత సరిహద్దులో ఉన్న కర్రగుట్టల నుండి నేషనల్ పార్క్ వరకు చత్తీస్‌ఘడ్ ప్రభుత్వం యుద్ద ప్రాతి పదికన రోడ్లు వేయడం సగమేరకు పూర్తి కావచ్చిందని, ఆ రోడ్డు పూర్తియితే దండ కారణ్యంలో చీమ చిటుక్కుమన్న పోలీసు బలగాలు ఆక్కడ చేరుకుంటాయని వెల్లడిస్తున్నారు.

## ఇజ్రాయెల్‌కు ప్రయాణాలు పెట్టుకోవద్దు!- టెల్అవీవ్ భారత్ ఎంబసి హెచ్చరిక

**టెల్ అవీవ్, జనవరి 16:** ఇజ్రాయెల్ – ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయులు అప్రమత్తంగా ఉండాలని భారత ప్రభుత్వం సూచించింది. ఈ మేరకు ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం మార్గదర్శకాలను జారీ చేసింది. ఇజ్రాయెల్ అధికారులు, హోం ఫ్రంట్ కమాండ్ జారీ చేసిన భద్రతా మార్గదర్శకాలను, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించింది. అలాగే తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఇజ్రాయెల్‌కు ప్రయాణాలు పెట్టుకోవద్దని స్పష్టం చేసింది. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో భారత పౌరులు రాయబార కార్యాలయంలో ఏర్పాటు చేసిన 24 గంటల హెల్ప్‌లైన్ నంబర్లు +972547520711, +97254 3278 392 ను సంప్రదించాలని సూచించింది. లేనిపక్షంలో కాన్సుల్ టెల్ అవీవ్ఎట్‌దిరేట్ ఎంఇఏడాట్ జిఇడాట్ ఇన్ మెయిల్ ద్వారా సంప్రదించాలని పేర్కొంది. మరోవైపు ఇరాన్‌లో రోజురోజుకీ పరిస్థితులు క్షీణిస్తున్నాయి. పైగా ఇరాన్‌పై అమెరికా సైనిక చర్యలకు దిగే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్‌లో ఉన్న భారతీయ విద్యార్థులు, టూరిస్ట్‌లు, వ్యాపారవేత్తలు ఆ దేశాన్ని విడిచిపెట్టాలని భారత్ సూచించింది. అలాగే స్వదేశానికి వచ్చేందుకు సిద్ధంగా ఉన్న వారిని సురక్షితంగా తీసుకొచ్చేందుకు ఇండియా సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియ ఇవాళే ప్రారంభం కానున్నట్లు సమాచారం.

# నేటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం

### 7 రోజుల సంక్రాంతి సెలవుల అనంతరం రీఓపెన్

### సోమవారం నుంచి జూనియర్, డిగ్రీ కాలేజీలు ప్రారంభం

**హైదరాబాద్, ప్రభాతవార్త, జనవరి 16:** తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాలలు సంక్రాంతి సెలవుల అనంతరం నేడు(శనివారం) తిరిగి ప్రారంభం కానున్నాయి. ఏడు రోజుల సంక్రాంతి సెలవుల అనంతరం రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్‌కి ఈ నెల 10 నుంచి శుక్రవారం(16) వరకు సంక్రాంతి సెలవులు కొనసాగాయి. స్కూల్స్‌తోపాటు వివిధ సంక్షేమ శాఖ అధ్వర్యంలో కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలకు కూడా ఇవే సెలవులు ముగిశాయి. సంక్రాంతి సెలవుల అనంతరం నేడు(శనివారం–17) పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. డిగ్రీ కాలేజీలకు ఈ నెల 10 నుంచి, జూనియర్ కాలేజీలకు ఈ నెల 13 నుంచి సంక్రాంతి సెలవులు ప్రకటించారు. డిగ్రీ, జూనియర్ కాలేజీలకు రేపటి(ఆదివారం) వరకు సంక్రాంతి సెలవులు కొనసాగనుండగా.. సోమవారం(19) పునః ప్రారంభం కానున్నాయి.

# ఢిల్లీలో ప్రమాదకర స్థాయిలో వాయు కాలుష్యం

### - ప్రతి రోజు 25 మంది మృతి - ప్రభుత్వ గణాంకాల్లో వెల్లడి

**న్యూఢిల్లీ, జనవరి 16:** దేశ రాజధాని ఢిల్లీ వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయికి చేరుకుంది. ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గణాంకాలను పరిశీలిస్తే, ప్రతి రోజు 25 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. 2024లో శ్వాసకోశ వ్యాధులతో 9,211 మరణాలు సంభవించాయి. ఇది 2023లో 8,801 నమోదు కాగా, ఈ ఏడాది అంతకంటే ఎక్కువగా ఉండవచ్చని అధికారుల అంచనా. ఉబ్బసం, న్యుమోనియా, ఊపిరితిత్తుల క్యాన్సర్, క్షయ వంటి వ్యాధులే ప్రధాన కారణాలుగా వైద్య నిపుణులు గుర్తించారు. కాలుష్య భరితమైన గాలి, దుమ్ము, పొగ, వాహనాల ఉద్గారాలు ఈ పరిస్థితికి కారణమవుతున్నాయి. ఈ వ్యాధులు వృద్ధులకే పరిమితం కాకుండా పిల్లలు, యువతను కూడా ప్రభావితం చేస్తున్నాయి. ఇది ఆందోళనకర విషయంగా వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే 2023లో గుండెపోటు, స్ట్రోక్, గుండె ఆగిపోవడం వంటి కారణాలతో 15,714 మంది ప్రాణాలు కోల్పోగా, 2024లో 21,262 మంది మృతి చెందారు. ఒత్తిడితో కూడిన జీవనశైలి, వ్యాయామం లేకపోవడం,

అసమతుల ఆహారం, కాలుష్యం వంటి అంశాలతో గుండెపోటు మరణాలు కూడా పెరిగాయి. వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు తక్షణమే కఠిన చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత విషమించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు అవార్డు

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) అంతర్జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికైంది. ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఐపీపీఎఐ) ప్రకటించిన 'ఇప్పాయి పవర్ అవార్డ్స్–2026'లో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఇన్నోవేషన్ అవార్డును కైవసం చేసుకుంది. కర్ణాటకలోని బెల్గాంలో జరిగిన 26వ రెగ్యులేటర్స్ పాలసీ మేకర్స్ రిట్రీట్ట్ కార్యక్రమంలో విద్యుత్ పంపిణీ సంస్థ సీఈ సురేందర్ ఈ అవార్డును అందుకున్నారు. సురేందర్ ఎన్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డికి ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్పీ డీసీఎల్లో ప్రవేశపెట్టిన వినూత్న సాంకేతిక పద్ధతుల వల్లే ఈ అవార్డు దక్కిందన్నారు. కృత్రిమ మేధస్సు ద్వారా విద్యుత్ సరఫరాలో తలెత్తే ముప్పులను ముందుగానే పసిగట్టడం. రియల్‌టైమ్ ఫీడర్ మానిటరింగ్ సిస్టమ్ (ఆర్‌టిఎఫ్ఎంఎస్)ను సంస్థలోని 17 సర్కిళ్లలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దీని ద్వారా ఫీడర్ల పనితీరును పర్యవేక్షి స్తారు.



# మున్సిపోల్స్‌లో 'థాక్రే' సోదరులకు నిరాశే!

**ముంబయి, జనవరి 16:** దేశ ఆర్థికరాజధాని బృహన్ ముంబయి మున్సిపల్ ఎన్నికల్లో థాక్రే సోదరుకు నిరాశ ఎదురయింది. మొత్తం ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే పోటీ చేసిన 213 స్థానాల్లో శివసేన 160 స్థానాల్లో పోటీ చేయగా 74 సీట్లలో విజయం సాధించింది. 46 శాతం వాటా సాధించింది. అదే మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన 53 స్థానాల్లో పోటీ చేయగా కేవలం 8 సీట్లకే పరిమితమైంది. స్ట్రైక్ రేట్ కేవలం 15 శాతం సాధించింది. ఈ ఎన్నికల్లో ఉద్ధవ్ థాక్రే పార్టీ ఒంటరిగా పోరాడినా మెరుగైన ఫలితాలు సాధించేదని కానీ రాజ్ థాక్రే పార్టీ కేవలం 8 స్థానాలకే పరిమితం కావడం ఆ కూటమికి పెద్దగా కలిసి రాలేదని ఈ గణాంకాలు చెబుతున్నాయి. రాజ్ థాక్రే గతంలో అనుసరించిన అతివాద మరాఠీ విధానాలు ఈ ఎన్నికల్లో థాక్రే బ్రదర్స్ కూటమిపై ప్రతికూల ప్రభావం చూపాయి. ముంబైలో గణనీయంగా ఉన్న ఇతర రాష్ట్రాల ఓటర్లు ముఖ్యంగా ఉత్తర, దక్షిణ భారతీయులురాజ్ థాక్రే భయంతో ఉద్ధవ్ కూటమికి దూరమై బీజేపీకి మద్దతు పలికారు. మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన నుంచి ఉద్ధవ్ సేనకు ఓట్లు బదిలీ అయినప్పటికీ ఇతర వర్గాల ఓట్లు దూరం కావడం వల్ల ఉద్ధవ్ తన పాత కంచుకోటలను కూడా కోల్పోవాల్సి వచ్చింది. కాంగ్రెస్‌ను కాదని రాజ్ థాక్రేతో జట్టు కట్టడం ఉద్ధవ్ థాక్రే చేసిన మరో వ్యూహాత్మక తప్పిదంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి ముంబైలోని ముస్లింలు, మరాఠీయేతర వర్గాల్లో మంచి పట్టు ఉంది. కాంగ్రెస్ పార్టీతో కలిసి పోటీ చేసి ఉంటే బీజేపీకి గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉండేది. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ ఈ కూటమిలో ఉన్నప్పటికీ ఒక్క సీటు కూడా గెలవలేకపోవడం గమనార్హం. తన తండ్రి బాల్ థాక్రే వారసత్వాన్ని కాపాడుకోవడానికి ఉద్ధవ్ థాక్రే చేసిన ఈ చివరి ప్రయత్నం ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. ఏకనాథ్ షిండే వైపు మరాఠీ ఓటర్లు మళ్లడం మరోవైపు రాజ్ థాక్రే వల్ల ఇతర వర్గాల ఓట్లు దూరం కావడం ఉద్ధవ్ థాక్రేను మరింత ఇరకాటంలో పడేసింది.



# స్టార్టప్ ఇండియాకు పదేళ్లు

### - 2 లక్షలకు పైగా స్టార్టప్‌లు - 125కు పైగా యూనికార్న్‌లు - ఆపై మహిళ భాగస్వామ్యం - యువతకు ప్రధాని ప్రశంసలు

**న్యూఢిల్లీ, జనవరి 16:** భారత్ యువత ఆవిష్కరణలు, నూతన ఆలోచనలతో నిజమైన సమస్యలను పరిష్కరించే మార్గంలో పయనిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రధాని ప్రారంభించిన 'స్టార్టప్ ఇండియా' మిషన్ పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ పదేళ్ల ప్రయాణం కేవలం ప్రభుత్వ కార్యక్రమ విజయం మాత్రమే కాదని, లక్షలాది యువత కలలు సాకారమైన ప్రయాణమని ప్రధాని మోదీ అభివర్ణించారు. పదేళ్ల క్రితం దేశంలో 500 కంటే తక్కువ స్టార్టప్‌లు ఉండేవని, ఇప్పుడు ఆ సంఖ్య 2 లక్షలకు పైగా చేరిందని ప్రధాని గుర్తుచేశారు. అప్పట్లో కేవలం నాలుగు యూనికార్న్‌లు (ఒక బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువైన స్టార్టప్) ఉంటే, ఇప్పుడు 125కు పైగా క్రియాశీల యూనికార్న్‌లు ఉన్నాయని, ఈ అద్భుతమైన వృద్ధి ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని వివరించారు. ఈ ప్రగతితో భారత్, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. ఈ స్టార్టప్‌లు డీప్ టెక్, స్పేస్ టెక్, డ్రోన్ టెక్, క్వాంటం టెక్, అగ్రిటెక్, ఏఐ/ఎంఎల్ వంటి 50కి పైగా రంగాల్లో పనిచేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తున్నాయని ప్రధాని అన్నారు. స్టార్టప్ ఇండియా మిషన్‌లో మహిళలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని మోదీ అన్నారు. గుర్తింపు పొందిన స్టార్టప్‌లలో దాదాపు 45శాతం వాటిలో కనీసం ఒక మహిళా డైరెక్టర్ లేదా భాగస్వామి ఉన్నారని తెలిపారు. అంతేకాకుండా, సుమారు సగం స్టార్టప్‌లు నాన్‌మెట్రో నగరాల్లోనే ఉండటం, ఆవిష్కరణల కేంద్రాలుగా టైర్2, 3 నగరాలు ఎదుగుతున్నాయనడానికి నిదర్శనమన్నారు. ఒకప్పుడు స్టార్టప్‌లను వైఫల్యానికి దారితీసే మార్గంగా, కేవలం సంపన్నుల పిల్లలకే పరిమితమైనవిగా చూసేవారని, కానీ స్టార్టప్ ఇండియా కార్యక్రమం ఈ దృక్పథాన్ని పూర్తిగా మార్చేసిందని తెలిపారు. "నా ముందు కొత్తగా ఆవిర్భవిస్తున్న భారత్ భవిష్యత్తు కనిపిస్తోంది" అని స్టార్టప్ వ్యవస్థాపకులను ఉద్దేశించి మోదీ అన్నారు. "మీ కలలే ఈ దేశ ప్రగతికి చోదక శక్తి" అని కొనియాడారు. డిజిటల్ స్టార్టప్‌లు, సేవా రంగంలో మనం అద్భుతమైన విజయం సాధించామని, ఇప్పుడు తయారీ రంగంపై కూడా మన స్టార్టప్‌లు మరింత దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని ప్రధాని పిలుపునిచ్చారు.

# హోటల్‌లో విగతజీవిగా రాజకుమారి ప్రిన్సెస్ పెహ్లావి



**లండన్, జనవరి 16:** రాజభవనాల్లో పుట్టి, కనీవినీ ఎరుగని వైభవంతో గడిపిన ఆమె జీవితం అర్ధాంతరంగా ముగిసింది. ఇరాన్ చివరి చక్రవర్తి మహమ్మద్ రెజా పహ్లవీ, మహారాణి ఫరా పహ్లవీల చిన్న కుమార్తె, ప్రిన్సెస్ లైలా పహ్లవీ తన 31 ఏళ్ల వయసు లోనే లండన్‌లోని ఓ హోటల్ గదిలో విగత జీవిగా కనిపించారు. రాజకీయ సంక్షోభం కారణంగా చిన్నతనంలోనే దేశాన్ని విడిచి వెళ్లాల్సి రావడం, తండ్రి మరణం ఆమెను జీవితాంతం వెంటాడాయి. తీవ్రమైన మానసిక సంఘర్షణకు లోనై చివరికి ఆత్మహత్య చేసుకున్నారు. 1970లో టెహ్రాన్‌లో జన్మించిన లైలా పహ్లవీ బాల్యం రాజ వైభోగాల మధ్య గడిచింది. 1979లో వచ్చిన ఇస్లామిక్ విప్లవం ఆమె జీవితాన్ని తలకిందులు చేసింది. షా పాలన కూలిపోవడంతో, అప్పుడు 9 ఏళ్ల వయసున్న లైలా తన కుటుంబంతో సహా దేశం విడిచి పారిపోవాల్సి వచ్చింది. వివిధ దేశాల్లో తలదాచుకున్నాక, 1980లో ఆమె తండ్రి మరణించారు. ఈ ఘటన 10 ఏళ్ల లైలా మనసుపై చెరగని గాయాన్ని మిగిల్చింది. అమెరికాలో స్థిరపడిన లైలా, ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేసి మోడల్‌గా కూడా పనిచేశారు. అయితే, బాహ్యప్రపంచానికి కనిపించినంత అందంగా ఆమె జీవితం లేదు. తీవ్రమైన డిప్రెషన్, అనోరెక్సియా (ఆహారం తినకపోవడం), నిద్రలేమి వంటి సమస్యలతో ఆమె పోరాడారు. దేశం విడిచి వెళ్లాల్సి రావడం, తన గుర్తింపుపై ఏర్పడిన సంక్షోభం ఆమెను మానసికంగా కుంగదీశాయి. చివరికి 2001, జూన్ 10న లండన్‌లోని లియోనార్డ్ హోటల్‌లో ఆమె మరణించి కనిపించారు. నిద్రమాత్రలు మోతాదుకు మించి తీసుకోవడంతో పాటు, రక్తంలో కొకైన్ ఆనవాళ్లు కూడా ఉన్నాయని పోస్టుమార్టంలో తేలింది.


తెలంగాణ ప్రభుత్వం
**ప్లానింగ్ (V) విభాగం**
**ప్రకటన**

Dr. B.R. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్, ప్లానింగ్ విభాగం, హైదరాబాద్ సుమారు 300 పేజీలు కలిగిన, సోషియో ఎకానమిక్ అవుట్‌లుక్–2026 రిపోర్ట్ 1500 కాపీలు పరిమాణం (600 కాపీలు ఆర్ట్ పేపర్ పైన మరియు 900 కాపీలు మేప్‌లితో పేపర్‌పైన) ప్రింట్ చేయటానికి ప్రతిపాదించింది. ఇందుమూలముగా, ప్రభుత్వ ప్రచురణల యొక్క ప్రింటింగ్‌తో వ్యవహరించే ఆసక్తిగల మరియు పేరొందిన సంస్థలకు ప్రకటించునది ఏమనగా ఈ క్రింది ప్రత్యేక వివరణలు మరియు నిబంధనలను అనుసరిస్తూ వారి టెండర్‌లను దాఖలు చేయవలెను. క్ర.సం.1 నుండి 8. వివరణ, ప్రత్యేక వివరణలు. 1. పని పేరు: సోషియో ఎకానమిక్ అవుట్‌లుక్ 2026 రిపోర్ట్ యొక్క ప్రింటింగ్. 2) పేపర్ సైజ్: A4 డెమ్మీ. 3) కవర్ పేజి- మేట్ లేమినేషన్‌తో మల్టీకలర్‌లో 300GSM ఆర్ట్ కార్డ్. 4) పేపర్ క్వాలిటీ (లోపలి పేజీలు): 90 GSM ఆర్ట్ పేపర్ (మల్టీకలర్). 5) పరిమాణం: SEO2026 యొక్క 1500 కాపీలు. (600 కాపీలు ఆర్ట్ పేపర్ పైన మరియు 900 కాపీలు మేప్‌లితో పేపర్‌పై) (సుమారు 300 పేజీలు). 6) బైండింగ్: పరిపూర్ణమైన బైండింగ్. 7) పుస్తకాల అందజేత: పని ఒప్పగించినప్పటి నుండి 3 రోజులలోపు-ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ సెక్రటేరియట్, హైదరాబాద్‌కు అందజేయవలెను. 8) పని కాలం యొక్క సమయంలో ఏవైనా వివాదాలు: డైరెక్టర్, ప్లానింగ్, సెక్రటేరియట్ వారి నిర్ణయం ఫైనల్. డైరెక్టర్, ప్లానింగ్, సెక్రటేరియట్, హైదరాబాద్ వారికి అన్ని వివరాలతో టెండర్‌లు 22.01.2026న మ.3.00 లేదా ముందు దాఖలు చేయవలెను. మరియు కొటేషన్‌లు ఆదే రోజున మ.3.00గం. నుండి 4.00గం. మధ్య తెరిచి ఫైనల్ చేయబడును. గడువు తేదీ మరియు సమయం దాటిన తర్వాత అందిన టెండర్‌లు ఏవైనా పరిగణింపబడవు.

సం/-. సెక్రటరీ టు గవర్నమెంట్ (FAC) తరపున

**DIPR.NO. 13795-PP/CL/ADVT/1/2025-26 తేదీ: 16.01.2026**



**BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL-II**
**1 st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD**
**AT: HYDERABAD**
**O. A. No. 822 of 2025**

Between:
**Canara Bank** ....Applicants
Versus
**M/s. Leo Travels & Others** ...Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
1. M/s. Leo Travels, registered address at Plot No.346, Ground Floor, Subash Nagar, Near Sai Baba Temple, Hyderabad, Telangana-500055. Represented by its Promoters Sri. Mothkuri Mahesh.
**.....Defendant No.1**
2. Sri Mothkuri Mahesh, S/o. Sri Yadagiri, Aged about 33 years, R/o. H.No. Plot No. 346, Ground Floor, Subash Nagar, Near Sai Baba Temple, Hyderabad, Telangana-500055.
**.....Defendant No.2**

Please take the summons in the above **O.A.No. 822/2025** filed by the Applicant for Recovery of money of **Rs.29,70,210.50/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "**Vartha** "Telugu Daily News Paper and posted the matter to **16.02.2026**.
In accordance with sub section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
**(i).** To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted.
**(ii).** To disclose particulars of properties or assets other than properties and assets specified by the Applicant under serial number 3A of the original application.
**(iii).** You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.
**(iv).** You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course or the business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.
**(v).** You shall be available to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposits such sale proceeds in the account maintained with the bank or financial institution holding security over such assets.
You are hereby required to show cause on **16.02.2026 at 10.30 a.m.** at Debts Recovery Tribunal-II, Ist Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and the seal of this tribunal on this day 24th December 2025

(By Order of the Tribunal)

**Asst Registrar**
**DEBTS RECOVERY TRIBUNAL - II**
**HYDERABAD**

స్వానుభవంతో తెలుసుకొనేంత వరకు చాలా సత్యాల అర్థం మనకు తెలిసిరాదు.

-జాన్ స్టూవర్ట్ మిల్

# పెరుగుతున్న సైబర్ నేరాలు

కుల, మత, వర్గ, లింగ బేధాలు లేకుండా అందరికి వర్తించే విధంగా మన పెద్దలు రాజ్యాంగాన్ని, శాసనాలను రూపొందించారు. అవి నిస్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో లేక దక్షిణలకు, ప్రలోభాలకు చట్టాన్ని తమకు అనుకూలంగా మలచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారు. ఫలితంగా వందలాది కరుడుగట్టిన నేరస్తులు ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటూ తప్పించుకోగలుగుతున్నారు. ప్రధానంగా వైట్‌కాలర్ నేరాలు అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ జరుగుతున్న సైబర్ నేరాలకు అంతే లేకుండాపోతున్నది. ఈ నేరాలను పసిగట్టి బాధ్యులైనవారిని కఠినంగా శిక్షించాల్సిన కొందరు అధికారులు కూడా ఈ సైబర్ నేరగాళ్లవలలో చిక్కుకుంటున్నారు. మొన్న సీనియర్ పోలీసు అధికారి సతీమణి ఒకరు ఈ సైబర్ నేరగాళ్ల మాయమాటలు నమ్మి రెండున్నర కోట్ల రూపాయల వరకు పోగొట్టుకున్నది. అంతకుముందు సైబర్ నేరగాళ్ల ఆట కట్టించే నిఘా విభాగంలో పని చేస్తున్న ఓ అధికారిని తిరుపతి దర్శనాల పేరుతో లక్ష రూపాయలకుపైగా దగా చేశారు. ఈ సైబర్ నేరగాళ్ల దాడికి వారూవీరు అనికాదు ఎందరో అమాయకులు కోట్లాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. ముఖ్యంగా వయోవృద్ధులను లక్ష్యంగా చేసుకొని డిజిటల్ అరెస్టులంటూ భయభ్రాంతులకు గురి చేస్తూ కోట్లాది రూపాయలను కొట్టివేస్తున్నారు. కొన్ని కేసులు మాత్రమే వెలుగుచూస్తున్నాయి. సమాజంలోఅవమానకర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తున్నది. కొందరుబాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయకుండా మౌనంగానే ఉండిపోతున్నారు. దీంతో అలాంటి కేసులు వెలుగు చూడడం లేదు. ఇక ఆర్థిక నేరాల కేసుల్లో కూడా దర్యాప్తు అధికారులు అంత సమర్థవంతంగా పనిచేయలేకపోతున్నారేమోననిపిస్తున్నది. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తు సక్రమంగా సకాలంలో నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో అధికారులు కేసులు వీగిపోయే విధంగా రికార్డులు తయారు చేస్తున్నారనే ఆరోపణలు ఎంతో కాలంగా వినిపిస్తున్నాయి. గతంలో కంటే ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానంతో శిక్షల శాతం కొంత పెరిగినా లక్ష్యాన్ని చేరుకోవడంలేదు. కొన్ని సందర్భాల్లో సకల అవస్థలు పడి కోర్టుల ముందు రుజువుకు సర్వం సిద్ధం చేసినప్పుడు ప్రభుత్వమే ఏకంగా కేసును ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతి ఇవ్వకపోవడం, లేక ఉపసంహరించుకోవడంతో సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారుల్లో నిస్పృహ పెంచుతున్నది. దీనికితోడు ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా పాలకులు తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలకు కాలనుగుణంగా సవరించాలని పోలీసు అధికారుల వాదనకూడా సమంజసమే. తాజాగా కేంద్రప్రభుత్వం కొన్ని సంస్కరణలుచేసి అమలుకు శ్రీకారంచుట్టింది. ఆ విషయాన్ని అలా ఉంచితే ఉన్న నిబంధనలను చట్టాలను ఏ మేరకు నిస్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేదే ముఖ్యం. ఏ అండ లేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తున్నారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. దేశంలో భోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి కోట్లాది మంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలంపాటుసంపాదించుకున్న డబ్బుపోగొట్టుకొని న్యాయం చేసేవారులేక బాధితులవేదన అరణ్యరోదనగా మారిపోతున్నది. కొందరు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా ఎన్నోఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే గత పదేళ్లలో చిన్నాచితకతోపాటు పెద్దపెద్ద ఫైనాన్స్ కంపెనీలు దాదాపు అరవై,డెబ్బైవేల కోట్ల వరకు ప్రజలను మోసం చేసి దోచుకున్నట్లు అనధికార లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఇందులో కొన్నిమాత్రమే పోలీసుల దృష్టికి వస్తున్నాయి. రికవరీ మాట ఎలాఉన్నా నిందితుల్లో పది శాతం మందిపైకూడా పటిష్టమైన చర్యలుతీసుకున్న దాఖలాలు లేవు. ఇరవైఐదు లక్షల మొదలు రెండువందల యాభైకోట్ల వరకు మోసం చేసిన ఫైనాన్స్ కంపెనీలపై చర్యలు తీసుకోవడంలో నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేయడంలో విఫలమవుతున్నారనే విమర్శలను కొట్టివేయలేం. ఇళ్లస్థలాలు,అపార్ట్‌మెంట్ల అమ్మకాల్లో ఘరాన మోసం చేసిన పెద్దలెందరో నిర్భయంగా తిరుగుతున్నారు. అందుకే ఒకరినిచూసి ఒకరు పోటీపడిప్రజలను దగాచేసి కోటీశ్వర్లు అయిపోతున్నారు. ఈ విషయంలో బాధితులు కొందరు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయం సంగతి ఎలాఉన్నా కేసునమోదు చేసుకోవడానికి కూడా ఇష్టపడడం లేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా,ఇచ్చేటప్పుడు తెలివిలేదా?లాభంవస్తే మా దగ్గరకు వచ్చేవాడివా అంటూ ప్రశ్నల వర్షం కురిపించి బాధితులను మళ్లీపోలీసు స్టేషన్ మెట్లెక్కకుండా చేసి పంపుతున్నారు. పూర్తిగా సివిల్ వివాదమని జోక్యం చేసుకునేందుకు వీల్లేదని కోర్టుకెళ్లివసూలు చేసుకోమని సలహాలు ఇస్తున్నారు. ఒకవేళ ఏదైనా కారణాలతో కేసు నమోదు చేయాల్సి వస్తే సాక్ష్యాధారాలున్నాయా? లేవా? రికార్డులు పరిశీలించి దర్యాప్తులో సంతృప్తి చెందితేనే కేసు నమోదు చేసి చర్యలు చేపడుతున్నారు. ఇలాంటి ఫిర్యాదులన్నీనమోదు చేస్తే పోలీసులు వేరే పని చేయలేరనే వాదనను తోసిపుచ్చలేం. పెరిగిననేరాలతోపాటు పోలీసుల బాధ్యతలు కూడా పెరిగిపోయాయనడంలో సందేహంలేదు. ముఖ్యంగా విఐపిల బందోబస్తులో ఎక్కువ సమయం గడుపుతున్నారు. ఇక ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసాలు చేసే ముఠాలు కూడా ఎక్కువ అవుతున్నాయి. మొత్తం మీద వైట్‌కాలర్ నేరాల నియంత్రణలో పటిష్టమైన చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఉంది.

సంబంధం అన్నది వజ్రం లాంటిది. కోసి మెరుగుపెట్టినప్పుడే దాని అందం వైభవం పెరుగుతుంది.



ఠాగూర్

మూర్ఖుని హృదయం నాలుక మీద ఉంటుంది. వివేకవంతుని నాలుక హృదయంలో ఉంటుంది.



ఫ్రాంక్లిన్

## ప్రజావాక్కు



### కూరగాయల ధరలను తగ్గించాలి

తెలుగు రాష్ట్రాల్లో కూరగాయల ధరలు ప్రస్తుతం వినియోగదారులను తీవ్రంగా ఇబ్బందిపెడుతున్నాయి. సాధారణంగా సీజన్ మారినప్పుడు కొంతమేర ధరల్లో మార్పులు ఉంటాయి కానీ, ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. హైదరాబాద్, విజయవాడ,విశాఖ, గుంటూరు, వరంగల్ వంటి నగరాల్లోనే కాకుండా గ్రామీణ మార్కెట్లలో కూడా కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. చాలా రకాల కూరగాయలు పావుకేజీకి రూ.25 35 కంటే తక్కువకు దొరకడంలేదు. అంటే కిలోకు రూ.100–120వరకు పలుకుతున్నాయి. ముఖ్యంగాటమాటా, దోసకాయ, బీరకాయ, పొట్లకాయ మిరపకాయ, వంకాయ క్యారట్, ఆకు కూరలు వంటి సాధారణ కూరగాయలు కూడా మధ్యతరగతి ప్రజలకు అందనంత పెరిగాయి.

- కె. సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా

### జాతరను జాతీయ పండుగగా గుర్తించాలి

ఎంతోప్రతిష్టాత్మాకమైన మేడారంసమ్మక్కసారలమ్మ జాతరను జాతీయపండుగగా గుర్తించాలి. ఇలాచేయడం చేయడం వల్ల కొన్ని కోట్ల మంది వచ్చే జాతరలో తాగు నీటి వసతిని కల్పించడం, సానిటేషన్ మొదలగు సదుపాయాలు కల్పించడం,ఇంకా ఆర్థికంగా సమృద్ధిగా జాతరను నిర్వహించడానికి వీలు అవుతుంది. ఉత్తర భారత దేశంలో గంగానది బెల్టులో జాతీయ పండుగగా గుర్తించారో అలాగే గోదావరి ప్రాణహిత వంశధార నదులు పారే బెల్ట్‌లో కూడా ఆదివాసుల మాత్రం కాదు ఛత్తీస్‌గడ్,మహారాష్ట్ర,మధ్యప్రదేశ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి కూడా భక్తులు వస్తుంటారు. కాబట్టి దీనిని కూడా దక్షి ణాది కుంభమేళాగా గుర్తించి, నిధులు కేటాయించాలి.

- భారత అవినాష్, జనగామ

### సుమోటోగా స్వీకరించాలి

ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలలో వారిసమస్యలు పరిష్కరించాలని ఇచ్చిన దరఖాస్తులను నెలలు సంవత్సరాలుగాపరిష్కారానికి నోచుకోకుండా ఉన్నాయి. వివిధ కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ వికలాంగులు ఇచ్చిన దరఖాస్తులను పరిష్కరించడం కోసం ప్రభుత్వం సుమోటో కేసుగా పరిగణించి పరిష్కరించాలి. దరఖాస్తులను ప్రభుత్వం సుమోటో కేసుగా పరిశీలించి ప్రజలకు న్యాయం చేయాలి.

-రాపాక, రవీందర్, జనగాం

### గ్లోబల్ డిజిటల్ విప్లవం

భారతదేశం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా మౌలిక సదుపాయాలరంగంలో పెరుగుతున్నప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది. గూగుల్, భర్తీ ఎయిర్‌టెల్, అదానికానెక్స్‌తో సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్ టెక్నాలజీ సామర్థ్యాలను పెంపొందించడం, ఉద్యోగ అవకాశాలు సృష్టించడం, కొత్త ఆవిష్కరణలను ప్రేరేపించడం, దేశీయ డిజిటల్ పర్యావరణాన్ని బలోపేతం చేయడం వంటి లక్ష్యాలను సాధిస్తుంది. ప్రభుత్వం ప్రోయాక్టివ్‌గా ఈ భాగస్వామ్యాన్ని సులభతరం చేయడం, నిరంతరం ఇలాంటి ప్రాజెక్టులపై దృష్టి పెట్టడం ద్వారా, భారతదేశం గ్లోబల్ డిజిటల్ విప్లవంలో ముందు నిలిచే అవకాశం పొందుతుంది. ఈ పెట్టుబడి రాష్ట్రంలో కొత్త వ్యాపారాలను ఆకర్షించడంతో పాటు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధి మార్గంలో వేగాన్ని పెంచుతుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### కుక్కలను నియంత్రించాలి

గ్రామాలలో మున్సిపల్ కార్పొరేషన్ వీధిలలో కుక్కలే మనుషుల ప్రాణాలు తోడేస్తున్నాయి. రక్తం రుచి మరిగినట్టుగా మనుషులపై దాడిచేసి కరుస్తున్నాయి. ఈ మధ్య కాలంలో వీధి కుక్కలు సృష్టిస్తున్న బీభత్సం అంతా ఇంతా కాదు. చిన్న పిల్లలపై అవి క్రూరంగా దాడి చేస్తూ ప్రాణాలు తీస్తున్నాయి. మొన్న మూడేండ్ల బాలుణ్ణి రాకాసి శునకాలు మూకుమ్మడిగా చుట్టుముట్టి చంపేశాయి. ఒకేరోజు పాతికమంది గ్రామసింహాల కుక్కలు భారిన పడ్డారు. ఆ రాష్ట్రం, ఈ రాష్ట్రమన్న తేడాలేదు. దేశమంతా ఇదే పరిస్థితి. ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం జనసమ్మర్ధ ప్రాంతాల్లో అస్సలు వీధికుక్కలు కనబడకూడదంటూ తీర్పు నిచ్చి సంచలనం సృష్టించింది. జనం తిరిగే ప్రాంతాల్లో వీధికుక్కలు ఉండకూడదు. తక్షణమే వాటిని రక్షణ కేంద్రాలకు తరలించి సంతాన నియంత్రణ చికిత్సలు చేయాలని కీలక ఆదేశాలు జారీచేసింది.

-ఎస్.లక్ష్మీనారాయణ, కరీంనగర్

### మౌలిక సదుపాయాలు కల్పించాలి

నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో మురికి కాలువలు శుభ్రం చేయడం లేదు. రోడ్లపై గుంతలు ఉన్నాయి. మిషన్ భగీరథ పైప్ లైన్లు పగిలిపోయాయి. వీధి దీపాలు వెలగడం లేదు. గ్రామ కార్యదర్శులు, అధికారులు కార్యాలయాలకు పరిమితం అవుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి..

-పి. రాం నర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

# రైతులకిది క్రాంతి లేని సంక్రాంతి!

**రైతులకు సంబంధించినంత వరకు ఇది కాంతిలేని సంక్రాంతే వారి మనసుల్లో నుండి ఆనందోత్సవాలు వెల్లివిరిసిననాడే నిజమైన సంక్రాంతి. ఆనాడే వారు ఆడుతూ, పాడుతూ ఆనందిస్తారు. వారి పాదాలు ఆనందనృత్యాలు చేస్తాయి. అంతవరకు ఉత్తరంలోని క్షేమంలాగానే ఈ శుభాకాంక్షలు కొనసాగుతాయి. చివరిగా ఒక్కమాట భారతీయ ఆత్మ గ్రామసీమల్లో ఉందన్న మహాత్ముని మాటల్లోని సత్యాన్ని పాలకులు ఇప్పటికైనా గుర్తించాలి. అన్నదాతల సమస్యలను పరిష్కరించిన నాడే పల్లెసీమల్లో సంక్రాంతి కాంతులు వెల్లివిరుస్తాయి.**

దామెర్ల సాయిబాబ

'మేము క్షేమంగా ఉన్నాం, మీరు క్షేమంగా ఉన్నారని తలుస్తాం. అంటూ ఉత్తరాలు రాయడం ప్రారంభిస్తాం. ఇంటిల్లిపాది రోగాల బారిన పడి, సకల అవస్థలుపడుతున్నా ఉత్తరం మాత్రం క్షేమంగా ఉన్నామని ప్రారంభించడం ఆనవాయితీ. ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానం విజృంభించడంతో ఉత్తరాలు దాదాపు కనుమరుగై మేసేజ్‌ల శకం ఆరంభమైంది. అందులో కూడా ఫైన్, హౌవ్ ఆర్‌యూ,ఆల్ వెల్,... అంటూ సందేశాలు ఇస్తారు. అందుకు రిప్లై కూడా అలానే బాగున్నామనే వస్తుంది. కానీ ఆ తర్వాత నాన్నకు జ్వరం, నానమ్మ జారిపడి కాలు విరిగింది, అమ్మకు ఆస్తమా ఎక్కువై మంచం మీదనే ఉంది. ఇలా ఒక్కొక్కరు ఎలాంటి వ్యాధులతో, ఇబ్బందులతో బాధపడుతున్నది వివరిస్తారు. మొత్తం మీద ఆ ఇంట్లో ఎవరూ ఆరోగ్యంగా లేరనే అర్థమవుతుంది. అయినా క్షేమం మాటతోనే ప్రారంభిస్తాం. మన పండుగలు, శుభాకాంక్షలన్నీ అలాంటి పరిస్థితికి అద్దం పడుతున్నాయేమో ననిపిస్తున్నది. ముఖ్యంగా రైతుల విషయంలో మాత్రం మరో వాదనకు తావు లేకుండాపోతున్నది. సకల సౌకర్యాల తో అష్టలక్ష్ములతో తులతూగాలని, శుభాకాంక్షలు అంద చేసుకుంటూ పండగలు చేసుకుంటున్నాం. చేసుకోవాలి కూడా. కానీ మనసులో గంపెడు దుఃఖాన్ని దిగమింగు కుంటూ కష్టాల ఊబి నుండి బయట పడలేక సకల అవస్థలు పడుతూ ఆనందంగా గడపడం అందరి వల్ల సాధ్యమయ్యే పనేనా అనేది ప్రశ్న. వాస్తవానికి పండుగలు సమాజానికి జీవనాధారం వంటివి. అవి నూతనోత్తేజాన్ని ఇస్తాయనే విషయాన్ని కూడా కాదనలేం. అందులో సంక్రాంతి దేశ మంతా వేర్వేరు పేర్లతో చేసుకుంటున్నా తెలుగువారికి పెద్ద పండుగే కాదు పెద్దల పండుగ కూడా. తమ పెద్దలను స్మరించుకొని గతస్మృతులను గుర్తు తెచ్చుకొని బంధుమిత్రుల తో ఆనందంగా గడపాల్సిన పండగిది. అన్నింటి కంటే మించి పల్లెసీమలకు, ముఖ్యంగా రైతుల జీవనంతో ఈ పండుగ ముడిపడి ఉందనేది వాస్తవం. అందుకే పట్టణాల్లో, నగరాల్లో ఉన్న వారు సైతం ఈ పండుగకు మాత్రం ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుకొని అయినా గ్రామాలకు చేరుకుం టారు. గ్రామీణ వాతావరణంలో మునిగితేలి ఆనందంతో గడపాలని అభిలషిస్తారు. ఈ పండుగ ఎంత బాగా జరుపు కుంటున్నారనే దాన్ని బట్టే రైతుల పరిస్థితి, వ్యవసాయరం గాన్ని అంచనా వేసుకోవచ్చు. కొన్నేళ్లుగా సాంకేతికాభివృద్ధి చెందుతున్నా హరిత విప్లవమని పాలకులు ఎంత గొప్పలు చెప్పుకుంటున్నా కోట్లాది రూపాయలు రైతుల సంక్షేమం కోసం కేటాయిస్తున్నా నానాటికీ తీసికట్టు నాగంబొట్లు అన్నట్లు రైతుల పరిస్థితి దిగజారిపోతున్నది. అన్నదాతల దుస్థితి ఆవేదనా భరితంగా ఉన్నది. మానవ జీవన పోరాటంలో విశ్వాసం అనేది ఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బ తినే దేశంలో అన్నంపెట్టే రైతన్నలే ఆత్మగౌరవం చంపుకో లేక తమను ఆదుకునేవారు మరెవరూ లేరని నిరాశానిస్పృహలతో తమలో తాము కృంగికృశించి మరో గత్యంతరం లేక కాదు వందలు, వేలసంఖ్యలో ఆత్మాహుతైపోతున్నారు. ఎవరు ఎన్ని మాటలు చెప్పినా, ఎన్ని వాగ్దానాలు చేసినా ఈ మారణహోమం ఆగడం లేదు. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని పాలకులు ఎంతగా చెప్తున్నా సబ్సిడీలు, పెట్టుబడి సహాయాలు లాంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నా రైతులు అంతగా విశ్వసించలేకపోతున్నారు. రుణమాఫీలు కానీ, విద్యుత్ సమస్యల పరిష్కారం కానీ ఇవేమీ రైతుల ఆత్మహత్యలను ఆపలేకపోతున్నాయి. గతంలో కూడా ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహార మందులు, వ్యవసాయ పరికరాలు, ముడిపదార్థాలను సబ్సిడీరేట్లకు అందించే కార్యక్రమాలు ఎన్నో జరిగాయి. డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం సాగించేందుకు ప్రోత్సాహకాలకింద

## ఒక్క మాట

దేశవ్యాప్తంగా లక్షలాదికోట్లు సబ్సిడీలు గత రెండు, మూడు దశాబ్దాలుగా అందించారు. అయినా రైతుల ఆర్థిక పరిస్థితి ఏమాత్రం మెరుగుపడకపోగా మరింతగా దిగజారిపోతున్నది. వ్యవసాయరంగమే పెద్ద సంక్షోభంలో కూరుకుపోతున్నది. ప్రభుత్వ విధానాల ఆచరణలో జరుగుతున్న అవకతవకలతో రైతుల బతుకులు ఛిద్రమవుతున్నాయనేది కాదనలేని వాస్తవం. ముఖ్యంగా వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు. కేంద్రప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధర రైతులను కృంగదీస్తున్నది. వాస్తవానికి వారు నిర్ణయిస్తున్న ధరలు ఏకోణంలో చూసినా రైతులకు గిట్టుబాటు కాదనేది జగమెరిగిన సత్యం. వరితోపాటు పప్పుదినుసుల ధరల పరిస్థితి కూడా భిన్నంగా లేదు. దీంతో రైతుల్లో నిరాశానిస్పృహలు వ్యక్తమవుతున్నాయి. కనీస మద్దతుధర ఏ ప్రాతిపదికపైనిర్ణయిస్తారో, ఖర్చును ఎలా అంచనా వేస్తారో ఎవరికీ అర్థం కానీ నిగూఢ రహస్యంగా మారిపోయింది. ఈ కనీస మద్దతు ధరను నిర్ణయించడానికి ఎలాంటి స్థిరమైన గణితనమూనా లేదనివ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌కు 1998లోనే భానుప్రతాప్ కమిటీ ప్రకటించింది. పూర్వాపరాల్లోకి వెళ్లితే 1965లో దేశంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల ఆధారంగా 'ఝా'కమిటీ సిఫారసు మేరకు 'వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్‌ను కేంద్రం ఏర్పాటు చేసింది. తర్వాత కాలంలో వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులు, డాక్టర్ సేన్ కమిటీ సూచన మేరకు 'వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్'ను ఏర్పాటు చేశారు. మద్దతు ధరను నిర్ణయించడంలో కీలకపాత్ర వహించేది ఈ కమిషనే. సాగు వ్యయంతోపాటు పన్నెండు రకాల అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ కమిషన్ ధరను నిర్ణయిస్తున్నది. ఈ విధానం అమలులో ఉన్న లోపాల కారణంగా రైతులకు న్యాయమైన గిట్టుబాటు ధర లభించడం లేదనేది వాస్తవం. దీనికితోడు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయిన ఎరువులధరలు,కూలీల రేట్లు,సాగుఖర్చు చుక్కలు అంటుకుంటున్నాయి. ఇటీవల కాలంలో కూలీల కొరత వ్యవసాయరంగాన్ని అత లాకుతలం చేస్తున్నది. ఈ కొరతతో వేలాది మంది రైతులు ఇప్పటికే సాగుకు స్వస్తి చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయం కొనసాగించాలా లేదా అని అన్నదాతలు కొట్టుమిట్టాడుతున్నారు. పెట్టుబడి ఖర్చుకు రాబడికి పొంతనలేకుండాపోయింది. ఎంత సాగు చేస్తే అంత నష్టం భరించాల్సిన దురదృష్టపు పరిస్థితులు ఏర్పడ్డాయి. మరొకపక్క నకిలీ నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారక మందులు, ఎరువులు వ్యవసాయరంగాన్నిమరింత సంక్షోభంలోకి నెడుతున్నాయి. సబ్సిడీలు కూడా రైతులకు ఆశించిన మేరకు సకాలంలో అందించలేకపోతున్నారు. పాలకులు చెప్తున్నమాటలకు,క్షేత్రస్థాయిలో పరిస్థితులకు పొంతన ఉండడం లేదు. ఉదాహరణకు యూరియాను తీసుకుంటే అవసరం మేరకు స్టాక్‌ఉందని అధికారగణం ప్రకటిస్తుంది. రైతులు యూరియా కొరకు పడుతున్న కష్టాలు అన్నీఇన్నీ కావు. వ్యవసాయరం గానికి ప్రోత్సాహకాలు అందివ్వడంలో మనదేశం చాలా వెనుకబడి ఉందన్న విషయం అందరికి తెలిసిందే. అమెరికా, జపాన్ వంటిదేశాలు అత్యధిక ప్రోత్సాహకాలు ప్రకటించి రైతులను ఆదుకుంటున్న విషయం తెలియందికాదు. ఇప్పుడు కొత్తగా వ్యవసాయరంగమే కాదు దానికి అనుబంధ పరిశ్రమలుగా వర్ధిల్లుతున్న పాడి,కోళ్ల, చేపల పెంపకం పరిశ్రమల పరిస్థితులు కూడా ఆశాజనకంగా లేవు. ఎన్నో డెయిరీలు మూతపడ్డాయి. రొయ్యల పెంపకంపై అమెరికా వేసిన సుంకాలతో అతలాకుతలం అవుతున్నాయి. ఇటువ్యవసాయ రంగం,అటు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు నష్టాల ఊబిలో కూరుకుపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇక రుణసహాయం విషయంలో పాలకులు ఎంతచెప్తున్నాముప్పై శాతానికి మించి రైతులకు ఇవి అందడం లేదు. మిగిలిన రైతులు ప్రైవేట్ వ్యాపారుల వద్దనే అధిక వడ్డీలకు తెచ్చుకుంటున్నారు. అప్పుల వసూళ్లలో కొందరు బ్యాంకు అధికారులు, వడ్డీ వ్యాపారులు అవలంబిస్తున్న వైఖరి తీవ్ర అభ్యంతరకరంగా ఉంది. ఇలాంటి పరి స్థితుల్లో అన్నదాతలు కుదేలవుతుంటే వారి ముఖాల్లో సం క్రాంతి క్రాంతి ఎలా విరుస్తుంది. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆనవాయితీగా జరిగే కోడిపందాలు అన్నదాతలకు దూరమై నేడు కోట్లాది రూపాయలు చేతులమారే జూదంగా మారిపోయాయి. రైతులకు సంబంధించినంత వరకు ఇది కాంతిలేని సంక్రాంతే. వారి మనసుల్లో నుండి ఆనందోత్సవాలు వెల్లివిరిసిననాడే నిజమైన సంక్రాంతి. ఆనాడే వారు ఆడుతూ, పాడుతూ ఆనందిస్తారు. వారి పాదాలు ఆనంద నృత్యాలు చేస్తాయి. అంతవరకు ఉత్తరంలోని క్షేమంలాగానే ఈ శుభాకాంక్షలు కొనసాగుతాయి. చివరిగా ఒక్కమాట భారతీయ ఆత్మ గ్రామసీమల్లో ఉందన్న మహాత్ముని మాటల్లోని సత్యాన్ని పాలకులు ఇప్పటికైనా గుర్తించాలి. అన్నదాతల సమస్యలను పరిష్కరించిన నాడే పల్లెసీమల్లో సంక్రాంతి కాంతులు వెల్లివిరుస్తాయి. ●

# వెయ్యి కోట్లు దాటనున్న ప్రపంచ జనాభా


డాక్టర్ బి. మధుసూదన రెడ్డి

రెండువేల ఇరవైనాలుగులో ప్రపంచ జనాభా 820కోట్లు లేదా 8.2బిలియన్లు చేరిందని, మరో అర్ధశతాబ్దం తర్వాత 2080ల్లో ఈజనాభా 1,030కోట్లు లేదా 10.3 బిలియన్లు చేరవచ్చుని, ఆ తర్వాత ప్రపంచ జనాభా తగ్గుముఖం పట్టవచ్చుని కూడా ఇటీవల విడుదలైన నివేదిక స్పష్టంచేస్తున్నది. ఐరాస జనాభా విభాగం నేతృత్వంలో వరల్డ్ పాప్యులేషన్ ప్రాస్‌పెక్ట్స్ 2024 (ప్రపంచ జనాభా అవకాశాలు 2025) విడుదల చేసిన 28వ జనాభా అంచనాల నివేదిక అధ్యయనానికి సంతానోత్పత్తి రేటు, మరణాలరేటు,వలసల నమూనాలను ఆధారంగా చేసుకొని పలు జనాభా సంబంధిత అవకాశాలను శాస్త్రీయంగా విశ్లేషించింది. ఆర్థిక ప్రగతి, వనరుల నిర్వహణ, వైద్య ఆరోగ్యసంరక్షణ,వాతావరణ మార్పులు, పేదరికం,లింగ అసమానతలు లాంటి ప్రధానఅంశాలు ప్రపంచ జనాభాను ప్రభావితం చేస్తుంటాయి. ప్రపంచ వ్యాప్తంగా 237 దేశాలు, ప్రాంతాల జనాభా వివరాలను 1950 నుంచి నేట్కివరకు, ఆ తర్వాత 2100 వరకు విశ్లేషిస్తూ పలు ఆసక్తికర ఫలితాలను బయటపెట్టారు. 2024లో 820కోట్లుగా ఉన్న ప్రపంచ జనాభా మరో 50 60 ఏళ్ల తర్వాత అత్యధికంగా 1,030 కోట్లు చేరే అవకాశం ఉందని తేల్చారు. ఆ తర్వాత ఈ శతాబ్దం చివరలో కొంత తగ్గి 1,020 కోట్లకు తగ్గవచ్చని తేల్చారు. నేడు ప్రపంచ సంతానోత్పత్తి రేటు ప్రతి మహిళ 2.25పిల్లలకు జన్మనిస్తుందని, ఇది 1990లో 3.31 ఉండేదని తెలుస్తున్నది. ప్రపంచంలోని దాదాపు సగం దేశాల్లో సంతానోత్పత్తి రేటు 2.1 వరకు ఉండడం గమనించారు. 2024లో నమోదైన ఆయుర్దాయం 73.3 ఏండ్లు ఉండగా, 1995లో 68.9 మాత్రమే ఉండేదని వివరిస్తున్నారు. 2054 వరకు జనాభా ఆయుర్దాయం 77.4వరకు చేరవచ్చని తేల్చారు. 2024లో 4.7 మిలియన్ల శిశువులు 18ఏండ్ల లోపు మహిళలకు కలిగారని,అందులో 3.4లక్షల శిశువులు 15ఏడ్ల లోపు తల్లులకు జన్మించడంతో మాతాశిశు ఆరోగ్యం సంక్షోభంలో పడుతున్నదని హెచ్చరిస్తున్నారు. 2024లో భారత జనాభా 145 కోట్లు ఉండగా, 2054 నాటికి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత దేశంగా 169 కోట్లకు చేరవచ్చని తెలిపారు. 2100నాటికి 80ఏండ్లు దాటిన ప్రపంచవృద్ధుల జనాభా మూడు రెట్లు పెరగవచ్చని, 15 ఏళ్ల లోపు, 64 ఏళ్లుదాటిన కుటుంబంపై ఆధారపడే పిల్లలు/వృద్ధులజనాభా 77.5శాతం చేరేఅవకాశం ఉండవచ్చని పేర్కొన్నారు. 2060ల్లో భారత దేశజనాభా1.7బిలియన్లకు,2070 నాటికిజనాభా 2బిలియన్ల మార్కు చేరవచ్చని,2100వరకు 2.2 బిలియన్లకు చేరవచ్చని ఐరాస నివేదిక స్పష్టంచేస్తున్నది. భారత్‌లో లింగ నిష్పత్తి 2036 నాటికి క్రమంగా పెరుగుతూ 952 మహిళలు :1000 పురుషులకు చేరుతుందని వివరించారు. చైనా,దక్షిణకొరియా, ఇటలీ, స్పెయిన్ లాంటి దేశాల సంతానోత్పత్తి అత్యల్పంగా 1.4వరకు చేరడం గమనార్హం. చైనా, రష్యా, జర్మనీ, జపాన్ లాంటిదేశాల్లో రానున్న 30ఏళ్లలో జనాభా14శాతం తగ్గుతుందని విశ్లేషించారు. ఇప్పటికే ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ నిలవడం మనకు తెలుసు. ఇదే రికార్డును 2100వరకు భారత్ తన తొలిస్థానాన్ని నిలుపుకుంటుందని తెలిపారు. రానున్న ఏళ్లలో ప్రపంచమే వృద్ధ,పిల్లల జనాభాగా మారనుంది. అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా గణనీయంగా పెరగవచ్చు. ●

# మనం సాధిస్తున్న ప్రగతి ఇదేనా?

డా.పోలం సైదులు

పరిణామక్రమంలో భాగంగా ప్రకృతితో సహజీవనం నుండి యాంత్రికజీవనం వరకు,మానవత్వం నుండి స్వార్థం వరకు,దావఖానలు లేని కాలంనుండి అవి లేకుంటే మనిషి బ్రతకలేని పరిస్థితివరకు, మానవ జీవితం సగటున వందనుండి అరవై ఏళ్ళవరకు, ఉమ్మడి కుటుంబాల నుండి వ్యష్టి కుటుంబాల వరకు పరిణితి చెందుతూ, నేటి ఈ సమాజంలో దారిద్ర్యరేఖకు దిగువునున్న వారిసంఖ్య క్రమంగా పెరుగుతూ, శాస్త్ర, సాంకేతికరంగాలలో అభివృద్ధి శరవేగంతో పరుగులుపెడుతునప్పటికీ పేదవాడి కడుపును మాత్రం నింపలేకపోతున్నదన్నది నిజం. ప్రస్తుత సమాజంలో ధనవంతుడు ఇంకా ధనవంతుడు అవుతున్నాడే తప్పా ! పేదవాడు మాత్రం ఆ అదృష్టాన్ని నోచుకోలేక మరిన్ని ఇబ్బందులకు గురవుతున్నాడన్నది ముమ్మాటికీ వాస్తవం. అత్యధిక శాతం ప్రజలు వ్యవసాయరంగంపై ఆధారపడి, ఎలాంటి కృత్రిమ రసాయనిక ఎరువులు వాడకుండా ఆహారపంటలనే పండిస్తూ ఎంతో ఆరోగ్యాంగా ఉండేవారు. కానీ నేడు సాధిస్తున్న ప్రగతిలోభాగంగా వివిధ కార్పొరేటు సంస్థలు వ్యవసాయంపైన వ్యాపారం చేయడం మెదలుపెట్టి అధికలాభాలను పొందడానికి,చల్లని బహుళ అంతస్తుల భవనాలను నిర్మించి, వివిధ రకాల పద్ధతులతో కూలీలనుపయోగించుకుంటూ అన్నిరకాల ఆహారపదార్థాలను పండిస్తూ,అధికధరలకు అమ్ముతున్నారు. ప్రస్తుత పరిస్థితులలో గ్రామాలలోనున్న సన్నకారు రైతులుకూడా వారికున్న ఒకటిరెండు ఎకరాలలో ఆహారపంటలను గాకుండా వాణిజ్యపంటలు పండించడానికే ఎక్కువ మక్కువ చూపుతున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. అయినప్పటికీ వారికి లాభాలురాకపోగా నష్టాలఊబిలో చిక్కుకోని రైతులు ఆత్మహత్యలకు పాల్పడిన సందర్భాలను వివిధ మధ్యమాలలో అప్పుడప్పుడు చూస్తూనే ఉంటాము. దీనికిగల కారణాలెన్నో ఉన్నప్పటికీ ప్రస్తుత పరిస్థితులలో ఒకరైతు పంట పండించాలంటే ఎంతో ఖర్చుతో కూడుకొని ఉంటుంది. గతంలో వలే పాడిపశువులు కనుమరుగైపోయి, వివిధ యంత్రాల సహాయంతో నేలను చదునుచేసి,రసాయనాలతో కూడిన విత్తనాలను అధికధరతో విక్రయించి,అధిక దిగుబడి నిమిత్తం క్రిమి రసాయనిక ఎరువులు,మందులు వాడి పంటను పండించడం జరుగుతుంది. చివరికి అతివృష్టి,అనావృష్టి జరగకపోతే ఎంతోకొంత పంట దిగుబడి వచ్చినప్పటికీ దానికి సరైన గిట్టుబాటు ధర దొరకకపోవడం, పల్లెలలో సన్నకారు రైతులు మెదటి నుండి ఆర్థిక వెసులుబాటుకై దళారులపై ఆధారపడి,అధిక వడ్డీలకు అప్పులుజేసి చివరికి అప్పుల ఊబిలో చిక్కుకుపోయి నానవస్థలు పడటం జరుగుతుంది. ఇదిలా ఉంటే మార్కెట్‌లలో లభించే ఆకుకూరలు, కూరగాయలు,పలురకాల ఆహారపంటలను వివిధ రసాయనిక మందులు వాడి పండించడం మూలంగా అందులోని నాణ్యత, పోషకారం కోల్పోయి,వివిధ అనారోగ్య పరిస్థితులకు ఊతమిస్తుందనడంలో ఎలాంటి అవాస్తవం లేదు. చివరికి పలురకాల పండ్లను సైతం కాయలుగా ఉన్నపుడే కోసి, నిగనిగలాడే తాజారంగు రావడానికి,పండ్లుగా మారడానికి కార్బైడ్ లాంటి పదార్థాలను వాడి మార్కెట్ లోకి తెస్తే, విక్రయదారులు వాటిని తిని వివిధరోగాల బారినపడి ఇబ్బందులు ఎదురుకుంటున్నారు.



గతంలో ఎలాంటి ఆధునాతనమైన వైద్యసౌకర్యాలు లేనప్పుడు సగటు మానవుడు వంద ఏండ్లకుపైగా జీవించేవారు. కానీ నేటి శాస్త్ర, సాంకేతికాభివృద్ధిలో ఎన్నో వైద్యాలయాలు వెలసిన బీపి,షుగర్,గుండె సంబంధిత రోగాలు, క్యాన్సర్ లాంటి వ్యాధులతో జనాలు కిక్కిరిసిపోయి అర్ధాయుష్షుకే పరిమితమవుతున్నారంటే కారణం అది నేడు మనం సాధిస్తున్న ప్రగతియేనని చెప్పకతప్పని పరిస్థితి. పెద్దపెద్ద నగరాలు,పట్టణాలకు చెందిన పెద్దపెద్ద వ్యాపారస్తులు పల్లెలకు వచ్చి వ్యవసాయ భూములను కొని లేదా కాంట్రాక్టు పద్ధతిలో కూలీల సహాయంతో ఆహారపంటలను పండించి వ్యాపారాలు చేస్తూ లాభాలను గడిస్తుంటే,వాటిని పండించే రైతులు నగరాలకు,పట్టణాలకు వలసలు వెళ్ళి, పొట్టకూటికై వ్యవసాయేతరపనులు చేసుకుంటూ అధిక డబ్బువెచ్చించి పండ్లు,కూరగాయలు, ఆహార ధాన్యాలు కొంటున్నారు. కేవలం ఆహారపదార్థాలే గాకుండా పాలు, నీళ్ళు, నూనెలు అన్ని కల్తీమయమై ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారనడంలో ఎలాంటి ఆశ్చర్యం అక్కర్లేదు. పాతికవయస్సు రాగానే విభిన్న వ్యాధులతో బాధపడే పరిస్థితులు దాపురించాయిప్పుడు, దానికితోడు ధ్వని కాలుష్యం,వాయుకాలుష్యం,జల కాలుష్యాలతో పాటు ప్లాస్టిక్ వినియోగం, పాలిథీన్ కవర్స్ వాడకం ఎక్కువైంది. దేశంలో అభివృద్ధి అనే నెపంతో అటవీ వినాశనానికి దారి తీయడం,తయారీరంగంలో ముందుకుసాగడానికి ఎన్నోకంపెనీలకు అవకాశాలిచ్చి గ్లోబల్ వార్మింగ్‌కు కారకులవుతున్నారన్నది వాస్తవం. వీటన్నింటి దృష్ట్యా రాబోయేతరాల జీవనగమనం ప్రశ్నార్థకమవుతుందేమోనన్న భయం వెంటాడక మానదు. మానవ సంబంధాలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. మనుషులు యాంత్రిక జీవనానికి అలవాటుపడి ప్రేమ, వాత్సల్యం,అనురాగం అనే మాటలకు అర్థాలు తెలియకుండా తయారవుతున్నారు. మానవ సంబంధాలకంటే ఆర్థిక పరమైన సంబంధాలకే ఎక్కువ ప్రాధాన్యతనివ్వడం జరుగుతుంది. చివరికి నేరుగా పలుకరింపులే కరువై సామాజిక మాధ్యమాలను వాడటం జరుగుతుంది. పాలక వర్గాని కొస్తే "మసిపూసి మారేడుకాయ చేసేటట్లుగా' గద్దెనెక్కేదాక ఎన్నో కట్టుకథలు చెప్పి,తీరా గద్దెనెక్కాగా కథలుగానే మార్చే తంతు కొనసాగుతుంది. నిమ్న వర్గాలకు, దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలను కాపాడవలసిన ప్రభుత్వాలు లెక్కలకే పరిమితమై ఆచరణలో అంతగా ప్రాధాన్యతనివ్వకపోగా అధికార,ప్రతిపక్ష పార్టీలు ఒకరిపైమరొకరు భూతులు తిట్టుకుంటూ కక్ష్యసాధింపు చర్యలకు ప్రాధాన్యతనిస్తూ,గోడమీద పిల్లిలా వ్యవరిస్తూ నూతనపోకడకు దారితిస్తున్నారు. ఇదిలా ఉంటే గతంలో భారతదేశానికి సంస్కృతీ,సాంప్రదాయాలలో విశిష్ట స్థానం ఉండేది. కట్టు,బొట్టు, అలంకరణ,ఆచారవ్యవహారాలు,సాంప్రదాయాలుండేవి. కానీ కాలక్రమేణా మార్పులొచ్చాయి. ఉదాహరణకు పాశ్చాత్త దేశ స్త్రీలు మనదేశాన్ని సందర్శించి నేతన్న నేచిన చీరలను ధరించి భారతీయ స్త్రీలా తయారై సంబరపడుతుంటే,మనవాళ్ళు ఇచ్చే ప్రాధాన్యత క్రమంగా తగ్గుతు పాశ్చాత్త వస్త్రాలు ధరించడానికి మక్కువ చూపుతున్నారు. అందరు ఆలాగాకపోయిన ఎక్కువశాతంలో అలా ఉన్నారన్నది వాస్తవం. ఏ దేశానికైనా అభివృద్ధి అనేది అవసరమే కానీ అది సామాన్యమానవుని పురోగతికి దోహదపడాలి. మనం తలపెట్టే అభివృద్ధి కార్యక్రమం వలన ఏవైనా నష్టాలు వాటిల్లుతున్నట్లైతే వాటిని అరికట్టడానికి ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. కానీ దేశంలో ఎన్నో సమస్యలతో ప్రజానీకం అష్టకష్టాలు పడుతున్నారు. వారి గురించి ఆలోచించే నాయకులు కరువవుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అట్టడుగు,పేద ప్రజానీకం గురించి ఆలోచించి పలు అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి,పారదర్శకంగా అమలు పరిచి వారి సుస్థిర అభివృద్ధికి పాటుపడాలి. ●

# తన 'శాంతి'ని ట్రంప్‌కు ఇచ్చిన మచాడో

## మదురోను తొలగించడంలో యుఎస్ అధ్యక్షుని చొరవకు 'బహుమతి'గా తన నోబెల్‌ను ఇచ్చేసిన వెనిజులా విపక్ష నేత



**వాషింగ్టన్, జనవరి 16:** వెనిజులా విపక్ష నేత, 2025 నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మారియా కొరీనా మచాడో అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు తన నోబెల్ బహుమతి పతకాన్ని బహూకరించారు. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను పదవి నుంచి తొలగించడంలో ట్రంప్ చూపిన చొరవకు కృతజ్ఞతగా ఈ బహుమతిని అందచేసినట్లు ఆమె వెల్లడించారు. వాషింగ్టన్‌లోని వైట్‌హౌస్‌లో డొనాల్డ్ ట్రంప్‌తో మారియా మచాడో సమావేశమయ్యారు. సుమారు రెండున్నర గంటల పాటు సాగిన ఈ భేటీ అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. మా స్వేచ్ఛ కోసం ట్రంప్ చూపిన అసమాన నిబద్ధతకు గుర్తింపుగా ఈ నోబెల్ పతకాన్ని ఆయనకు అందించానని ప్రకటించారు. ఈ పతకాన్ని అధ్యక్షుడు తన వద్దే ఉంచుకోవాలని భావిస్తున్నట్టు వైట్ హౌస్ అధికారి ఒకరు వెల్లడించారు. ఈ పరిణామంపై నార్వేజియన్ నోబెల్ ఇనిస్టిట్యూట్ స్పందిస్తూ, నోబెల్ గ్రహీత హోదాను బదిలీ చేయడం కానీ, దానిని ఇతరులతో పంచుకోవడం లేదా రద్దు చేయడం కానీ సాధ్యం కాదని స్పష్టం చేసింది. మచాడోను కలవడం గొప్ప గౌరవంగా ఆయన భావిస్తున్నానని తెలిపారు. ఆమె చాలా గొప్ప మహిళ అని పొగిడారు. నేను చేస్తున్న పనికి గుర్తింపుగా ఆమె తనకు వచ్చి నోబెల్ శాంతి పురస్కారాన్ని నాకు సమర్పించారు అని వెల్లడించారు. ఇది పరస్పర గౌరవానికి అద్భుత సంకేతమని అభివర్ణించారు. మచాడోకు ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు ట్రంప్‌తో భేటీ అనంతరం మచాడో మీడియాతో మాట్లాడుతూ నోబెల్ శాంతి పురస్కారాన్ని ట్రంప్‌నకు అందజేశానని వెల్లడించారు. ఈ సందర్భంగా చారిత్రక ఘటనను ఉదాహరించారు. అమెరికా స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన ఫ్రెంచ్ సైనికాధికారి మార్క్విస్ డి లాఫాయెట్ విమోచకుడు సిమోన్ బొలివార్‌కు పతకం అందజేశారని గుర్తుచేశారు. రెండు శతాబ్దాల తర్వాత ఇప్పుడు బొలివార్ ప్రజలు వాషింగ్టన్ వారసుడిగా భావించే వ్యక్తికి ఈ పురస్కారాన్ని తిరిగి అందజేస్తున్నారని వ్యాఖ్యానించారు. నోబెల్ కమిటీ నిబంధనల ప్రకారం.. ఒకరికి వచ్చిన పురస్కారాన్ని మరొకరికి బదిలీ చేయడం, వేరొకరితో పంచుకోవడం కుదరదని నార్వేజియన్ నోబెల్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది.

బహుమతిని వేరొరికి ఇవ్వచ్చుని కానీ దానిపై విజేతపేరు శాశ్వతంగా చరిత్రలో ఉండిపోతుందని స్పష్టం చేసింది. ఈ పతకాన్ని అధ్యక్షుడు తన వద్దే ఉంచుకోవాలని భావిస్తున్నట్టు వైట్ హౌస్ అధికారి ఒకరు వెల్లడించారు. ఈ పరిణామంపై నార్వేజియన్ నోబెల్ ఇనిస్టిట్యూట్ స్పందిస్తూ, నోబెల్ గ్రహీత హోదాను బదిలీ చేయడం కానీ, దానిని ఇతరులతో పంచుకోవడం లేదా రద్దు చేయడం కానీ సాధ్యం కాదని స్పష్టం చేసింది. కాగా, ఈ బహుమతి వెనిజులా ప్రజలది. దీనిని ట్రంప్‌తో పంచుకోవాలని మేము కోరుకుంటున్నామని మచాడో గతంలోనే వ్యాఖ్యానించారు.



# ఇరాన్‌పై దాడికి బ్రేక్

## ట్రంప్ వెనకడుగు వేసినట్లేనా?

**టెహ్రాన్, జనవరి 16:** ఆందోళనకారులను అణచివేస్తోన్న ఇరాన్‌పై సైనిక చర్యకు సిద్ధమైన అమెరికా.. ప్రస్తుతం కాస్త వెనక్కి తగ్గినట్లు కన్పిస్తోంది. టెహ్రాన్‌పై దాడుల ప్రణాళికలను అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చివరి నిమిషంలో రద్దు చేసుకున్నట్లు సమాచారం. ఉద్రిక్తతలు కాస్త సద్దుమణగడంతో ఇరాన్ తమ గగనతలాన్ని తిరిగి తెరిచినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇటీవల సైనిక చర్యకు ఉపక్రమించిన అమెరికా.. ఇరాన్‌కు దగ్గరలోని ఖతార్‌లో ఉన్న తమ కీలక అల్-ఉదెయిద్ వైమానిక స్థావరంతోపాటు పశ్చిమాసియా వ్యాప్తంగా పలు సైనిక స్థావరాల నుంచి కొంత మంది సిబ్బందిని ఖాళీ చేయించిన సంగతి తెలిసిందే. ఇప్పుడా సిబ్బంది తిరిగి తమ స్థావరాలకు వెళ్లేందుకు అమెరికా అనుమతినిచ్చినట్లు రాయిటర్స్ కథనం వెల్లడించింది. అంతేకాదు.. అల్-ఉదెయిద్‌లో భద్రతా హెచ్చరికల స్థాయిని కూడా తగ్గించినట్లు పేర్కొంది.ప్రస్తుతానికి తాము దాడి చేయాలనుకోవట్లేదని ట్రంప్ హామీ ఇచ్చినట్లు పాకిస్థాన్‌లోని ఇరాన్ రాయబారి ఒకరు మీడియాకు చెప్పారు. మరోవైపు అమెరికాతో ఉద్రిక్తతల నేపథ్యంలో తమ గగనతలాన్ని మూసివేసిన ఇరాన్.. గురువారం రాత్రి నుంచి మళ్లీ విమాన రాకపోకలకు అనుమతించింది. ఈ పరిణామాలతో టెహ్రాన్‌పై సైనిక చర్యను అమెరికా తాత్కాలికంగా విరమించుకున్నట్లు కన్పిస్తోంది.ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో గత కొన్ని వారాలుగా ఇరాన్‌లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళన చేపడుతోన్న సంగతి తెలిసిందే. వీరిని అడ్డుకునే క్రమంలో భద్రతా బలగాలు, ఆందోళనకారుల మధ్య చెలరేగిన ఘర్షణలు హింసాత్మకంగా మారాయి. వేలాది మంది నిరసనకారులు ప్రాణాలు కోల్పోగా.. అనేక మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో చాలామందికి మరణశిక్ష విధించారని, వారికి శిక్ష అమలు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే ట్రంప్ స్పందిస్తూ.. నిరసకారులను అణచివేస్తే తాము రంగంలోకి దిగాల్సి వస్తుందని పలుమార్లు హెచ్చరించారు. ఈ హెచ్చరికలతో టెహ్రాన్ మరణశిక్షలపై తమ నిర్ణయాన్ని మార్చుకున్నట్లు అమెరికా చెప్పింది. అటు ఇరాన్ మంత్రి కూడా ఉరిశిక్ష అమలుచేసే ప్రణాళికేదీ లేదని వెల్లడించారు.

## ట్రంప్ హెచ్చరికలతో 800 మంది ఉరితీత నిలిపివేసిన ఇరాన్

**వాషింగ్టన్, జనవరి 16:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక పశ్చిమాసియాలో పెను మార్పుకు కారణమైంది. ఇరాన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తిన 800 మంది నిరసనకారులకు అమలు చేయాల్సిన మరణశిక్షలను ఆ దేశ ప్రభుత్వం చివరి నిమిషంలో నిలిపివేసింది. ట్రంప్ ప్రభుత్వం నుంచి వచ్చిన తీవ్ర ఒత్తిడి, సైనిక చర్యకు సైతం వెనకాడబోమన్న సంకేతాలే ఇరాన్ వెనక్కి తగ్గడానికి ప్రధాన కారణమని వైట్‌హౌస్ వర్గాలు స్పష్టం చేశాయి. గతేడాది డిసెంబర్ నుంచి ఇరాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని తాకడంతో ప్రజలు పెద్ద ఎత్తున వీధుల్లోకి వచ్చి నిరసనలు చేపట్టారు. ఈ ఉద్యమాలను అణచివేయడానికి ఇరాన్ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. వేలాది మందిని జైళ్లలో బంధించడమే కాకుండా, విడతల వారీగా వందలాది మందికి ఉరిశిక్షలు అమలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. అయితే, ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్ నిరంకుశంగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని గత వారమే హెచ్చరించారు. వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ మాట్లాడుతూ ట్రంప్ హెచ్చరికల వల్లే బుధవారం జరగాల్సిన ఉరిశిక్షలు ఆగిపోయాయని పేర్కొన్నారు. ఇరాన్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం కంటే మానవ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా అమెరికా ఈ చర్యలకు దిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇరాన్ ఈ ఉరిశిక్షలపై అధికారికంగా స్పందించనప్పటికీ, అంతర్జాతీయ సమాజం నుంచి వస్తున్న ఒత్తిడిని తట్టుకోలేకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో కూడా ట్రంప్ హయాంలో ఇరాన్‌పై కఠిన ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరోసారి ఆయన అధికారం చేపట్టిన తర్వాత ఇరాన్ పట్ల తన దూకుడు వైఖరిని ప్రదర్శిస్తున్నారు. ఈ పరిణామం ఇరాన్‌లోని నిరసనకారులకు కొత్త ఆశలు చిగురింపజేయగా, పశ్చిమాసియాలో అమెరికా పట్టు ఎంత బలంగా ఉందో మరోసారి చాటిచెప్పింది.

# ఓటు చోరీ ముమ్మాటికీ దేశద్రోహ చర్యే

### బిఎంసి ఓట్ల లెక్కింపు వేళ

### రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, జనవరి 16:** మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ఫలితాలు శుక్రవారంనాడు వెలువడుతున్నాయి. దీనిపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తొలిసారి స్పందించారు. మరోసారి ఎన్నికల సంఘం (ఈసీ) తీరుపై ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. పౌరులను తప్పుదారి పట్టిస్తూ ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరు కారణంగానే మన ప్రజాస్వామ్యంపై నమ్మకం సన్నగిల్లిందని రాహుల్ ఆరోపించారు. ఓటు చోరీ దేశద్రోహ చర్య అని సామాజిక మాధ్యమంలో రాహుల్ పేర్కొన్నారు. మరోవైపు, మహారాష్ట్రవ్యాప్తంగా కౌంటింగ్ ఉత్కంఠంగా సాగుతోంది. ప్రధాన పార్టీలన్నీ ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బిఎంసి) ఎన్నికల ఓట్ల లెక్కింపులో బీజేపీశివసేనతో కూడిన మహాయూతి కూటమి అధిక్యాన్ని కొనసాగిస్తోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం మహాయుతి కూటమి 52 వార్డుల్లో ముందంజలో ఉంది. పోస్టల్ బ్యాలెట్లలో బీజేపీ 35 స్థానాల్లో, శివసేన 17 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి. ఠాక్రేల సారథ్యంలోని శివసేన (యూబీటీ) 22, రాజ్‌థాకరేకు చెందిన ఎంఎన్ఎస్ 8 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి. కాంగ్రెస్ 4 స్థానాల్లో లీడింగ్‌లో ఉంది. బీఎంసీ ఎన్నికల్లో 52.94 శాతం పోలింగ్ నమోదైనట్టు రాష్ట్ర ఎన్నికల కమిషన్ శుక్రవారంనాడు వెల్లడించింది. ఎనిమిదేళ్ల తర్వాత బీఎంసీ ఎన్నికలు జరుగుతున్నాయి. దీనికి ముందుకు 2017లో ఎన్నికలు జరగగా, మేయర్‌గా ఎన్నికైన కిషోర్ పెడ్నేకర్ పదవీకాలం 2022లో ముగిసింది. తాజా ఫలితాలతో ముంబై నగరానికి నాలుగేళ్ల తర్వాత కొత్త మేయర్ రానుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో స్పీకర్ పాత్ర కీలకం

### కామన్‌వెల్త్ స్పీకర్ల సదస్సులో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జనవరి 16:** పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో స్పీకర్ పాత్ర ప్రత్యేకమైనది. వారు తక్కువ మాట్లాడినా అందరికీ సమాన అవకాశం కల్పించాలని ప్రధానమంత్రి నరేంద మ్రోడీ సూచించారు. గురువారం ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్ సెంట్రల్ హాల్‌లో 28వ కామన్‌వెల్త్ స్పీకర్లు, ప్రిసైడింగ్ అధికారుల సదస్సు(సిఎస్‌పిఓసి)ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ సదస్సుకు 42 కామన్‌వెల్త్ దేశాల నుంచి 61 మంది స్పీకర్లు, ప్రిసైడింగ్ అధికారులు, పార్లమెంట్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో ప్రధాని మోడీ మాట్లాడుతూ... ప్రజాస్వామిక విధానాల వల్లే భారత్ వికాస పథంలో దూసుకుపోతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ప్రజా కేంద్రక విధానాలతో తమ ప్రభుత్వం పని చేస్తున్నందు వల్లే ఈ సత్ఫలితాలు వస్తున్నాయని ఆయన తెలిపారు.

భారత్ స్వతంత్రంగా ఎదుగుతుంటే చూసి ఓర్వలేక, కొందరు సందేహాలను వ్యక్తం చేస్తున్నారని ప్రధాని మండిపడ్డారు. వైవిధ్యం కలిగిన భారత్‌లో ప్రజాస్వామ్యం ఎలా విజయవంతమైందనే డౌట్స్ కొందరికి వస్తున్నాయన్నారు. దేశంలోని వైవిధ్యాన్నే బలంగా మార్చుకొని, ప్రపంచంలో అత్యంత వేగంగా వికసిస్తున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని ఆయన తెలిపారు. భారతదేశ వైవిధ్యాన్ని.. ప్రజాస్వామ్యం బలంగా మార్చిందని, స్వాతంత్ర్యానంతరం భారత్‌లో డెమోక్రసీ బతకదనే అనుమానాలను తిప్పికొట్టిందని గుర్తుచేశారు.

భారతదేశంలో డెమాక్రసీ అంటే లాస్ట్ మైల్ డెలివరీ అని పేర్కొంటూ ప్రధాని.. ప్రజాస్వామ్య వ్యవస్థలు స్థిరత్వం, వేగం, ఉన్నతస్థాయిని అందిస్తాయని వివరించారు. 2024 భారత ఎన్నికలు మానవ చరిత్రలో అతిపెద్ద ప్రజాస్వామ్య కసరత్తుగా ప్రధాని తెలిపారు. 98 కోట్ల ఓటర్లు, 8 వేల మంది అభ్యర్థులు, 700 పార్టీలతో ఈ సార్వత్రిక ఎన్నికలు జరిగాయని చెప్పారు. ఈ సారి ఎన్నికల్లో గ్రాస్ రూట్ స్థాయిలో మహిళా ప్రతినిధులు అత్యధిక స్థాయిలో పాల్గొన్నారని ప్రధాని వెల్లడించారు. భారతదేశం ప్రపంచంలో అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశం కామన్‌వెల్త్ దేశాల మధ్య సహకారాన్ని పెంచి, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తుందని ప్రధాని హామీ ఇచ్చారు. ఈ సదస్సుకు పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు.

# రాఫెల్ యుద్ధ విమానాలకు డస్సాల్ట్ టెక్నాలజీ అప్‌గ్రేడేషన్

**న్యూఢిల్లీ, జనవరి 16:** ఫ్రాన్స్‌కు చెందిన డసాల్ట్ కంపెనీ నుంచి రఫేల్ యుద్ధ విమానాలను భారత్ కొనుగోలు చేస్తున్న విషయం తెలిసిందే. కొత్తగా ఖరీదు చేయబోయే 114 రఫేల్ యుద్ధ విమానాల విషయంలో భారత ప్రభుత్వం ఆ కంపెనీకి కొన్ని షరతులు పెట్టినట్లు తెలుస్తోంది. కచ్చితంగా ఆ షరతుల్ని అమలు చేయాలని కంపెనీకి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ జరగాలన్న నియమాన్ని పెట్టినట్లు తెలుస్తోంది. భారతీయ ఆయుధాలు, మిస్సైళ్లు, మందుగుండు సామాగ్రిని 114 యుద్ధ విమానాలకు జోడించాలని భారత ప్రభుత్వం డసాల్ట్ కంపెనీని ఆదేశాలు ఇచ్చింది. దీనిలో భాగంగా సెక్యూర్టీ ఉన్న డేటా లింకులను ఆ కంపెనీ అందివ్వాల్సి ఉంటుంది. భారతీయ రేడార్లు, సెన్సార్లతో డిజిటల్ ఇంటిగ్రేషన్ అయ్యే రీతిలో కొత్త రఫేల్ విమానాలను తయారు చేయాలని ప్రభుత్వం తన షరతుల్లో పేర్కొన్నది. భారత్ విధించిన షరతుల వల్ల డసాల్ట్ కంపెనీ తన యుద్ధ విమానాల ఆన్‌బోర్డు కంప్యూటి సిస్టమ్ కోసం సాఫ్ట్‌వేర్‌ను మార్చుకోవాల్సి ఉంటుంది. టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్‌కు సహకరించాలని కూడా ఆ షరతుల్లో ఉన్నది. ఇంజిన్ తయారీ సంస్థ సఫ్రాన్,యేవిషన్ థేల్స్ దీనిలో భాగం కానున్నాయి. 2015లో 36 రఫేల్ విమానాలను ఐఏఎఫ్ కొనుగోలు చేసింది. అవియానిక్స్, వెపన్స్,మిస్సైల్ కోసం రఫేల్‌ను అప్‌గ్రేడ్ చేశారు. ప్రస్తుతం ఎఫ్3ఆర్ వర్షన్‌ను



వాడుతున్నారు. ఫ్రెంచ్ ఎయిర్‌ఫోర్స్ దీన్ని వినియోగిస్తున్నది. తాజాగా ఎఫ్4 వర్షన్‌ను డసాల్ట్ ఏవియేషన్ కంపెనీ రిలీజ్ చేసింది. అయితే ఎఫ్4, ఎఫ్5 వర్షన్‌ను మిక్స్ చేసి కొత్త రఫేల్‌ను తయారు చేయాలని ఇండియా కోరుతున్నది. 114 రఫేల్స్ కోసం రక్షణ శాఖ సుమారు 8 బిలియన్ల డాలర్ల ఒప్పందం కుదుర్చుకోనున్నది. భారతీయ వాయు శక్తిని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ అడుగు వేస్తున్నారు. మేకిన్ ఇండియా స్కీమ్‌లో కొత్త జెట్లను తయారు చేయనున్నారు. రిలయన్స్‌తో కలిపి డసాల్ట్ కంపెనీ కొత్త వెంచర్ ప్రారంభించింది. ప్రస్తుతం భారత్ వద్ద 36 రఫేల్ యుద్ధ విమానాలు ఉన్నాయి. ఇలాంటి వేరియంట్‌కు చెందిన మరో 26 కొత్త విమానాలకు నేవీ ఆర్డర్ ఇచ్చింది. అంబాలా ఎయిర్ బేస్‌లో రఫేల్ మెయింటెనెన్స్, రిపేర్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఫ్రెంచ్ ఇంజిన్ కంపెనీ సఫ్రాన్ ఇంజన్ల తయారీ కోసం ఎంఆర్వో కేంద్రాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నట్లు గతేడాది పేర్కొన్నది. భారత్‌లో వైమానిక దళంలో యుద్ధ విమానాల సంఖ్యను పెంచాల్సి అవసరం చాలా ఉన్నది. ప్రస్తుతం స్క్వాడ్రన్ల సంఖ్య 29కు చేరుకున్నది

# జస్టిస్ వర్మకు సుప్రీంలో చుక్కెదురు!

**న్యూఢిల్లీ, జనవరి 16:** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన పిటీషన్‌ను ఇవాళ అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది.



జడ్జీస్ యాక్టు ప్రకారం జస్టిస్ యశ్వంత్‌పై అభిశంసన చేయాలని ముగ్గురు సభ్యుల కమిటీ ఏర్పాటు కోసం లోక్‌సభ స్పీకర్ ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే స్పీకర్ నిర్ణయాన్ని కొట్టివేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో జస్టిస్ యశ్వంత్ పిటీషన్ దాఖలు చేశారు. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీష్ చంద్ర శర్మతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌పై వాదనలు చేపట్టింది. అయితే జనవరి 8వ తేదీన తమ తీర్పును కోర్టు రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది మార్చి 14వ తేదీన జస్టిస్ వర్మ ఇంట్లో అగ్నిప్రమాదం జరగ్గా ఆ మంటల్ని ఆర్పేందుకు వచ్చిన అగ్నిమాపక సిబ్బంది భారీ మొత్తంలో కాలిన నగదును స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఆయన అవినీతికి పాల్పడి అక్రమంగా ఆర్జించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలను జస్టిస్ వర్మ ఖండించారు. ఆ ఘటన తర్వాత ఢిల్లీ హైకోర్టు నుంచి ఆయన్ను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు. తదుపరి చర్యలు తీసుకునేవరకు న్యాయమూర్తి బాధ్యతలు చేపట్టవద్దు అని ఆదేశించారు. మాజీ సీజేఐ సంజీవ్ ఖన్నా ఈ కేసులో ఇన్‌హౌజ్ దర్యాప్తునకు ఆదేశించారు.

# నా కొడుక్కి కారుణ్య మరణం ప్రసాదించండి!

### ఢిల్లీకి చెందిన మాతృమూర్తి సుప్రీంకు విన్నపం





**న్యూఢిల్లీ, జనవరి 16:** పదమూడేళ్లుగా అటు బతకలేక, ఇటు ప్రాణంపోక మంచానికే పరిమితమైన తన కొడుకును కారుణ్య మరణానికి అనుమతించాలని కోరుతూ ఢిల్లీకి చెందిన హరీశ్ రాణా తల్లిదండ్రులు చేసిన అభ్యర్థనపై నేడు (గురువారం) సుప్రీంకోర్టు తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ తీర్పు 2018లో నిష్క్రియ కారుణ్య మరణం జీవనాధార చికిత్సను తొలగించడం చట్టబద్ధమైన తర్వాత దేశంలోనే అత్యంత కీలకమైన మైలురాయి కానుంది. 2013 ఆగస్టు 20న చండీగఢ్ యూనివర్సిటీలో సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్న హరీశ్ రాణా తన పీజీ హాస్టల్ నాలుగో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో మెదడుకు తీవ్ర గాయమై 100 శాతం అశక్తుడిగా మారాడు. అప్పటి నుంచి హరీశ్ కళ్లు తెరవలేదు, అవయవాలు కదపలేదు. కేవలం ట్యూబ్‌ల ద్వారా శ్వాస పీలుస్తూ, ఆహారం తీసుకుంటూ జీవచ్ఛవంలా పడి ఉన్నాడు. కొడుకు చికిత్స కోసం ఆ తల్లిదండ్రులు తమ ఇల్లు అమ్ముకుని ఆర్థికంగా చితికిపోయారు. హరీశ్‌ను ఇలాంటి నరకప్రాయమైన స్థితి నుంచి విముక్తుడిని చేయాలని అతడి తల్లిదండ్రులు 2024లో మొదట ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, హరీశ్ వెంటిలేటర్ మీద లేడనే కారణంతో అప్పట్లో కోర్టు అనుమతి నిరాకరించింది. ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించగా తాజాగా పరిస్థితిని సమీక్షించిన న్యాయస్థానం ఇద్దరు సభ్యుల మెడికల్ బోర్డును ఏర్పాటు చేసింది. హరీశ్ కోలుకునే అవకాశం లేదని, అతడి పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని బోర్డు నివేదిక ఇచ్చింది. జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం హరీశ్ తల్లిదండ్రులతో స్వయంగా మాట్లాడింది. "ఈ బాలుడిని ఇలాంటి స్థితిలో ఉంచలేం" అని కోర్టు వ్యాఖ్యానించడం ప్రాధాన్యం సంతరించుకుంది. లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌ను తొలగించి, హరీష్‌కు గౌరవప్రదంగా కన్నుమూసే హక్కును కల్పిస్తుందా లేదా అన్నది ఇప్పుడు యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. అరుణా షాన్‌బాగ్ కేసులో 2011లో సుప్రీంకోర్టు మొదటిసారి కారుణ్య మరణంపై చర్చ ప్రారంభించింది. 2018లో గౌరవప్రదంగా మరణించడం కూడా జీవించే హక్కులో భాగమే అని తీర్పునిస్తూ పాసివ్ యూథనేసియాను చట్టబద్ధం చేసింది.

# సంక్షిప్తంగా..

## ఆ అబద్ధాలు ఆపితేనే పాక్‌కు మంచిది: భారత్




**ఇస్లామాబాద్, జనవరి 16:** అంతర్జాతీయ వేదిక మీద భారత్‌పై నిందలు వేయాలని ప్రయత్నించిన పాకిస్థాన్‌కు మళ్లీ భంగపాటు తప్పలేదు. ఐక్యరాజ్య సమితి సమావేశంలో జమ్మూకాశ్మీర్ అంశాన్ని ప్రస్తావించిన దాయాది దేశానికి భారత్ గట్టిగా బుద్ధి చెప్పింది. ఐరాస సమావేశంలో పాకిస్థాన్ శాశ్వత రాయబారి అసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ జమ్మూకాశ్మీర్ అంశాన్ని లేవనెత్తగా.. అతడి ఆరోపణలను భారత శాశ్వత మిషన్ కౌన్సిలర్ ఎల్డోస్ మాథ్యూ పున్నూస్ ఖండించారు. తన అసత్య వాదనలు, విభజన అజెండాతో పాక్ అంతర్జాతీయ వేదికలను దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. జమ్మూ కాశ్మీర్ భారత్‌లో విడదీయరాని భాగంగా ఉందని, ఎప్పటికీ ఉంటుందని పేర్కొన్నారు. ఆ ప్రాంత ప్రజలు భారత ప్రజాస్వామ్యానికి అనుగుణంగా వారి ప్రాథమిక హక్కులను వినియోగించుకుంటున్నారని తెలిపారు.

## ఇరాన్ చెరలో భారత్ నావికులు



**టెహ్రాన్, జనవరి 16:** భారత్‌కు చెందిన 16 మంది నావికులు గత నెల ఇరాన్‌లో చిక్కుకున్న విషయం తెలిసిందే. వీరిని అక్కడి భద్రతా సిబ్బంది అరెస్టు చేసినట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో బాధిత కుటుంబీకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నావికులను సురక్షితంగా వెనక్కి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఈ అంశానికి సంబంధించి ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. యుఎఇలోని దిబ్బా పోర్టు సమీపంలో అంతర్జాతీయ జలాల్లో వెళ్తున్న వాలియంట్ రోర్ అనే నౌకను ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ గతేడాది డిసెంబరు 8న వెంబడించారు. ఆ నౌకలో 6 వేల మెట్రిక్ టన్నుల ఇంధనం స్మగ్లింగ్ చేస్తోందని ఆరోపిస్తూ.. అందులో ఉన్న సిబ్బందిని నిర్బంధించారు. ఆ సమయంలో నౌకలో 18 మంది నావికులు ఉండగా వారిలో 16 మంది భారతీయులున్నట్లు సమాచారం.

## మాజీసిఎం రబ్రీదేవి పిటిషన్‌పై సిబిఐకి హైకోర్టు నోటీసులు



**న్యూఢిల్లీ, జనవరి 16:** ఐఆర్సీటీసీ స్కామ్ కేసులో లాలూ ప్రసాద్ యాదవ్ భార్య రబ్రీదేవీ వేసిన పిటీషన్ అంశంలో ఢిల్లీ హైకోర్టు ఇవాళ కీలక ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసులో వివరణ ఇవ్వాలని జస్టిస్ స్వర్ణ కాంత శర్మ సీబీఐకి నోటీసులు జారీ చేశారు. అయితే ఈ కేసును మళ్లీ జనవరి 19వ తేదీన విచారించనున్నారు. ఐఆర్సీటీసీ స్కామ్ కేసులో లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వి యాదవ్ కూడా ఇదే తరహా పిటీషన్లు దాఖలు చేశారు. 2204 నుంచి 2009 నుంచి లాలూ ప్రసాద్ యాదవ్ కేంద్ర రైల్వే శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఐఆర్సీటీసీ కుంభకోణం జరిగింది. అక్రమ రీతిలో రాంచీ, పూరి రైల్వే హోటళ్లను కేటాయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో 2025 అక్టోబర్ 13వ తేదీన లాలూ, రబ్రీదేవీ, తేజస్వి యాదవ్‌తో పాటు 11 మందిపై అభియోగాలు నమోదు చేశారు.

## భారతీయ ఔషధాలవైపే మొగ్గు చూపుతున్న అఫ్ఘానీయులు

**కాబూల్, జనవరి 16:** ఆఫ్ఘనిస్థాన్ ఔషధ మార్కెట్‌లో దశాబ్దాలుగా కొనసాగుతున్న పాకిస్థాన్ ఆధిపత్యానికి తెరపడుతోంది. గతంలో ఆఫ్ఘన్ మార్కెట్‌లో 70 శాతం వాటా కలిగిన పాక్ మందుల స్థానాన్ని ఇప్పుడు భారతీయ ఔషధాలు వేగంగా భర్తీ చేస్తున్నాయి. తాలిబన్ ప్రభుత్వానికి, పాకిస్థాన్‌కు మధ్య సరిహద్దు వివాదాలు ముదరడం అదే సమయంలో భారత మందులు నాణ్యతతో పాటు చౌకగా లభిస్తుండటంతో ఆఫ్ఘన్ ప్రజలు భారత్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఒకప్పుడు పాకిస్థాన్ లేదా టర్కీ నుంచి వచ్చే పారాసిటమాల్ వంటి సాధారణ మాత్రల కోసం 40 ఆఫ్ఘనీలు ఖర్చు చేయాల్సి వచ్చేదని, ఇప్పుడు అవే మందులు భారత కంపెనీల నుంచి కేవలం 10 ఆఫ్ఘనీలకే అందుబాటులోకి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. కేవలం ధర మాత్రమే కాకుండా, భారతీయ మందులు త్వరగా పనిచేస్తున్నాయనే నమ్మకం స్థానిక ప్రజల్లో పెరగడం పాకిస్థాన్‌కు పెద్ద దెబ్బగా మారింది.

# ఏప్రిల్ 19న మోడల్ స్కూల్ ఎంట్రన్స్ టెస్ట్

**ఉదయం 6వ తరగతిలో ప్రవేశాలకు పరీక్ష**

**మధ్యాహ్నం 7 నుంచి 10 వరకు మిగిలిపోయిన సీట్లకు ఎగ్జామ్**

**నేడు నోటిఫికేషన్.. 28 నుంచి దరఖాస్తుల స్వీకరణ**

**పాఠశాల విద్యా డైరెక్టర్ నవీన్ నికోలస్**

**హైదరాబాద్, ప్రభాతవార్త, జనవరి 16:** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న మోడల్ స్కూల్స్‌లో 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే అడ్మిషన్ టెస్ట్‌ను ఏప్రిల్ 19న నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను నేడు(శనివారం) విడుదల చేయనున్నారు. పాఠశాల విద్య డైరెక్టర్ డాక్టర్ ఈ నవీన్ నికోలస్ మోడల్ స్కూల్ అడ్మిషన్ టెస్ట్ షెడ్యూల్‌ను శుక్రవారం విడుదల చేశారు. మోడల్ స్కూల్స్‌లో 6వ తరగతిలో ప్రవేశాలతోపాటు, 7 నుంచి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీల్లో సీట్లను భర్తీ చేయడం కోసం నిర్వహించే అడ్మిషన్ టెస్ట్‌ను ఏప్రిల్ 19న నిర్వహించనున్నారు. అడ్మిషన్ టెస్ట్ నోటిఫికేషన్‌ను నేడు విడుదలచేయనున్నారు. విద్యార్థులు ఈ నెల 28 నుంచి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఫిబ్రవరి 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ హాల్ టికెట్లను ఏప్రిల్ 9 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. 6వ తరగతిలో ప్రవేశం కోసం ఏప్రిల్ 19న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షను నిర్వహిస్తారు. 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడానికి అదే రోజు(ఏప్రిల్ 19) మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అడ్మిషన్ టెస్ట్‌ను నిర్వహిస్తారు. అన్ని మోడల్ స్కూల్స్‌లో ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు. జనరల్ విద్యార్థులకు పరీక్ష ఫీజు రుసుం రూ. 200 కాగా, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, దివ్యాంగులు, ఈడబ్ల్యుఎస్ విద్యార్థులకు రూ. 125గా నిర్ణయించారు. మోడల్ స్కూల్స్‌లో అడ్మిషన్లు కావాలనుకునే వారు ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని పాఠశాల విద్య డైరెక్టర్ సూచించారు.



## కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డికి నివాళులు అర్పించిన సిఎం రేవంత్, మంత్రులు

**బేగంపేట జనవరి 16,ప్రభాతవార్త:** మాజీ కేంద్రమంత్రి దివంగత ఎస్.జైపాల్‌రెడ్డి 84వ జయంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని స్ఫూర్తిస్థల్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించారు. సీఎంతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు,ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్‌రెడ్డి, ఎంపీలు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, జైపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి సేవలను వారు గుర్తు తెచ్చుకుని కొనియాడారు.

# పిఆర్‌సి, డిఎలకు రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

**ప్రభుత్వానికి టిఆర్‌టిఎఫ్ విజ్ఞప్తి**

**హైదరాబాద్, ప్రభాతవార్త, జనవరి 16:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కరవు భత్యం(డిఏ)ను పెంచిన నేపథ్యంలో ఇందుకు సంబంధించి పిఆర్‌సి, డిఏలకు రానున్న 2026-27 ఆర్థిక సంవత్సరం వార్షిక బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్(టిఆర్‌టిఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేశ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిచ్చి, తగిన నిధులు కేటాయించాలని టిఆర్‌టిఎఫ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖా మంత్రి భట్టి విక్రమార్క మల్లుని కోరింది. జులై 2023 నుండి పెండింగ్‌లో ఉన్న నూతన వేతన సవరణ కమిషన్(పిఆర్‌సి) నివేదికను వెంటనే తెప్పించుకొని, అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న 4 డిఏ వాయిదాలను బకాయిలతో సహా వెంటనే విడుదల చేయాలన్నారు. సిపిఎస్ ఉద్యోగుల డిఏ బకాయిలను చెల్లించడంతో పాటు.. 2005 నుండి జిల్లా పరిషత్ జనరల్ ప్రావిడెంట్ ఫండ్‌కి సంబంధించి పేరుకుపోయిన వడ్డీ మొత్తాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలోనే పూర్తిస్థాయిలో చెల్లించి సమస్యను పరిష్కరించాలని కోరారు. రిటైరైన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు చెల్లించాల్సిన గ్రాట్యుటీ, కమ్యుటేషన్ ఇతర పెన్షనరీ బెనిఫిట్స్ అందకపోవడంతో వారు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని ఉపముఖ్యమంత్రిని కోరుతున్నట్టు టిఆర్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి ప్రకటనలో తెలిపారు.

# మాజీ మంత్రి జోగు రామన్న ముందస్తు హౌస్ అరెస్ట్

**పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**నేరడిగొండ, జనవరి 16, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని పిలుపునిచ్చిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్నను పోలీసులు అర్ధరాత్రి ముందస్తు హౌస్ అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌లోని జోగు రామన్న నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య రాజకీయ పరిణామాలపై చర్చ జరిగింది. అనంతరం అనిల్ జాదవ్ మాట్లాడుతూ, రైతుల పక్షాన పోరాటం చేస్తున్న ప్రధాన ప్రతిపక్ష నాయకులను అడ్డుకునేందుకు పోలీసులు అక్రమ హౌస్ అరెస్టులకు పాల్పడటం సరికాదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే జోగు రామన్నను అర్ధరాత్రి హౌస్ అరెస్ట్ చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రశ్నించే నాయకుల గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని, ఇటువంటి చర్యలను ప్రజలు గమనిస్తున్నారని అనిల్ జాదవ్ తెలిపారు. రైతు సమస్యలపై పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.

# పల్లె నుంచి మళ్లీ నగరానికి

**ప్రజల తిరుగుప్రయాణంలో ఇబ్బందులు రాకుండా పోలీసుల ఏర్పాట్లు**

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** సంక్రాంతి పండగకు తెలంగాణ నుంచి ఎపిలోని సొంత ఊళ్లకు వెళ్లిన వారు తిరుగు ప్రయాణంలో ఇబ్బందులు పడకుండా వుండేందుకు పోలీసులు ముందస్తు ఏర్పాట్లు చేబట్టారు. ఎపి నుంచి తెలంగాణకు వచ్చే వారు పంతంగి టోల్‌గేట్ నుంచి ట్రాఫిక్ సమస్యలను చవిచూస్తుంటారు. ఇది ప్రతీయేటా జరిగేదే. దీని తరువాత పంతంగి టోల్‌గేట్ నుంచి హైదరాబాద్ వరకు చేరుకునే దాకా అనేకచోట్ల ట్రాఫిక్ జాంలను చవిచూడాల్సి వుంటుంది. ఈసారి ఎపి నుంచి తెలంగాణకు తిరుగు ప్రయాణం సాగించే వారు ఆదివారం మధ్యాహ్నం నుంచి రా వడం మొదలు పెట్టే వీలుంది. అప్పటి నుంచి ట్రాఫిక్ ఇక్కట్లు తప్పకపోవచ్చని పోలీసులు అంచనా వేశారు. ఈ క్రమంలో ఎపిలోని బస్ స్టేషన్లతో పాటు రైల్వే స్టేషన్లు ఆదివారం మధ్యాహ్నం నుంచి క్రిక్కిరిసి పోయే వీలుంది. దీంతో పాటు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు కూడా భారీగా హైదరాబాదకు రానున్నాయి. ఇదే సమయంలో చాలా మంది సొంత వాహనాలలో వూళ్లకు బయలు దేరిన వారు తిరిగి రానున్నారు. హైదరాబాద్, విజయవా డ జాతీయ రహదారిని వెడల్పు చేస్తుండడంతో చాలాచోట్ల పనులు సాగుతున్నాయి. దీంతో పాటు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రహదారి పలు చోట్ల దెబ్బతినడంతో మరమ్మత్తులు సాగుతున్నాయి. దీని కారణంగా వాహనదారులు వేగంగా వెళ్లలేక పోతున్నారు. బస్సులు సైతం మెల్లిగానే వెళుతున్నాయి. ఈ కారణంగా విజయవాడ జాతీయ రహదారిపై అనేకచోట్ల ట్రాఫిక్ జాం ఏర్పడే వీలుందని పోలీసులు అంచనా వేయసాగారు. హైద రాబాద్ నుంచి ఎపికి వెళ్లిన వారు ఈ క్రమంలోనే ట్రాఫిక్ జాంలలో ఇరుక్కున్నారు.


**ప్రత్యామ్నాయ మార్గాలు చూపుతున్న పోలీసులు**

ఇదిలావుండగా ఎపి నుంచి హైదరాబాద్ వచ్చే వారు మొదటి ప్రాధాన్యంగా గుంటూరు, మిర్యాలగూడ. హాలియా, చింపల్లి, మాల్ మీదుగా రావా లని పోలీసులు కోరుతున్నారు. దీంతో పాటు మాచర్ల, నాగార్జునసాగర్, పెద్దఐర, చిం తపల్లి, మాల్ మీదుగా మరో మార్గంలో రావచ్చని పోలీసులు కోరుతున్నారు. నల్లగొండ, మర్రిగూడ బైపాస్, మునుగోడు, చౌటుప్పల్ మీదుగా కూడా రావచ్చని పోలీసులు కోరుతున్నారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వచ్చే వారు కోదాడ హుజూర్‌నగర్, మిర్యాలగూడ, హాలియా, చింతపల్లి, మాల్ మీదుగా రావాలని పోలీసులు కోరుతున్నారు. ఈ మా ర్గంలో ట్రాఫిక్ జాం ఏర్పడితే చిట్యాల, భువనగి మీదుగా వాహనాలను మళ్లించాలని పోలీసులు నిర్ణయించారు. సంక్రాంతి పండగకు హైదరాబాద్ నుంచి ఎపిలోని సొంత ఊళ్లకు ఐదు లక్షల వరకు వాహనాలు వెళ్లాయని పోలీసులు భావిస్తున్నారు. తిరుగు ప్రయాణంలో ఆదివారం నుంచి సోమ వారం రాత్రి వరకు అంతే సంఖ్యలో వాహనాలు వస్తాయని వారు భావిస్తున్నారు. ఈ వాహనాలలో 90 శాతం వాహనాలు జాతీయ రహదారి మీ దుగానే వచ్చే వీలుందని పోలీసులు భావిస్తున్నారు. ఇక చౌటుప్పల్‌లో ప్రతీ ఆదివారం వారంతరపు సంత జరుగుతుండడంతో వాహనాల రద్దీ ఎక్కు వగా వుందని, దీనికి బదులుగా స మీపంలోని పోలీసుల సూచనలు తీసుకుని వేరే మార్గాలలో వెళ్లాలని వారు తెలిపారు.

# ఇంటి వద్దకే మేడారం బంగారం

**- ప్రసాదం బుక్ చేసుకుంటే ఇంటికి తెచ్చివ్వనున్న టిజిఎస్ ఆర్‌టిసి**

**- బుకింగ్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆర్‌టిసి ఎండి నాగిరెడ్డి**



**హైదరాబాద్, ప్రభాతవార్త, జనవరి 16:** తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద గిరిజన పండుగ మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర. ఈ జాతరకు సంబంధించిన బంగారం ప్రసాదంను టిజిఎస్ ఆర్‌టిసి భక్తులకు ఇంటికే తెచ్చి ఇచ్చేలా ఏర్పాట్లు చేయనుంది. మేడారం జాతరకు వెళ్లలేని భక్తుల కోసం ఈ వినూత్న పథకాన్ని ఆర్‌టిసి ప్రారంభించింది. గతంలోనూ ఇటువంటి ప్రయత్నం చేసిన ఆర్‌టిసి ఇందుకు సంబంధించి ప్రసాదంను ఎలా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలో తెలిపే పోస్టర్‌ను ఆర్‌టిసి ఎండి వై నాగిరెడ్డి శుక్రవారం విడుదల చేశారు. మేడారం బంగారం ప్రసాదం బుకింగ్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వెంకన్న, సి.టి.ఎం (మార్కెటింగ్ అండ్ కమర్షియల్) శ్రీధర్, ఏటిఎం రాజన్‌తో కలిసి ఆర్‌టిసి వైస్‌చైర్మన్, ఎండి వై నాగిరెడ్డి ఆవిష్కరించారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరైన సమ్మక్క సారలమ్మ జాతర ఈ నెల 28 నుండి 31వ తేదీ వరకు జరుగనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అమ్మవార్లకు బంగారం సమర్పించాలనకునే భక్తుల కోసం టిజిఎస్ ఆర్‌టిసి ప్రత్యేక సేవల్ని ఏర్పాటు చేసింది. ములుగు (వరంగల్) జిల్లాలోని మేడారంలో సమ్మక్కసారలమ్మ దేవతలను పూజించడానికి తండోపతండాలుగా వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చి అమ్మవార్లను దర్శించుకుని బంగారం సమర్పించుకుంటారు. వివిధ కారణాల వల్ల మేడారం వెళ్లలేని భక్తులకు బంగారం ప్రసాదం తమ ఇంటి వద్దకే చేర్చేందుకు ఆర్‌టిసి లాజిస్టిక్ తగు ప్రణాళికలు సిద్ధం చేసింది. దేవాదాయ శాఖ సహకారంతో, మేడారం అమ్మవార్ల బంగారం ప్రసాదం ప్యాకెట్లో దేవతల ఫోటోతో సహా బెల్లం, పసుపు కుంకుమ వస్తువులు అందజేయడం జరుగుతుంది. ఇందకుగానూ, బంగారం ప్రసాదం ప్యాకెట్ పొందాలనుకునే భక్తులు కేవలం రూ.299/ చెల్లించాల్సి ఉంటుంది. భక్తులు ఆర్‌టిసి అధికారిక వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వడం ద్వారా, సమీపంలోని టిజిఎస్ ఆర్‌టిసి లాజిస్టిక్స్ కౌంటర్లలో అమ్మవార్ల బంగారం ప్రసాదాన్ని బుక్ చేసుకోవచ్చని ఎండి ప్రకటించారు. మరింత సమాచారం కోసం టిజిఎస్‌ఆర్‌టిసి కాల్ సెంటర్లు 040-69440069, 040-23450033 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# మరోసారి వాయిదా పడిన ఉన్నత విద్యా మండలి ఇసి మీటింగ్

**9న జరగాల్సి ఉండగా.. 17కి వాయిదా**

**మరోసారి 20కి వాయిదా పడిన మీటింగ్**

**30 అంశాలతో అజెండా రూపకల్పన**

**హైదరాబాద్, ప్రభాతవార్త, జనవరి 16:** తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్(ఈసీ) మీటింగ్‌కి వాయిదాల పర్యం కొనసాగుతోంది. ఏడాదిన్నర అనంతరం ఈ నెల 9న జరగాల్సిన ఈసీ మీటింగ్ అనుకొని కారణాలతో ఈనెల 17కి వాయిదా పడింది. నేడు(శనివారం) జరగాల్సిన సమావేశం కూడా మరోసారి వాయిదా పడింది. ఈ నెల 9న జరగాల్సిన మీటింగ్‌కి ప్రభుత్వం తరపున హాజరు కావల్సిన విద్యా శాఖ కార్యదర్శి హాజరుకాలేకపోతున్నట్టు సమాచారం ఇవ్వడంతో.. ఈ నెల 17కి సమావేశాన్ని వాయిదా వేసుకున్నారు. అయితే ఈ నెల 17న ముఖ్యమంత్రి పాలమూరు యూనివర్సిటీలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటున్నందున.. అదే కార్యక్రమానికి విద్యా శాఖ కార్యదర్శి కూడా హాజరు కావల్సి ఉంది. ఈ నేపథ్యంలో నేడు జరగాల్సిన ఈసీ మీటింగ్‌ను ఈ నెల 20కి వాయిదా వేయాలని సూచించినట్టుగా తెలిసింది. దీంతో ఈ నెల 20న ఉన్నత విద్యా మండలి ఈసీ మీటింగ్ జరిగే అవకాశం ఉంది. ఉన్నత విద్యా మండలి సమావేశంలో 2024 ఆగస్టు చివరి వారంలో జరిగింది. అనంతరం 2024 అక్టోబర్ 17న ఉన్నత విద్యా మండలి చైర్మన్‌గా ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. బాలకిష్టారెడ్డి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఇప్పటి వరకు ఉన్నత విద్యా మండలి ఈసీ మీటింగ్ జరగలేదు. తాను చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి 15 నెలలు పూర్తికావొస్తుంది. ఉన్నత విద్యా మండలి ఈసీ మీటింగ్ జరగక సుమారు ఏడాదిన్నర కావొస్తోంది. ఈ నేపథ్యంలో సాధారణంగా ఈసీలో అనుమతి తీసుకోవల్సిన అంశాలతోపాటు ఆర్థిక అవసరాల కోసం బడ్జెట్ ఆమోదం కూడా తీసుకోవల్సి ఉంటుంది. ఇలా ఏడాదిన్నరలో పలు నిర్ణయాలు తీసుకున్నందున వాటిన్నింటికీ ఈసీలో ఆమోదం తీసుకోవల్సి ఉంటుంది. 20న జరగనున్న ఈసీ మీటింగ్‌లో సుమారు 30కిపైగా అంశాలు ఎజెండాలో చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# రైతన్నల కొంప ముంచిన మిషన్ భగీరథ వ్యర్థపు నీరు

**సేద్యానికి పనికి రాకుండా పోయిన 400 ఎకరాలు**

**రోడ్డు ఎక్కుతామంటున్న రైతులు..**



సదర్మాట్ బ్యారేజీ ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**దిలావర్పూర్, జనవరి 17, ప్రభాతవార్త:** వ్యవసాయం చేసే రైతులకు పంట సాగుకు ప్రధానమైనది నీరు. అయితే ఆ నీరు లేకపోయినా లేదా అధికమైన కష్టాలు తప్పవు. అదే సంఘటన దిలావర్పూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. నీట మునిగి దెబ్బతిన్న తమ భూములను బాగు చేయించాలని గురువారం ఆందోళన చేపట్టారు. మాడెగాం గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ గత ప్రభుత్వం పదేళ్ల కిందట ఏర్పాటు చేసింది. ప్రారంభంలో అంతా బాగానే ఉన్నా తరువాత దాని కష్టాలు రైతులను వేధిస్తున్నాయి. ఆ వాటర్ ప్లాంట్‌లో నీటిని శుద్ధి చేయగా మిగిలిన వ్యర్థపు నీటిని దిలావర్‌పూర్ కొత్తచెరువులోకి వదిలారు. ప్రతిరోజు అధికంగా నీరు రావడం వల్ల ఆ చెరువు పూర్తిస్థాయిలో నిండిపోయింది దానిలో నుంచి వచ్చే నీరు దాని కింద ఉన్నటువంటి బ్రాహ్మణ చెరువు మాల చెరువులోకి వెళ్లి అవి కూడా పూర్తిస్థాయిలో నిండాయి. ఇక్కడే రైతులకు తీవ్ర సమస్య ఏర్పడింది. రసాయనిక నీరు చెరువు కింద ఉన్న పొలాలలో అధికంగా నిలిచి సేద్యానికి పనికిరాకుండా పోవడంతో పాటు తుంగ, కలుపు మొక్కలు మొలచి చేతికి రాకుండా పోయింది. ట్రాక్టర్లు, వరి మిషన్‌లు ఆ పొలాలలో పనిచేయకుండా మారాయి. అంతేకాకుండా కూలీలు సైతం భయపడడంతో గత 5 ఏళ్లుగా పంట పండించడానికి అనుకూలంగా లేకుండా పోయింది. ఈ విషయంపై రైతులు పలుమార్లు తాహాసిల్దార్, వారిపై అధికారులను కలవడం జరిగింది. అయినా సమస్య పరిష్కారం కాలేదు. ఒకటి రెండు ఎకరాలు ఉన్న సన్న కారు రైతులు తీవ్రంగా నష్టపోయారు. తమకు చుక్క నీరు కూడా వదల వద్దని వారు ఆందోళన చేపట్టారు. ఈ సమస్యను పరిష్కారం చేయకపోతే తాము రైతులంతా రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. తాము కేసులకు భయపడమని ఎంతవరకైనా వెళ్తామని పేర్కొన్నారు. ఇందులో రైతులు గాంధారి రాజలింగం, నంద రాకేష్, సప్పల రవి, పుస్తపురం రమేష్, కోడే కిష్టయ్య, గుండి సాయన్న, ఒట్టి ముత్యం కోడె దేవవ్వ, సవిత, మహిళలు రైతులు ఉన్నారు.

# సోషల్ మీడియాలో అభ్యంతకర వ్యాఖ్యలపై నటి అనసూయ ఫిర్యాదు

**42 మందిపై కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు**

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** తనపై అదేపనిగా సోషల్ మీడియాలో వస్తున్న వ్యాఖ్యలు, పోస్టింగులపై టాలీవుడ్ నటి అనసూయ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ వ్యాఖ్యలు, పోస్టింగులు, వ్యక్తిగత దూషణలు, పరువు నష్టం కలిగించే పోస్టులు చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అనసూయ పోలీసులను కోరారు. గత డిసెంబరు నెల 23వ తేదీ నుంచి తనపై ఈ వేధిం పులు మొలయ్యాయని ఆమె తెలి పారు. తనను వేధిస్తున్న వారితో పాటు సోషల్ మీడియా లింకులను ఆమె పోలీసులకు అందించారు. ఒక ఇంటర్వ్యూలో తన అభిప్రాయాలను చెప్పిన తరువాతే ఈ వేధింపులు మొదలయ్యాయని ఆమె వెల్లడించారు. కాగా అనసూయ ఫిర్యాదు మేరకు మొత్తం 42 మందిపై సైబర్ క్రైం పోలీసు లు కేసు నమోదు చేశారు. వీరిలో కొందరు వ్యక్తిగతంగా వేధించిన వారు కాగా మిగతా వారు కంటెంట్ క్రియేటర్లు, సోషల్ మీడియా ఖాతాదారులు వున్నారు.

# 18న పాలేరుకు సిఎం రేవంత్ రెడ్డి

**- రూ. 362 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం - మేడారంలో చారిత్రాత్మక రాష్ట్ర క్యాబినెట్ భేటీ - ఎన్నికలపై ముఖ్యకార్యకర్తలతో సిఎం సమీక్ష**

**ఖమ్మం రూరల్ ప్రభాతవార్త :** ఉమ్మడి ఖమ్మం జిల్లాల పర్యటనలో భాగంగా ఈ నెల 18న ఆదివారం పాలేరు నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. మద్దులపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మొత్తం రూ. 362 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని పేర్కొన్నారు. పాలేరు గడ్డపై అభివృద్ధి పండుగలా కార్యక్రమాలు సాగనున్నాయని చెప్పారు. పాలేరు అభివృద్ధికి భారీ ప్యాకేజీ మద్దులపల్లిలో జేఎన్టీయూ కళాశాలకు శంకుస్థాపన, నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవం జరుగనున్నాయి. అదేవిధంగా మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులను సీఎం ప్రారంభిస్తారు. మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ ప్రారంభం, కూసుమంచిలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం కూడా జరుగుతుంది అని తెలియజేశారు.ఇట్టి పర్యటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొంటారని మంత్రి తెలిపారు. ఇదే వేదికగా రానున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలపై ముఖ్య కార్యకర్తలకు సీఎం దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ వెలుపల తొలిసారి క్యాబినెట్ భేటీ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా మేడారంలోనే రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగబోతోందని పొంగులేటి ప్రకటించారు. "గత ప్రభుత్వంలా ఎన్నికల వేళ బొమ్మలు చూపించడం మా పనికాదు.. ప్రజల్లోనే తిరుగుతూ పనిచేసే ప్రభుత్వమిదే" అని స్పష్టం చేశారు.

# గిరిజన వైద్యుల సామర్థ్యాభివృద్ధికి శ్రీకారం

**- ఐసిఎంఆర్‌తో ఒప్పందం కుదుర్చుకున్న గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ**

**- దేశంలో తొలి జాతీయ గిరిజన ఆరోగ్య పరిశీలనా కేంద్రం ఏర్పాటు**



**హైదరాబాద్, ప్రభాతవార్త, జనవరి 16:** దేశవ్యాప్తంగా గిరిజన వైద్యులను (ట్రైబల్ హీలర్స్) సమాజ ఆరోగ్య వ్యవస్థలో భాగస్వాములుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ శుక్రవారం హైదరాబాద్‌లోని కన్హా శాంతి వనం వేదికగా జాతీయ స్థాయి సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించింది. గిరిజన వైద్యులను అధికారికంగా గుర్తించి, ప్రజారోగ్య వ్యవస్థతో అనుసంధానించే తొలి జాతీయ ప్రయత్నంగా ఈ కార్యక్రమం చరిత్రలో నిలవనుంది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదించిన 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా చివరి మైలు వరకు సమగ్ర, సమాజ ఆధారిత అభివృద్ధిని సాధించడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యమని కేంద్ర మంత్రులు అన్నారు. ప్రారంభ సమావేశానికి కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరాం, సహాయ మంత్రి దుర్గాదాస్ ఉయికే, తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, వైద్య, పరిశోధనా సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి సుమారు 400 మంది గిరిజన సాంప్రదాయ వైద్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కేంద్ర గిరిజన శాఖ మంత్రి జువల్ ఓరాం మాట్లాడుతూ ... తరతరాలుగా వచ్చిన భారతీయ ఆదివాసీ వైద్య సంప్రదాయాలను వలస పాలకులు కూడా నిర్మూలించలేకపోయారన్నారు. ఎయిమ్స్ ఢిల్లీ, ఎయిమ్స్ జోధ్‌పూర్, ఐసిఎంఆర్ భువనేశ్వర్, డబ్ల్యూహెచ్‌వో, ఆయుష్ మంత్రిత్వ శాఖ నిపుణుల సాంకేతిక శిక్షణ గిరిజన వైద్యుల సామర్థ్యాన్ని పెంచుతుందని తెలిపారు. సంప్రదాయ వైద్యంపై ఆధారిత ఉపాధి అవకాశాల కోసం ఎఫ్‌ఎంసిజి, ఔషధ సంస్థలతో భాగస్వామ్యాలు పరిశీలించాలని రాష్ట్రాలకు సూచించారు. కేంద్ర గిరిజన సహాయ మంత్రి దుర్గాదాస్ ఉయికే మాట్లాడుతూ, వికసిత్ భారత్ లక్ష్యంలో షెడ్యూల్డ్ తెగల పాత్ర కీలకమని చెప్పారు. జీవనశైలి వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో సంప్రదాయ జ్ఞానం, ఆధునిక విజ్ఞానం, సాంకేతికత, సంక్షేమ పథకాలను సమన్వయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గిరిజనుల స్థిరమైన జీవన విధానం సమాజానికి అనేక పాఠాలు నేర్పుతుందని తెలిపారు. తెలంగాణ గిరిజన సంక్షేమ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గోండ్లు, కోయలు, చెంచులు, కోలంలు, కొండ రెడ్డీలు సహా 33 గిరిజన తెగలు ఉన్నాయన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామూహిక ఆరోగ్య కేంద్రాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, రాష్ట్ర స్థాయి గిరిజన అవసరాలను జాతీయ స్థాయిలో బలంగా వినిపించాల్సిన అవసరం ఉందన్నారు. రవాణా సదుపాయాల లేమి, సమాచార లోపాలు, భాషా-సాంస్కృతిక భేదాలు, ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థపై నమ్మకం లోపించడం వంటి కారణాలు చివరి గ్రామాల వరకు వైద్య సేవలు చేరడాన్ని ప్రభావితం చేస్తున్నాయని మంత్రి వివరించారు. ఈ పరిస్థితుల్లో విద్య, ఆరోగ్యం రెండూ సమాజ అభివృద్ధికి కీలక అంశాలుగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఇలాంటి సందర్భాల్లో గిరిజన సమాజాల్లో తరతరాలుగా సేవలందిస్తున్న సాంప్రదాయ గిరిజన హీలర్లు ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న ముఖ్యమైన వ్యక్తులని మంత్రి అన్నారు. అనేక ప్రాంతాల్లో వారు మొదటి సంప్రదింపు స్థాయిలో ఆరోగ్య మార్గదర్శకులుగా వ్యవహరిస్తున్నారని, ఈ వాస్తవాన్ని గుర్తించి విధానాలు రూపొందించినప్పుడే ఆరోగ్య కార్యక్రమాలు విజయవంతమవుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి కేంద్రమంత్రులకు సమ్మక్క సరళక్క జాతరలు హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందించారు.ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచినందున ఈ జాతరను కేంద్రప్రభుత్వం జాతీయ జాతరగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

# దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఆరు కొత్త ఎక్స్‌ప్రెస్ రైళ్లు

**తార్నాక, జనవరి 16 ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ప్రయాణికుల సౌకర్యాన్ని మరింత మెరుగుపరచే దిశగా రైల్వే బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. దక్షిణ మధ్య రైల్వే మీదుగా ప్రయాణించేలా నాలుగు కొత్త అమృత్ భారత్ వారపు ఎక్స్‌ప్రెస్ రైళ్లు, అలాగే రెండు కొత్త వారపు ఎక్స్‌ప్రెస్ రైళ్ల ప్రవేశానికి రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది.ఈ కొత్త రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ అస్సాం, పశ్చిమ బెంగాల్ పర్యటన సందర్భంగా బుధవారం రిమోట్ వీడియో లింక్ ద్వారా జెండా ఊపి ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే మీదుగా ప్రయాణించే కొత్త అమృత్ భారత్ వారపు రైళ్లు: 1. 16107 / 16108 సంత్రాగాచి - తాంబరం - సంత్రాగాచి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్2. 16597 / 16598 ఎస్ఎంవీటీ బెంగళూరు - అలీపూర్ దువార్ - ఎస్ఎంవీటీ బెంగళూరు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్3. 20603 / 20604 నాగర్‌కోయిల్ - న్యూ జల్పాయిగూడి - నాగర్‌కోయిల్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్4. 20609 / 20610 తిరుచ్చిరాపల్లి - న్యూ జల్పాయిగూడి - తిరుచ్చిరాపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ సౌత్ సెంట్రల్ రైల్వే ప్రయాణించే కొత్త వారపు ఎక్స్‌ప్రెస్ రైళ్లు:1. 16223 / 16224 ఎస్ఎంవీటీ బెంగళూరు - రాధికాపూర్ - ఎస్ఎంవీటీ బెంగళూరు ఎక్స్‌ప్రెస్ 2. 2. 16523 / 16524 ఎస్ఎంవీటీ బెంగళూరు - బలూర్‌ఘాట్ -ఎస్ఎంవీటీ బెంగళూరు.

# ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు అవార్డు

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త :** ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) అంతర్జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికైంది. ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఐపీపీఎఐ) ప్రకటించిన 'ఇప్పాయి పవర్ అవార్డ్స్-2026'లో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఇన్నోవేషన్ అవార్డును కైవసం చేసుకుంది. కర్ణాటకలోని బెల్గాంలో జరిగిన 26వ రెగ్యులేటర్స్ పాలసీ మేకర్స్ రిట్రీట్ కార్యక్రమంలో విద్యుత్ పంపిణీ సంస్థ సీఈ సురేందర్ ఈ అవార్డును అందుకున్నారు. సురేందర్ ఎన్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డికి ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్పీడీసీఎల్లో ప్రవేశపెట్టిన వినూత్న సాంకేతిక పద్ధతుల వల్లే ఈ అవార్డు దక్కిందన్నారు. కృత్రిమ మేధస్సు ద్వారా విద్యుత్ సరఫరాలో తలెత్తే సమస్యలను ముందుగానే పసిగట్టడం. రియల్‌టైమ్ ఫీడర్ మానిటరింగ్ సిస్టమ్ (ఆర్‌టిఎఫ్‌ఎంఎస్)ను సంస్థలోని 17 సర్కిల్లలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దీని ద్వారా ఫీడర్ పనితీరును క్షుణ్ణంగా పర్యవేక్షిస్తూ అంతరాయాలను వెంటనే సరిదిద్దుతున్నామని తెలిపారు. వినియోగదారుల చెంతకు విద్యుత్ సేవలు అందించడంలో భాగంగా ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి , మంగళ , బుధ శని వారాల్లో ప్రజా బాట, పొలం బాట కార్యక్రమాలు చేపడుతూ విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వివరిస్తూ చైతన్యం కల్పిస్తున్నామని ఈ సందర్భంగా వివరించారు.

# రూ.1.3 లక్షల కోట్ల కేంద్ర గ్రాంట్లపై దృష్టి

## - మరో రూ.లక్ష కోట్ల బడ్జెటేతర రుణాలు న- 2026-27లో నిధులు, రుణాలపై సర్కార్ ఫోకస్ - ఇప్పటికే తీవ్ర ఒత్తిడిలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** కేంద్రం నుండి భారీగా నిధులు, అధిక రుణాలు తీసుకొచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించింది. 2026-27 వార్షిక అంచనా బడ్జెట్ కోసం తెలంగాణ కేంద్ర నిధులు, అధిక రుణాలపై దృష్టి సారించింది. ఆదాయ సమీకరణ మందగించడం మరియు ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ రుణాల సేకరణ ఇప్పటికే వార్షిక అంచనాలను మించిపోవడంతో, వచ్చే ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు మరియు విస్తృత రుణాలపై భారీగా ఆధారపడనుంది. ఇందుకు గాను రాష్ట్ర సర్కార్ దూకుడుగా రుణాలను సమీకరించే ప్రణాళికలను రూపొందించింది. తెలంగాణలో వివిధ అభివృద్ధి పనుల కోసం కేంద్రం నుండి భారీగా రూ.1.3 లక్షల కోట్లు కోరుతోంది. దీనితో పాటు, బడ్జెటేతర రుణాలతో సహా దూకుడుగా రుణాలు సేకరించడం ద్వారా రూ.1 లక్ష కోట్లకు పైగా సమీకరించాలని కూడా ప్రణాళికలు రచిస్తోంది. ఆర్థిక శాఖ అధికారిక వర్గాల సమాచారం ప్రకారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.2.29 లక్షల కోట్ల బడ్జెట్ అంచనాలో డిసెంబర్ చివరి నాటికి రెవెన్యూ రాబడి కేవలం 55 శాతానికి మాత్రమే చేరింది. పరిమిత అంతర్గత వనరులతో, రాష్ట్రం తన ఖర్చులను కొనసాగించడానికి రుణాలపై ఎక్కువగా ఆధారపడుతోంది. అదే సమయంలో డిసెంబర్ 30 నాటికి ఇప్పటికే రూ.69,300 కోట్లకు రుణాలు చేరుకున్నాయి, ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి మంజూరైన రూ.54 వేల కోట్ల కంటే చాలా ఎక్కువ. మార్చి నాటికి ఈ రుణాలు రూ.79,900 కోట్లకు పెరిగే అవకాశం ఉంది. ఇది రాష్ట్ర ఆర్థిక చరిత్రలో ఒక సంవత్సరంలో రుణాల పెరుగుదలలో అత్యంత తీవ్రమైన పెరుగుదలలో ఒకటిగా నిలవనుంది. ఈ పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి అధిక నిధులపైనే ఆశలు పెట్టుకుంది. ఆర్థిక లోటును పూడ్చడానికి మరియు వచ్చే ఏడాది ఖర్చులను కొనసాగించడానికి భారీగా గ్రాంట్లు, మౌలిక సదుపాయాల కేటాయింపులు, వడ్డీ లేని రుణాలు, ప్రాజెక్టుల ఆమోదం కోసం కోరుతోంది. ప్రధాన డిమాండ్లలో 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చడం, కేంద్ర సహాయాన్ని రెట్టింపు చేయడం, విద్య, ఆరోగ్య రంగాల ఖర్చులను ఎఫ్ఆర్బీఎం పరిమితుల నుండి మినహాయించడం, రాష్ట్రాల కోసం ఆర్థిక లోటు పరిమితిని 4 శాతానికి పెంచడం వంటివి ఉన్నాయి. అలాగే హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2, రీజినల్ రింగ్ రోడ్, నాలుగు జిల్లాల్లో కొత్త విమానాశ్రయాలు, పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా, మూసీ నది అభివృద్ధి, రేడియల్ రోడ్లు మరియు నగర మురుగునీటి వ్యవస్థ విస్తరణ కోసం భారీ ప్రాజెక్టుల మంజూరుకు కూడా ప్రభుత్వం ఒత్తిడి చేస్తోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా, పెట్టుబడులకి కేంద్రం నుండి గణనీయమైన భాగస్వామ్యం అవసరమని భావిస్తున్న ప్రభుత్వం వివిధ ప్రాజెక్టుల కోసం దాదాపు రూ.1.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రతిపాదించింది. దీనితో పాటు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, ఇతర ఆరోగ్య మౌలిక సదుపాయాల కోసం సుమారు రూ.33 వేల కోట్ల రుణం తీసుకోవడానికి ఆమోదం కోరింది. ఈ రుణాలను సుమారు రూ.70 వేల కోట్ల మార్కెట్ రుణాలకు అదనంగా, ఆర్థిక బాధ్యత మరియు బడ్జెట్ నిర్వహణ పరిమితికి వెలుపల కోరుతున్నట్లు ఆర్థిక శాఖలోని సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. అంతేకాకుండా అదనంగా, కేంద్ర పన్నులలో వాటా పెంచేలా ఒత్తిడి తెస్తోంది. ఆర్థిక సంఘం 41 శాతం పన్నుల పంపిణీని సిఫార్సు చేసినప్పటికీ, సెస్సులు, సర్చార్జీల కారణంగా వాస్తవ రాబడి సుమారు 30 శాతానికి తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో సర్చార్జీలు, సెస్సుల ద్వారా సేకరించిన రూ.1.55 లక్షల కోట్లలో గణనీయమైన భాగాన్ని మౌలిక సదుపాయాల నిధులకు మళ్లించడం లేదా పంపిణీ చేయగల పన్నుల పూల్లో చేర్చాలని రాష్ట్రం కోరుతోంది.




# 20న బిజెపి అధ్యక్షుడి ఎన్నిక

## - షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల ఇన్చార్జి లక్ష్మణ్ - నితిన్ నబీన్ ఎన్నిక లాంఛనమేనా?

**న్యూఢిల్లీ, జనవరి 16:** భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడి ఎన్నికకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్ను శుక్రవారం ఆ పార్టీ విడుదల చేసింది. ఎన్నికల ఇన్చార్జి, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. పార్టీ అధ్యక్ష పదవి కోసం ఈ నెల 19న నామినేషన్లు స్వీకరిస్తామని, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల మధ్య అభ్యర్థులు తమ నామినేషన్లు సమర్పించవచ్చని లక్ష్మణ్ తెలిపారు. నామినేషన్ల పరిశీలన అనంతరం, అదే రోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య నామినేషన్ల ఉపసంహరణకు అవకాశము ఉంటుందని వివరించారు. ఎక్కువ మంది అభ్యర్థులు ఉండి ఎన్నికలు జరపాల్సి వస్తే 20వ తేదీన ఉదయం 11.30గం.ల నుంచి మధ్యాహ్నం 1.30గం.ల వరకు పోలింగ్ నిర్వహించి విజేతను ప్రకటిస్తామని తెలిపారు. ఈ ప్రక్రియ అంతా ఢిల్లీలోని బిజెపి ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు లక్ష్మణ్ చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగా, బిజెపి జాతీయ అధ్యక్షుడిగా ఇటీవల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్గా నియమితులైన నితిన్ నబీన్ ఎన్నిక లాంఛనమే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం బిజెపి అధ్యక్షుడిగా ఉన్న జెపి నడ్డా స్థానంలో నబీన్ బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉన్నట్లు సమాచారం. యువ నాయకత్వాన్ని తయారు చేసుకోవడంలో భాగంగా నబీన్కు పార్టీ సారథ్య బాధ్యతలు అప్పగించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా వంటి అగ్రనేతల మద్దతు నితిన్ నబీన్కు ఉన్నట్లు తెలుస్తోంది.

# మెట్రో 2వ దశ పనులపై కేంద్రం అంగీకారం

## రాష్ట్ర ప్రభుత్వం తరఫున అధికారుల పేర్లు పంపండి

## సిఎం రేవంత్రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్రెడ్డి లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి16:**తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి, రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంలో భాగంగా హైదరాబాద్ మెట్రో రెండో దశ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతి కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శుక్రవారం బహిరంగ లేఖ రాశారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ పనుల పురోగతిపై ఆయన ఈ లేఖ రాశారు. మెట్రోను ఎల్ అండ్ టీ నుండి స్వాధీనం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహిస్తుందని మీరే ప్రకటించారని రేవంత్రెడ్డికి గుర్తు చేశారు. మెట్రో రెండో దశ నిర్మాణం గురించి తాను కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ను కలిసి చర్చించానని, అయితే ముందుగా మొదటి దశ మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకోవాలని ఆయన సూచించారని అన్నారు. ఇందుకు సంబంధించి నిర్ణయాలు, లావాదేవీలు పూర్తి కావాలని, ఆ తర్వాత రెండో దశ మెట్రో నిర్మాణంపై కేంద్రం చర్యలు తీసుకుంటుందని అన్నారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ నిర్మాణానికి కేంద్రం అంగీకరించిందని ఆ లేఖలో కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మెట్రో మొదటి దశను ఎల్ అండ్ టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం, రెండో దశకు సన్నాహాల కోసం కేంద్రం, రాష్ట్రం కలిసి సంయుక్తంగా కమిటీ ఏర్పాటు చేయడంపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయించినట్లు కూడా ఖట్టర్ తనకు తెలిపారని అన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇద్దరు, కేంద్ర ప్రభుత్వం తరఫున ఇద్దరు అధికారులతో కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారని, కానీ ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారుల పేర్లను ప్రతిపాదించలేదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అధికారుల పేర్లను పంపించాలని కోరారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని కోరుతున్నట్లు చెప్పారు.

# ఎన్ఐఎ చీఫ్గా రాకేశ్ అగర్వాల్



**న్యూఢిల్లీ, జనవరి 16:** జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) చీఫ్గా సీనియర్ ఐపీఎస్ అధికారి రాకేశ్ అగర్వాల్ నియమితులయ్యారు. 2028 ఆగస్టు 31 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. రాకేశ్ అగర్వాల్ 1994 బ్యాచ్ హిమాచల్ క్యాడర్కు చెందిన ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన ఎన్ఐఏలో స్పెషల్ డైరెక్టర్ జనరల్గా కొనసాగుతున్నారు. మరోవైపు బీఎస్ఎఫ్ చీఫ్గా 1993 బ్యాచ్ పశ్చిమబెంగాల్ క్యాడర్ ఐపీఎస్ అధికారి ప్రవీణ్కుమార్, ఐటీబీపీ చీఫ్గా 1990 బ్యాచ్ హర్యానా క్యాడర్ ఐపీఎస్ అధికారి శత్రుజీత్ సింగ్ కపూర్ నియమితులయ్యారు

# పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారంలో జాప్యం

## అసెంబ్లీ స్పీకర్పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన బిజెపి

## సుప్రీంకోర్టును ఆశ్రయించిన తెలంగాణ బిజెఎల్పీ నేత మహేశ్వర్రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి16:**తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసు మరో కీలక దశకు చేరుకుంది. పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారంపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరుగుతోందని ఆరోపిస్తూ తెలంగాణ బీజేపీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుప్రీం న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను అమలు చేయలేదని పేర్కొంటూ.. తెలంగాణ శాసనసభ స్పీకర్పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ను తెలంగాణ బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్రెడ్డి దాఖలు చేశారు. ఈ విషయం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. పార్టీ ఫిరాయింపుల అంశంపై గతంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో సరైన నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ను ఆదేశించింది. అయితే.. నిర్ణీత గడువు ముగిసినా ఇప్పటివరకు ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని ఇది న్యాయస్థానం ఆదేశాల ఉల్లంఘన కిందకు వస్తుందని బీజేపీ తన పిటిషన్లో స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించకపోవడమే కాకుండా.. కావాలనే తన నిర్ణయాన్ని ఆలస్యం చేస్తున్నారని ఆరోపిస్తూ స్పీకర్పై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలని బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్రెడ్డి పిటిషన్లో కోరారు. పిటిషన్లోని అంశాలు కోర్టు ఆదేశాలు అమలు జరగలేదని... ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నం, పార్టీ ఫిరాయింపులను చట్టబద్ధం చేసే పరిస్థితి వంటివి ఉన్నాయని పిటీషన్లో బిజెపి ప్రస్తావించింది. ఈ పిటిషన్లో మరో కీలక అంశాన్ని కూడా చేరుస్తూ.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇటీవల మీడియాతో మాట్లాడిన వ్యాఖ్యలను పొందుపరిచింది. దానం నాగేందర్ తాను ఇంకా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, పార్టీ మారలేదని మీడియాలో వ్యాఖ్యానించినట్లు పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో స్పష్టత లేకపోవడాన్ని స్పీకర్ నిర్ణయం ఎందుకు ఆలస్యమవుతోందో చూపిస్తున్నాయని బీజేపీ వాదిస్తోంది. అధికార పార్టీకి అనుకూలంగా ఉండేలా నిర్ణయాన్ని స్పీకర్ ఆలస్యం చేస్తున్నారని, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వ స్థిరత్వంపై ప్రభావం పడుతుందని అందుకే స్పీకర్ ఉద్దేశపూర్వకంగా నిర్ణయం తీసుకోవడం లేదని పిటిషన్లో ఏలేటి పేర్కొన్నారు. ఈ అంశం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త దుమారం రేపుతోంది. ప్రజాస్వామ్య విలువలపై ప్రభావం పార్టీ ఫిరాయింపులపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతుందని, రాజ్యాంగ విరుద్ధ పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు. ఎమ్మెల్యేలు పార్టీ మారినా ఎలాంటి పరిణామాలు ఉండవనే భావన పెరుగుతుందని బీజేపీ తన పిటిషన్లో అభిప్రాయపడింది. ఈ కోర్టు ధిక్కరణ పిటిషన్ను సుప్రీంకోర్టు స్వీకరిస్తుందా? స్పీకర్కు నోటీసులు జారీ అవుతాయా? ఈ నిర్ణయానికి స్పష్టమైన గడువు విధిస్తుందా?. అనే అంశాలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారాయి.

# 18న మేడారంలో రాష్ట్ర కేబినెట్ సమావేశం

## మున్సిపల్ ఎన్నికలు, రైతు భరోసా అజెండా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి16:**రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈసారి సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ములుగు జిల్లా మేడారంలో జరుగనుంది. ఈ నెల 18వ తేదీన ఆదివారం సాయంత్రం 5 గంటలకు మేడారంలోని హరిత హోటల్ అందుకు వేదిక కానుంది. సాధారణంగా సచివాలయంలో జరిగే కేబినెట్ సమావేశాన్ని ఈసారి గిరిజన ప్రాంతమైన మేడారంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశంలో ప్రధానంగా మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పర్యవేక్షి ంచడంతో పాటు, గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లుగా తెలుస్తోంది. అదే విధంగా రాష్ట్ర బడ్జెట్, మున్సిపల్ ఎన్నికలు, రైతు భరోసా వంటి కీలక అంశాలపై సమావేశంలో చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లుగా సమాచారం. ఈ కీలక భేటీకి సంబంధించి ఇప్పటికే డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, ప్రభుత్వ సలహాదారులకు సమాచారం అందింది. మంత్రివర్గ భేటీకి సంబంధించి ములుగు జిల్లా కలెక్టర్తో పాటు ఎస్పీలు తగిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

## ప్రభాకర్ రావు విచారణ పూర్తి చేయండి, ఇంకెంతకాలం విచారిస్తారు

## మధ్యంతర రక్షణ పొడిగింపు.. విచారణ మార్చి 10కి వాయిదా

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు పాత్రకు సంబంధించి పోలీసు శాఖ అందించిన నివేదికపై శుక్రవారం నాడు సుప్రీం కోర్టు విచారణ జరిపిన సం దర్భంగా పలు వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో ప్రభాకర్ రావును ఎంతకాలం విచారిస్తారని పోలీసు శాఖను ప్రశ్నించింది. ప్రభాకర్ రావు విచారణను వెంటనే పూర్తి చేయాలని, ఎంతకాలం దీనిని కొనసాగిస్తారు, ఇప్పటికే రెండు వారాలు ఆయనను కస్టడీకి ఇచ్చాం, ఈ కేసులో ఏం కావాలో చెప్పా లని సుప్రీం కోర్టు అడిగింది. ఈ కేసులో మీ పర్పస్ పూర్తయ్యిందా...? లేదా...? ఆయనను జైల్లో వుంచాలని అనుకుంటున్నారా...? అని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. ప్రభాకర్ రావుకు ముందస్తు బెయిల్ ఇచ్చినంత మాత్రానా విచారణకు పిలువకుండా వుండాలని నిబంధన ఏమీ లేదని, అవ సరమైతే ఆయనను మళ్లీ విచారణకు పిలువచ్చని, అందుకు ఆయన సహకరిస్తారని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తును దృష్టిలో వుంచుకుని ప్రభాకర్ రావు అరెస్టు కాకుండా ఆర్టికల్ 142 కింద మధ్యంతర ఉత్తర్వులు జారీచేశామని సుప్రీం కోర్టు వెల్లడించింది. తదుపరి విచారణ వరకు ఈ మధ్యంతర రక్షణ ఉత్తర్వులు పొడిగిస్తున్నట్లు పేర్కొంది. దీనిపై తదుపరి విచారణను మార్చి 10వ తేదీకి వాయిదా వేసింది. కా గా ఈ కేసులో ప్రభుత్వం తరపున సిద్ధార్థ్ లూద్రా వాదనలు వినిపించారు. పోలీసుల అరెస్టు నుంచి మధ్యంతర రక్షణ ఉత్తర్వులు కోరేందుకు సంబ ంధించి ప్రభాకర్ రావు దాఖలు చేసిన పిటిషన్ విచారణ అర్హత వుందా...? అని ఆయన కోరారు.

# 20న దావోస్లో తెలంగాణ ఎఐ ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం

## నూతన ఆవిష్కరణలకు వేదికగా తెలంగాణ: సిఎం రేవంత్రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి16:**హైదరాబాద్: ఐటీ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టే ఒక కొత్త సంస్థను తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరించబోతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) రంగంలో తెలంగాణను గ్లోబల్ లీడర్గా నిలబెట్టే దిశలో ఒక చారిత్రాత్మక అడుగుగా, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఎఐ ఇన్నోవేషన్ హబ్ (టిఏఐహెచ్) ను దావోస్లో ప్రారంభించనుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో ఈనెల 20న ఈ సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమం జరగబోతోంది. ఎఐ పరిజ్ఞానాన్ని ఇమడ్చటం, ఎఐ ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి ప్రత్యేకంగా రూపొందించిన స్వతంత్ర సంస్థగా, టిఏఐహె ప్రపంచంలోనే తొలి 'ప్రపంచ ఏఐ ప్రయోగ వేదిక'గా పనిచేస్తుంది. ఇప్పటిదాకా భారతదేశపు టెక్నాలజీరంగపు కేంద్రంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు ప్రపంచ నూతన ఆవిష్కరణల రాజధానిగా మారిపోయిందని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చెప్పారు. దావోస్లో తాము కేవలం పెట్టుబడులు మాత్రమే అడగడం లేదని, భాగస్వామ్యాలకై చేయి చాస్తున్నామని వివరించారు. నూతన ఆవిష్కరణలు, ప్రతిభల మేలుకలయికగా ఉన్న తెలంగాణలో ఏఐ భవిష్యత్ను నిర్మించడానికి ప్రపంచదేశాలను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. క్వాంటమ్ కంప్యూటింగ్, చిప్ డిజైన్ వంటి డీప్టెక్ రంగాలలో నూతన ఆవిష్కరణలకు చోదక శక్తిగా పనిచేసేలా టిఏఐహెచ్ రూపొందించబడింది. తెలంగాణ ప్రగతిశీల ఏఐ వ్యూహంలో భాగంగా, విధానాల రూపకల్పన నుండి భారీస్థాయి అమలు దిశగా ఒక నిర్ణయాత్మక మార్పును టిఏఐహెచ్ సూచిస్తుంది. ప్రపంచానికి మరో ఇంక్యుబేటర్ అవసరం లేదని, ఒక ఇన్నోవేషన్ శాండ్బాక్స్ అవసరం ఉందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు అన్నారు. టిఏఐహెచ్ ప్రారంభంద్వారా తాము ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో డీప్టెక్ రంగాలలో అత్యాధునిక ఆవిష్కరణలకు వేదికను ఏర్పాటు చేస్తున్నామని, ఇక్కడ అత్యంత సురక్షి తమైన, ఎంటర్ప్రైజ్గ్రేడ్ ఉత్పత్తులు తెలంగాణలో రూపుదిద్దుకుంటాయని చెప్పారు. నూతన ఆవిష్కరణల వేగానికి అనుగుణంగా విస్తృత స్థాయిలో పనిచేయగల కొత్త సంస్థాగత నమూనాగా టిఏఐహెచ్ రూపుదిద్దుకుంది. ప్రభుత్వ సంస్థలు ఎలా రూపకల్పన చేయబడతాయి, నిర్వహించబడతాయి అనే దానిని పునర్నిర్మించడం ద్వారా, వేగవంతమైన ప్రయోగాలు, వేగవంతమైన అమలు, ప్రైవేట్ రంగంతో లోతైన భాగస్వామ్యాన్ని టిఏఐహెచ్ సాధ్యం చేస్తుంది. టిఏఐహెచ్ ప్రత్యేక బలం దాని రూపకల్పనలోనే ఉందని, ఇది వేగం, స్థాయి, ప్రభావం కోసం రూపొందించిన సంస్థ అని ఐటీ, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సంజయ్ కుమార్ అన్నారు. స్టార్టప్ చురుకుదనం, ఎంటర్ప్రైజ్ సామర్థం, ప్రభుత్వ విశ్వసనీయత, విస్తృతిని సమన్వయం చేయడం ద్వారా, ఇది వేగవంతమైన ఇన్నోవేషన్ను సాధ్యం చేస్తుందని తెలిపారు. ఉత్పత్తి-మార్కెట్ సరిపోలికను వేగవంతం చేస్తుందని, వెంచర్ క్యాపిటల్ను ఆకర్షిస్తుందని, పైలట్ దశను దాటి విభిన్న రంగాల్లో విస్తృత స్థాయి వాణిజ్య అమలుకు పరిష్కారాలను తీసుకెళ్తుందని చెప్పారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలకు అనుగుణంగా, డీప్-టెక్ భవిష్యత్తుకు స్వాగతం పలికేవిధంగా తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ఇన్నోవేషన్-ఫస్ట్ దృక్పథాన్ని ఈ ప్రారంభ కార్యక్రమంలో ప్రదర్శించనున్నారు. డిస్రప్టివ్ ఎఐ మోడల్స్, అటానమస్ ఏజెంట్లు, క్వాంటమ్ టెక్నాలజీలు, అధునాతన సెన్సార్ ప్లాట్ఫామ్లు, సూపర్హ్యూమన్ ఇంటెలిజెన్స్ ద్వారా నిర్వచించబడే తదుపరి ఇన్నోవేషన్ యుగంలోకి ప్రవేశిస్తున్నామని, ఈ కీలక సమయంలో టిఏఐహెచ్ను ప్రారంభించడం ద్వారా తెలంగాణ ఆర్థిక ప్రగతిని మరింత వేగవంతం చేసి, ప్రపంచంలోని టాప్ 20 ఇన్నోవేషన్ హబ్లలో ఒకటిగా తెలంగాణను నిలపడం తమ లక్ష ్యమని టిఏఐహెచ్ సీఈఓ ఫణి నాగార్జున చెప్పారు. కార్యక్రమ వివరాలు తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ అధికారిక ప్రారంభం ఈ నెల 20న సాయంత్రం 7 గంటల నుండి 8:30 వరకు, దావోస్లోని మోంటెన్ ప్లాజా హోటల్లో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వాధినేతలు, పరిశ్రమల అధినేతలు, టెక్నాలజీ రంగ ప్రముఖులు హాజరుకానున్నారు. టిఏఐహెచ్ అనేది కృత్రిమ మేధస్సులో ఇన్నోవేషన్, పరిశోధన, అమలును ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వయం ప్రతిపత్తి గల సంస్థ. ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలకు మధ్య వారధిగా పనిచేస్తూ, జనాభా స్థాయిలో గ్లోబల్ సవాళ్లకు పరిష్కారాలు అందిస్తుంది. టిఏఐహెచ్ నాలుగు వ్యూహాత్మక స్థంభాలపై పనిచేస్తుంది టాలెంట్ ఫౌండ్రీ, ఇన్నోవేషన్ ఇంజిన్, క్యాపిటల్ పైవీల్, ఇంపాక్ట్ ల్యాబ్స్ నైపుణ్యాలు, పరిశోధన నుంచి స్టార్టప్లు, మూల ధనం, వాస్తవ ప్రపంచ

# మహిళాప్రీమియర్లీగ్లో ఆర్సీబీ హ్యాట్రిక్ విక్టరీ

## గుజరాత్ జైంట్స్ 32 పరుగుల తేడాతో ఓటమి

## ప్లేయర్ ఆఫ్ది మ్యాచ్గా రాధాయాదవ్




**నవీముంబయి, జనవరి 16:** మహిళల ప్రీమియర్ లీగ్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) హ్యాట్రిక్ కొట్టింది. గుజరాత్ జెయింట్స్పై భారీ విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్చేపట్టిన ఆర్సీబీ మహిళలు ఏడు వికెట్ల నష్టానికి 182 పరుగులుచేస్తే తదనంతరం బ్యాటింగ్చేపట్టిన గుజరాత్ జైంట్స్ 150 పరుగులకే పరిమితం అయింది. దీనితో ఆర్సీబీ 32 పరుగుల తేడాతో హిట్కొట్టింది. ప్లేయర్ ఆఫ్ది మ్యాచ్గా రాధాయాదవ్ నిలిచింది. హిట్ బ్యాటర్లతో నిండిన గుజరాత్ను ఆర్సీబీ 150కే ఆలౌట్ చేసింది. రాధా యాదవ్(66), రీచా ఘోష్(44) మెరుపులకు శ్రేయాంక స్పిన్ మ్యాజిక్ తోడవ్వగా మూడో విక్టరీతో పాయింట్ల పట్టికలో టాప్స్థాయికి చేరుకుంది. మ్యాచ్లో ముంబై ఇండియన్స్ చేతిలో కంగుతిన్న గుజరాత్ వరుసగా రెండో ఓటమి మూటగట్టుకుంది. తొలి పోరులో ముంబై ఇండియన్స్కు, ఆపై యూపీ వారియర్స్ను చిత్తు చేసిన బెంగళూరు మూడో మ్యాచ్లో గుజరాత్ జెయింట్స్ను మట్టికరిపించింది. పవర్ ప్లేలోనే నాలుగు వికెట్లు కోల్పోయిన ఆర్సీబీ మిడిలార్డర్ పట్టుదలతో కోలుకుని గుజరాత్కు 182 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం శ్రేయాంక పాటిల్(523) విజృంభణతో ప్రత్యర్థిని 150కే ఆలౌట్ చేసి హ్యాట్రిక్ కొట్టింది. గుజరాత్ బ్యాటర్లలో భారతి ఫుల్మాలి 39 రన్స్తో టాప్ స్కోరర్గా నిలిచింది. రాధ హాఫ్ సెంచరీతో డబ్ల్యూపీఎల్ 9వ మ్యాచ్లో ఆర్సీబీ మిడిలార్డర్ గొప్పగా ఆడింది. పవర్ ప్లేలోనే నాలుగు వికెట్లు పడినా రాధా యాదవ్(66), రీచా ఘోష్(44)లు ఏమాత్రం ఒత్తిడికి గురికాకుండా గొప్పగా ఆడారు. టాస్ ఓడిన బెంగళూరుకు ముందు శుభారంభందక్కలేదు. కష్వీ గౌతమ్ చెలరేగడంతో డేంజరస్ ఓపెనర్ గ్రేస్ హ్యారిస్(17), దయలాన్ హేమలత(4) పెవిలియన్ చేరారు. కీలక ఇన్నింగ్స్ ఆడుదామనుకున్న కెప్టెన్ స్మృతి మంధాన(4) సైతం రేణుకా సింగ్ ఓవర్లో రాజేశ్వరికి క్యాచ్ ఇచ్చింది. గౌతమి నాయక్(4)ను సోఫీ డెవినె పెవిలియన్ పంపింది. ఇక 45 పరుగులకే 4 వికెట్లు పడ్డాయి. ఇక ఆర్సీబీ స్వల్ప స్కోర్కే పరిమితమవ్వడం ఖాయమనుకున్న తరుణంలో రాధా యాదవ్(66), రీచా ఘోష్(44) ఇద్దరూ ఏమాత్రం ఆత్మరక్షణ ధోరణితో ఆడకుండా గుజరాత్ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ముఖ్యంగా రాధ బ్యాట్ ఝులిపించి డబ్ల్యూపీఎల్లో తొలి అర్ధ శతకం బాదేసింది. రీచా జతగా 66 బంతుల్లోనే ఐదో వికెట్కు సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పింది.

# వరికి చలి దెబ్బ - ఎదగని నారు, ఎండుతున్న చేలు

## 40 రోజులు గడచినా పెరగని నాట్లు - అన్నదాతను దెబ్బతీస్తున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త** ఎదగని నారుమళ్లు, వరి చేలు ఇప్పుడు అన్నదాతను ఆందోళన వెంటాడుతోంది. సామాన్యులనే కాదు, పొలాల్లో పచ్చని ఆశలు సాగు చేస్తున్న రైతన్నను కూడా కోలుకోలేని దెబ్బ తీస్తోంది. గత కొన్ని రోజులుగా చలి తీవ్రత పెరగడంతో యాసంగి సాగు దెబ్బతింటోంది. ప్రధానంగా వరి నారుమళ్లు, వేసిన నాట్లు ఎదగడం లేదు. చాలా చోట్ల అవి పసుపు రంగులోకి మారి ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఉత్తర జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్కు పడిపోయాయి. గత కొద్ది రోజులుగా రాష్ట్రంలోని ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ రంగారెడ్డి తదితర జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్కు పడిపోయాయి. ఎదగాల్సిన నారు పసుపు రంగులోకి మారి ఎండిపోతుండటంతో, చేతికొచ్చిన సమయం, పెట్టిన పెట్టుబడి రెండూ వృధా అవుతున్నాయని రైతులు వాపోతున్నారు. పలు జిల్లాల్లో చాలా చోట్ల వరి నారుమళ్ళు పెరిగడం లేదు. దీంతో రైతులు మళ్లీ నారుమళ్లు వేయాల్సి న పరిస్థితి ఏర్పడుతుంది. సాధారణంగా 25 రోజుల్లో పెరగాల్సి న నారు, 40 రోజులు గడిచినా నాటుకు రాకపోవడంతో యాసంగి సాగు ఆలస్యమయ్యే ప్రమాదం కనిపిస్తోంది. ఈ పాటికే వరి నాట్లు వేసింది ఉండే కానీ నారుమళ్లు సరిగ్గా పెరగలేదు. యాసంగి సీజన్ ప్రారంభమై నాట్లు పడిన సమయంలో పొలాల్లో ఎక్కడా పచ్చదనం కనిపించడం లేదు. చలి నుండి నారుమళ్లను కాపాడుకోవడానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. రైతులు నారుమళ్లపై ప్లాస్టిక్ కవర్లు కప్పి ఉష్ణోగ్రతను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. చలి తీవ్రతకు భూమి వేడెక్కకపోవడం, నారుమళ్లకు సూర్యరశ్మి తగినంతగా తగలకపోవడంతో అవి పెరగడం లేదు. ఫలితంగా వరి నారు, నాట్లు ఎదుగుదల నిలిచిపోతున్నాయి. దీంతో మళ్లీ నారుమళ్లు పోస్తుండటంతో రైతులకు భారమవుతోంది. ఇప్పటి వరకూ ఎకరానికి అన్ని కలుపుకొని దాదాపు రూ.25 వేల వరకు ఖర్చు చేసి వరి చేలు పెంచారు. ఇక ఇప్పటికే ఒకసారి ఖర్చులు భరించి నారుమళ్లు పోయాగా. అవి కూడా పెరగకపోవడంతో మళ్లీ ఖర్చు పెట్టి పోస్తున్నారు. దీంతో డబుల్ ఖర్చుతో పాటు సమయం కూడా వృధా అవుతుందని వాపోతున్నారు. వీటితో పాటు లేట్ అవ్వడం వల్ల పంట దిగుబడి తగ్గుతుంది. పంట చేతికి రావడం ఆలస్యం అవుతుందని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అయినప్పటికీ ఉమ్మడి మెదక్ వంటి జిల్లాల్లో చలి ప్రభావం తీవ్రంగా ఉండటంతో నాట్లు నెల రోజులు ఆలస్యమయ్యేలా కనిపిస్తున్నాయి. ఇదే అదునుగా భావించి కొంతమంది ఫెర్టిలైజర్ షాప్ వాళ్ళు వాళ్ళకి తోచిన పిచికారి మందులను రైతులకు అంటగడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. చాలా చోట్ల జీఏ3 అనే పిచికారి మందును నారుమళ్లకు కొడుతున్నారు. దీని వల్ల నారుమళ్లు ఆకులు వెడల్పు అయ్యి దిగుబడి మీద ఎఫెక్ట్ పడుతుందని దాన్ని వాడవద్దు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

# రూ.30వేల కోట్ల ఆస్తివివాదంలో ఎటూ తేల్చని విల్లు!

**న్యూఢిల్లీ, జనవరి 16:** ప్రముఖ పారిశ్రామికవేత్త, సోనా కామ్స్టార్ మాజీ ఛైర్మన్ దివంగత సంజయ్ కపూర్ వదిలి వెళ్లిన రూ. 30,000 కోట్ల భారీ సామ్రాజ్యం ఇప్పుడు న్యాయ వివాదంలో చిక్కుకుంది. ఆయన మూడో భార్య ప్రియా కపూర్ తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. 2016లో నటి కరిష్మా కపూర్, సంజయ్ కపూర్ల మధ్య జరిగిన విడాకుల కేసులోని గోప్యమైన పత్రాలు, సెటిల్మెంట్ ఒప్పందాలు తనకు కావాలని ఆమె కోరారు. ఆ విడాకుల సమయంలో పిల్లల భవిష్యత్తు కోసం సంజయ్ ఎలాంటి ఆర్థిక ఏర్పాట్లు చేశారో తెలుసుకోవడమే తన ఉద్దేశమని ఆమె పిటిషన్లో పేర్కొన్నారు. గతేడాది జూన్లో సంజయ్ కపూర్ బ్రిటన్లో పోలో ఆడుతూ గుండెపోటుతో మరణించారు. ఆయన మరణం తర్వాత బయటపడిన ఒక వీలునామా ఈ వివాదానికి కేంద్రబిందువైంది. ఈ వీలునామా ప్రకారం సంజయ్ తన మొత్తం ఆస్తిని భార్య ప్రియా కపూర్కే రాసిచ్చారు.



## అమరావతి రెండో దశ పూలింగ్
# ఒకే చోట లేఅవుట్

**● రాష్ట్ర ప్రభుత్వం తాజా నిర్ణయం ● నిపుణులతో సమాలోచనలు**

విజయవాడ, జనవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: అమరావతి రాజధాని విస్తరణలో భాగంగా రెండోదశలో 20,494 ఎకరాలు తీసుకుంటున్న ప్రభుత్వం అక్కడ భూములిచ్చే రైతులకు ఒకేచోట లేఅవుట్ వేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనిపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇప్పటికే అంచనాకు వచ్చినా ఎలా చేస్తే బావుంటుందనే అంశంపై మరింత సమాలోచనలు చేయాలని అనుకున్నారు. గత పూలింగు సమయంలో చేసిన లేఅవుట్ వల్ల ప్రభుత్వానికి ఎంతో ఇబ్బందికరంగా ఉందని నిపుణులు తెలిపినట్లు తెలిసింది. గత పూలింగు సమయంలో ల్యాండ్ పార్సిల్స్ వేర్వేరు ప్రాంతాల్లో రావడంతో వాటిని కేటాయించాలన్నా ఇబ్బందికరంగా ఉందని నిపుణులు తెలిపినట్లు తెలిసింది. వేర్వేరు లేఅవుట్లు ఉండటంతో వాటన్నిటికీ వేర్వేరుగా సదుపాయాలు కల్పన చేయాల్సి ఉండటం కూడా పెద్ద ఖర్చుతో కూడుకున్న వ్యవహారం మారింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత భూ సమీకరణ ప్రాంతంలో ఒకేచోట లేఅవుట్ వేసి రైతులకు భూములు అప్పగించాలని అనుకున్నారు. పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని నాలుగు గ్రామాలకు ఒకచోట, తాడికొండ నియోజకవర్గ పరిధిలోని మూడు గ్రామాలకు ఒకచోట ఇవ్వాలని ప్రాథమికంగా ప్రతిపాదించారు. దానిపైనా ప్రభుత్వం ఇంకా స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదు. లేదా ఏడు గ్రామాలకు ఒకేచోట ఇవ్వాలా అనేది మరో ప్రతిపాదనగా ఉంది. దీనిలోనూ తుళ్లూరు మండల పరిధిలో ఉన్న మూడు గ్రామాలకు కొత్తగా లేఅవుట్ వేయాలా. లేక గతంలో ప్రభుత్వానికి సంక్రమించిన భూముల్లో ప్లాట్లు కేటాయించాలా అనేది కూడా మరొక ప్రతిపాదనగా ఉంది. జరీబు రైతులు కూడా ఇదే అంశాన్ని కాంపిటెంట్ అథారిటీల ముందుంచారు. వారు ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయం తీసుకెళ్లారు. అయితే ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోనే నేపథ్యంలో ఇప్పుడే స్పష్టత ఇవ్వలేమని దిగువస్థాయి అధికారులకు సమాచారం అందించారు. ఒకేచోట ప్లాట్లు వేసి ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి సంక్రమించే భూములు ఒకేచోట వస్తాయని, ప్రాజెక్టులకు, వేర్వేరు సంస్థలకు కేటాయించేందుకు వీలుగా ఉంటుందని అధికారులు ప్రతిపాదించినట్లు తెలిసింది. రెండోదశ ల్యాండ్ పూలింగు ఏజెన్సీగా అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పనులు చేపట్టనున్నారు. దీనిలో రైల్వేలైన్, స్పోర్ట్స్ సిటీ, ఇన్నర్‌రింగురోడ్డు, స్మార్ట్ ఇండస్ట్రీస్ వంటివి రెండోదశ పూలింగు ఏరియాలో చేపట్టనున్నారు. మూలపాడు వద్ద కట్టే వంతెన కూడా దాదాపు రెండోదశ పూలింగు ఏరియాలో వస్తుంది. దీంతో ఈ ప్రాంతానికి ప్రాధాన్యత ఏర్పడింది. మరో నెలరోజుల్లోపు పూలింగు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఈలోపే దీనిపై స్పష్టమైన నిర్ణయం తీసుకోనున్నారు. ప్రస్తుతం పూలింగు కింద తీసుకునే భూమిలో 30 శాతం రోడ్లు, సదుపాయాలకు కేటాయిస్తారు. పార్కులు, ఆటస్థలాలు, ఓపెన్ స్పేస్‌కు 10 శాతం, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఐదుశాతం, అఫర్డబుల్ హౌసింగ్‌కు ఐదు శాతం కేటాయిస్తారు. మిగిలిన భూమిలో రైతుల వాటాపోను మిలిగినది ప్రభుత్వపరం అవుతుంది. ఇందులో మెట్ట ప్రాంత రైతులకు ఎకరాకు 26 సెంట్ల భూమి వరకూ వెళుతుంది. జరీబులో రైతులకు 30 సెంట్ల భూమి వస్తుంది. అసైన్డ్ రైతులకు కేటగిరీ వన్ వారికి 26 సెంట్లు వస్తుంది. మిగిలిన వారికి వారి కేటగిరీని బట్టి తగ్గుతూ ఉంటుంది.

# అందరికీ ఆరోగ్యం అదే సంజీవని లక్ష్యం

**● ఏడాదిలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం ● నీవా నుండి కల్యాణి డ్యామ్ నీటి తరలింపు ● సిఎం చంద్రబాబు**

చంద్రగిరి, జనవరి 16 ప్రభాతవార్త: అందరికీ ఆరోగ్యం అదే సంజీవని లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, శేషాపురం పంచాయతీ, నారావారిపల్లెకు ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి నాలుగు రోజులు సొంతూరు పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాలను ముగించుకున్న ముఖ్యమంత్రి గురువారం తమ నివాసంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా, ఆరోగ్యకరమైన సమాజాన్ని తయారు చేయనున్నట్లు తెలిపారు. కుప్పంలో సంజీవని పథకం విజయవంతం అయ్యిందన్నారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో అమలవుతున్న ఈ పథకాన్ని ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ నిర్మించాలని అన్నారు. ఇందుకు దోహదపడే ప్రతి విషయాన్ని పరిగణలోకి తీసుకుంటామన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా చెత్తను సేకరించి పోగుచేస్తున్నట్లు తెలిపారు. సేకరించిన చెత్తలో తడి చెత్త నుండి ఎరువులు, పొడి చెత్త వ్యర్థాలను వనరులుగా మార్చి (సేకరించడం, తయారు చేయడం, పార వేయడం) ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశ పెట్టడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం భూ సమస్యలను సృష్టించడంతో పాటు ఇష్టం లేని వారి భూములను 22ఏలో పెట్టారని అన్నారు. భవిష్యత్తులో భూ సమస్యలు తలెత్తకుండా 2027 నాటికి శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు. ఇందు కోసం జాయింట్ కలెక్టర్లు ఏడాది పొడవునా రెవెన్యూ సమస్యలపై పనిచేస్తారని అన్నారు. ఏడాది కాలాన్ని లక్ష్యంగా చేసుకుని పూర్తి స్థాయిలో భూములను సర్వే చేయించి క్యూఆర్ కోడ్‌తో పాస్‌బుక్‌లు ఇస్తామన్నారు. సాంకేతికత, ఆర్థిక సంస్కరణలు వచ్చినప్పటికీ సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గలేదన్నారు. ఇందుకు పి4 మార్గదర్శి, బంగారు కుటుంబాలు వ్యవస్థ ద్వారా పేదరికాన్ని తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 10 లక్షల కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగితేనే అభివృద్ధి చెందినట్లు అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కొరకు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కళ్యాణీ డ్యామ్‌కు నీటిని తరలించే ప్రక్రియలో చిత్తూరుకు నీటిని తరలిస్తున్న నీవా నుండి రూ.126 కోట్లతో పైప్‌లైన్ ఏర్పాటు చేయనున్నట్లు వెళ్ళడించారు.

ముందుగా మూలపల్లి చెరువుతో పాటు మరో నాలుగు చెరువులను నింపుతూ కళ్యాణీ డ్యామ్‌కు నీటిని తరలించనున్నట్లు తెలిపారు. తద్వారా ఈ ప్రాంతంలో భూగర్భజలాలు గణనీయంగా పెరుగుతాయనీ, రైతులు ఆర్థికంగా బలోపేతం కాగలరన్నారు. ధాన్యం రైతులకు రూ.10 వేల కోట్లు చెల్లించి వారిలో సంతోషాలను నింపామని అన్నారు. కేంద్రం ప్రకటించిన 2047 వికసిత్ భారత్ అనుగుణంగా స్వర్ణాంధ్ర విజన్ రూపొందించుకుని 2029, 2039కి లక్ష్యాలను నిర్ధేశించుకోవడం జరిగిందన్నారు. గత ఏడాది స్వర్ణ నారావారిపల్లి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామనీ ఇందులో ఏ.రంగంపేట, కందులవారిపల్లె, చిన్నరామాపురం 3 పంచాయతీలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల తలసరి ఆదాయం 20 శాతం పెరిగినట్లు తెలిపారు. స్వర్ణ నారావారిపల్లె కార్యక్రమంలో ప్రత్యేక అధికారిని నియమించి మరుగుదొడ్లు, దీపం కనెక్షన్లు, పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఇల్లు లేని వారిని గుర్తించామని, స్థలం వున్నప్పటికీ ఇల్లువారు వున్నారని అన్నారు.

ఈ ఏడాది అందరికీ సొంతింటి కల సాకారం చేస్తామన్నారు. ప్రతి ఇంటికీ నీటి కొళాయి కనెక్షన్ ఇస్తామన్నారు. ప్రస్తుతం స్వర్ణ కుప్పం, స్వర్ణ నారావారిపల్లి తరహాలో చంద్రగిరి మండలాన్ని యూనిట్ తీసుకుని స్వర్ణ చంద్రగిరి మండలంగా అభివృద్ధి ప్రణాళికలను ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

ఈ ప్రాంత నిరుద్యోగ యువతలో స్కిల్ డెవలప్‌మెంట్ కొరకు నారావారిపల్లెలో ఒక సెంటర్‌ను ప్రారంభించామన్నారు. మేనేజ్‌మెంట్ స్కిల్స్ పెంపొందించడానికి ఈ సెంటర్ దోహదపడగలదన్నారు. ఏ.రంగంపేట హైస్కూల్, జూనియర్ కళాశాల కేంద్రంగా విద్యపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కేర్ అండ్ గ్రో కార్యక్రమం ద్వారా అంగన్‌వాడీ సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏళ్ళ తరబడి ఇబ్బంది పడుతున్న శెట్టిపల్లి ప్రజల భూ సమస్యలకు పరిష్కారం చూపినట్లు తెలిపారు. పర్యాటకంగా తిరుపతి, తిరుపతి రూరల్ ప్రాంతాలలో హోం స్టేలకు ప్రాధాన్యత కల్పించి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. తిరుపతి చెరువులకు, విజయవాడ కెనాల్స్‌కు, విశాఖ బీచ్‌కు ప్రసిద్ధి అన్నారు. రానున్న రోజుల్లో తిరుపతి వెడ్డింగ్ డెస్టినేషన్ హబ్‌గా అవతరిస్తుందన్నారు. తిరుపతి, విశాఖ, అమరావతిలను మెగా సిటీలు తీర్చిదిద్దుతామన్నారు.

# కనుమ రైతు జీవన విధానంలో ప్రత్యేక స్థానం: సిఎం

విజయవాడ, జనవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: కనుమ పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా రైతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా వచ్చే కనుమ అనేది రైతు జీవన విధానంలో ప్రత్యేక స్థానం కలిగిన పండుగ అని ఆయన పేర్కొన్నారు. తమ వ్యవసాయానికి సహకరిస్తున్న పశువుల పట్ల కృతజ్ఞత వ్యక్తపరచే రోజు కనుమ అని తెలిపారు. రైతు శ్రమ వెనుక పశువుల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్న చంద్రబాబు, వాటిని గౌరవించడం మన సంస్కృతిలోని గొప్ప సంప్రదాయమని అన్నారు. ఈ విలువలను రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిదేనని సూచించారు. మూగజీవాలను కంటికి రెప్పలా చూసుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని గుర్తుచేశారు. ప్రకృతిని గౌరవిస్తే ప్రకృతి కూడా మనపై కరుణ చూపుతుందని సీఎం తన సందేశంలో తెలిపారు. పశుపక్ష్యాదుల సంరక్షణతోనే పర్యావరణ సమతుల్యత నిలుస్తుందని, అప్పుడు వ్యవసాయం మరింత లాభదాయకంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. పశువులకు సరైన మేత అందేలా చూడటం, వాటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించటం విషయంలో ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కనుమ పండుగ రైతుల ఇళ్లలో సంతోషం, సంపద, పాడిపంటలు నింపాలని ముఖ్యమంత్రి కోరారు.



## రాజధాని రైతుల సమస్యలు పరిష్కరిస్తాం



విజయవాడ. జనవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: కూటమి ప్రభుత్వం ఖచ్చితంగా రాజధాని అమరావతి ప్రాంతంలోని రైతుల సమస్యలను పరిష్కరిస్తుందని వారికి స్పష్టం చేశామని బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. సమస్యలు పరిష్కరించుకునేందుకు ఒక సంఘంగా ఏర్పడి.. ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని రైతులకు సూచించినట్లు చెప్పారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో మానిటరింగ్ చేసుకోవాలని వారికి తెలిపానని పేర్కొన్నారు. రాజధాని ప్రాంతంలోని మందడం గ్రామంలో ఎమ్మెల్యే సుజనా చౌదరితో రైతులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి దృష్టికి రైతులు.. తమ సమస్యలను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారితో ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా కాకుండా రైతులు తరఫున నలుగురు ప్రతినిధులను ఎంపిక చేసుకోవాలని వారికి వివరించానన్నారు. సమస్యలపై అర్జీల స్టేటస్, ట్రాకింగ్ కోసం అవసరమైతే తన తరఫున సాఫ్ట్‌వేర్ మెకానిజాన్ని అందజేస్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చానని పేర్కొన్నారు. ఇక స్థానిక ఎమ్మెల్యే, కేంద్ర మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్‌తోపాటు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అందరూ సమర్థవంతమైన నాయకులేనని గుర్తు చేశారు. వారితో సమన్వయంతో ముందుకు సాగాలంటూ ఈ సందర్భంగా రైతులకు స్పష్టం చేశారు. అమరావతి రాజధాని చట్టం అవుతుందని.. దానికి సంబంధించిన సాంకేతిక అంశాలు ప్రాసెస్‌లో ఉన్నాయని చెప్పారు. దీనిని కేంద్రం కచ్చితంగా చట్టం చేస్తుందని ఎమ్మెల్యే సుజనా చౌదరి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలోతమ సమస్యలను ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి రైతులు తీసుకెళ్లారు. కొందరు అధికారుల తీరు వల్ల తమ సమస్యలు జటిలమవుతున్నాయని ఆయన ఎదుట రైతులు తమ ఆవేదన వెళ్లగక్కారు. కొందరు రైతుల సమస్యలు పరిష్కరించక పోవడం వల్లే.. అందరికీ సమస్యలు ఉన్నట్లుగా ప్రజల్లోకి వెళ్తుందంటూ సుజనా చౌదరి దృష్టికి రాజధాని ప్రాంతంలోని మహిళలు తీసుకు వెళ్లారు. అధికారుల తీరు వల్ల గతంలో 14 అంశాలకు సంబంధించి సమస్యలుంటే.. అవి నేడు 20 అంశాలను దాటాయని సుజనా చౌదరికి సోదాహరణగా రైతులు వివరించారు. ఈ నేపథ్యంలో బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి రైతులకు కీలక సూచనలు చేశారు.



మోటారు సైకిల్ ర్యాలీని ప్రారంభిస్తున్న వాహన తనిఖీ అధికారి పూర్ణిమ

## హెల్మెట్‌తో ప్రాణాలకు రక్షణ

విజయవాడ, జనవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామలో భారీ మోటారుసైకిల్ ర్యాలీని నిర్వహించారు. శిక్షణతో భద్రత - సాంకేతికత ద్వారా పరివర్తన, హెల్మెట్ ధరించుదాం - ప్రాణాలు కాపాడుకుందాం అంటూ ర్యాలీలో పాల్గొన్న వాహనదారులు నినాదాలు చేసారు. ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయం, నుంచి రైతు పేట , సీఎం రోడ్డు, గాంధీ సెంటర్ మీదుగా హెల్మెట్ ధరించిన బైకర్స్‌తో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఆర్టీవో ఈ సందర్భంగా మాట్లాడుతూ, హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ నడపడం వల్ల ప్రాణ రక్షణ జరుగుతుందని, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ వాహనాలు నడపాలని తెలిపారు. మోటార్ వాహన తనిఖీ అధికారి యం. పూర్ణిమ మాట్లాడుతూ, రోడ్డు భద్రత మన అందరి బాధ్యత అని, రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా మనతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని పేర్కొన్నారు.

ట్రాఫిక్ లైట్లు, సిగ్నల్స్ అనుసరించాలని, అలాగే డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఆర్సీ బుక్ తమ వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో , పరిపాలన అధికారి ప్రభాకర లింగం, శ్రీ రామ్ డ్రైవింగ్ స్కూల్ ప్రెసిడెంట్ రామారావు, హోండా, సుజుకి, హీరో, బజాజ్, యమహా మోటార్ వాహన డీలర్లు, బోస్ డ్రైవింగ్ స్కూల్ ట్రైనీలు, అన్నపూర్ణ డ్రైవింగ్ స్కూల్ ట్రైనీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# కాళ్లు దువ్విన కోళ్లు

## కొందరికి మోదం, కొందరికి ఖేదం
## హుషారుగా సాగిన పొట్టేల పందాలు
## చేతులు మారిన రూ.కోట్లు

విజయవాడ, జనవరి 16 ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో పలుచోట్ల జోరుగా పందెం కోళ్లు కాళ్లు దువ్వాయి. పెద్ద పెద్ద బరుల్లో నువ్వా? నేనా? అన్నట్టు హోరాహోరీగా తలపడ్డాయి. అర్ధరాత్రి వేళల్లోనూ ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో పందేలు సాగాయి. వీటిని చూసేందుకు జనం ఇతర రాష్ట్రాల నుంచీ భారీగా తరలివచ్చారు. ఎక్కడెక్కడ నుంచో పందెంరాయళ్లు, జూదగాళ్లు విచ్చేశారు. భారీగా నగదు చేతులు మారింది. గోదావరి జిల్లాల్లో కోడిపందేల బరుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, ఉండి నియోజకవర్గ పరిధిలో కోడి పందాలు, జూదం జోరుగా సాగుతున్నాయి. కోడి పందేలు వేసేందుకు పందెం రాయుళ్ళు బరులకు క్యూకట్టగా, కోడి పందేలను మించి జూద క్రీడలు జోరుగా సాగాయి. ఏలూరు జిల్లా నూజివీడు సమీపంలోని మీర్జాపురంలో మినీ స్టేడియంను తలపించేలా బరిని ఏర్పాటు చేశారు. వీక్షకులకు సౌకర్యవంతంగా ఉండేలా గ్యాలరీలను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో భారీ స్థాయిలో కోడిపందేలు ప్రారంభమయ్యాయి. పెద్దఎత్తున పందెం డబ్బులు చేతులు మారాయి. కోడి పందేలు చూసేవారి కోసం నిర్వాహకులు ఎల్‌ఈడీ తెరలను ఏర్పాటు చేశారు. పురుషులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలను కోడిపందేలను చూడటానికి ఆసక్తి కనబరిచారు. సంక్రాంతి సంబరాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే కోడిపందేలు పలుచోట్ల ఉత్సాహంగా సాగాయి. సంప్రదాయ కోడిపందేలతో విజయవాడ పరిసర ప్రాంతాలు కోలాహలంగా మారాయి. ఈసారి నగర పరిసర ప్రాంతాల్లోనూ పెద్ద ఎత్తున బరులు ఏర్పాటు చేశారు. వందల ఎకరాల విస్తీర్ణంలో పెద్ద ఎత్తున ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేసి రాత్రివేళ సైతం పోటాపోటీగా కోళ్ల పందేలు నిర్వహించారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, సహా పరిసర ప్రాంతాల్లోని ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి పోటీలను వీక్షించారు. తెలంగాణ వాసులు కుటుంబాలతో సహా తరలి వచ్చారు. అతిథుల కోసం నిర్వాహకులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

రావులపాలెంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, జనసేన నేత బండారు శ్రీనివాస్ పందేలను తిలకించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

ఏలూరు జిల్లా వీరవాసరం మండలం నవుడూరు బరి తిరునాళ్లను తలపించింది. బరి చుట్టూ పెద్ద సంఖ్యలో కార్ల బారులు కనిపించాయి. ఇక్కడ పందేల్లో నగదు పెద్ద సంఖ్యలో చేతులు మారింది.

### కోటికిపైగా పందెం గెలిచిన గోదావరి కోడి

పశ్చిమగోదావరి జిల్లాలో బరిలో నిలిచిన ఓ కోడి తన యజమానిని కోటీశ్వరున్ని చేసింది. ఆరు నెలల పాటు బలవర్ధకమైన ఆహారం పెట్టి పోషించి నమ్మకంలో బరిలో నిలపగా ప్రత్యర్థిపై కత్తులు దూసింది. ఆసక్తికరంగా సాగిన పోరాటంలో విజేతగా నిలిచింది. తాడేపల్లిగూడెంలోని పైబోయిన వెంకట రామయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బరిలో ఈ ఘటన జరిగింది. గుడివాడకు చెందిన ప్రభాకర్‌కు చెందిన సేతువ రకం కోడి రాజమండ్రికి చెందిన రమేష్ డేగ రకం కోడితో తలపడింది. హోరాహోరీ పోటీలో రమేష్‌కు చెందిన కోడి గెలిచి తన యజమానికి అక్షరాల కోటి 53 లక్షల రూపాయలు తెచ్చి పెట్టింది. కంటికిరెప్పలా కాపాడుకున్న తన కోడి సాధించిన విజయంతో ఆ యజమాని ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. బరిలో విజేతగా నిలిచిన అతన్ని స్థానికులు స్నేహితులు భుజాన ఎత్తుకుని కేకలు వేస్తూ అభినందించారు.

### జోరుగా సాగిన పొట్టేళ్ళ పందాలు

రాష్ట్రంలో సంక్రాంతి సంబరాల్లో కోడి పందేలు, గుండాటలు, జూదం వీటితో పాటు పొట్టేళ్ల పందాలు వంటి క్రీడలు జోరుగా సాగుతున్నాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామ. చందర్లపాడు, ఉమ్మడి గుంటూరు జిల్లా కోసూరు ప్రాంత ఏటిపట్టు గ్రామాల్లో బాపట్ల జిల్లా పర్చూరు మండలం అన్నంబొట్ల వారిపాలెంలో పొట్టేళ్ల పందాలు జోరుగా సాగాయి. ప్రేక్షకుల ఈలలు, కేరింతల నడుమ ఈ పందాలు రసవత్తరంగా జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కొమ్ములు తిరిగిన పొట్టేళ్లు ఈ పోటీల్లో పాల్గొని ప్రత్యేకమైన బహుమతులను గెలుచుకున్నాయి. ఈ పోటీలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్దయెత్తున రైతులు, క్రీడాభిమానులు గుంపులు గుంపులుగా తరలివచ్చారు. సమీప ప్రాంత ప్రజలు అనేక మంది తరలి వచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయ క్రీడలు అంతరించిపోకుండా వీటిని సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# 2029 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా జగన్ పాదయాత్ర

**● 2027లో పార్టీ ప్లీనరీ అనంతరం ప్రారంభం ● మాజీ మంత్రి పేర్నినాని వెల్లడి**


విజయవాడ. జనవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: మాజీ సీఎం వైఎస్ జగన్ మళ్లీ పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మీడియాతో ఈ విషయమై మాట్లాడుతూ 2029 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తమ పార్టీ అధినేత జగన్ అనుసరించబోయే వ్యూహాన్ని వెల్లడించారు. 2027లో పార్టీ ప్లీనరీ సమావేశం ముగిసిన వెంటనే జగన్ రాష్ట్రవ్యాప్తంగా భారీ పాదయాత్ర చేపడతారని ఆయన స్పష్టం చేశారు. 2029 ఎన్నికలు ఒక ఖిటగ్ ఆఫ్ వార్‌ఖి (బలప్రదర్శన) లాంటివని, దానికి సిద్ధమయ్యేందుకే ఈ పాదయాత్ర అని ఆయన వివరించారు. 2019 ఎన్నికలకు ముందు జగన్ చేపట్టిన పాదయాత్ర, నవరత్నాలు అనే శక్తివంతమైన మేనిఫెస్టో రూపకల్పనకు ఎలా దోహదపడిందో గుర్తుచేస్తూ, రాబోయే పాదయాత్ర ఉద్దేశాన్ని పేర్ని నాని వివరించారు. కూటమి ప్రభుత్వ పాలనలో సమాజంలో వచ్చిన మార్పులు, ప్రజలు ఎదుర్కొంటున్న కొత్త సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకే జగన్ మళ్లీ ప్రజల్లోకి వెళ్తున్నారని తెలిపారు. కాలంతో పాటు ప్రజల సమస్యలు మారుతుంటాయని, వాటిని నేరుగా చూసి అర్థం చేసుకున్నప్పుడే ఒక నాయకుడు సరైన పరిష్కారాలు చూపగలడని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ యాత్ర ద్వారా ప్రజల "హృదయాలను, హృదయ స్పందనను" తాకడమే జగన్ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుత అధికార కూటమి చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టడం కూడా 2029 రోడ్‌మ్యాప్‌లో ఒక ముఖ్యమైన భాగంగా పేర్కొన్నారు. తమ ప్రభుత్వం సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడంపైనే దృష్టి పెట్టిందని, ఈ సమయంలో వైసీపీ సోషల్ మీడియా విభాగం కొంత నిష్క్రియాత్మకంగా మారిందని నాని తెలిపారు. ఇదే అదునుగా ప్రత్యర్థి మీడియా వర్గాలు తమపై విషప్రచారం చేశాయని, అది కూడా ఓటమికి ఒక కారణమని విశ్లేషించారు. అందుకే ఇప్పుడు కూలీల నుంచి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల వరకు పార్టీ మద్దతుదారులందరినీ తిరిగి యాక్టివేట్ చేసి, డిజిటల్ వేదికలపై ప్రభుత్వ వాదనలను దూకుడుగా ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్నట్లు చెప్పారు. భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూనే, 2024 ఎన్నికల ఓటమికి దారితీసిన పాలనాపరమైన లోపాలను పేర్ని నాని నిక్కచ్చిగా అంగీకరించారు. ముఖ్యంగా, ఎమ్మెల్యేల పనితీరుకు మద్దతు ఇచ్చేలా ముఖ్యమంత్రి కార్యాలయాన్ని (సీఎంఓ) జగన్ నిర్వహించడంలో పర్యవేక్షణాపరమైన వైఫల్యం ఉందని ఒప్పుకున్నారు.



## కన్నుల పండువగా గిరి ప్రదక్షిణం

శ్రీకాళహస్తి, జనవరి 16 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణం నిర్వహించారు. ధనుర్మాసం చివరి రోజు స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణం నిర్వహించారు. ఈ గిరి ప్రదక్షిణం కైలాసగిరి పర్వత పంక్తుల్లో వెలసిన ముక్కోటి దేవతలకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో జరిగే తమ వివాహానికి 'రమ్మని' పిలుపుగా అభివర్ణిస్తారు. ఈ మహోత్సవాన్ని ఆలయం తరఫున కన్నుల పండువగా నిర్వహించారు. ఉత్సవం ప్రారంభంలో స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మన్ కొట్టెసాయి ప్రసాద్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్‌కుమార్, ధర్మకర్తల మండలి సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి, గోపినాథ్, ఇఓ డి.బాపిరెడ్డి, డిప్యూటి ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి వెంటరాగా కన్నుల పండువగా నిర్వహించారు. ఎమ్మెల్యే, ఛైర్మన్ చెరో వైపు స్వామి అమ్మవార్లను మోసుకుంంటూ అలంకార మండపం వరకు వచ్చారు. అక్కడ నుంచి బోయిలు స్వామి అమ్మవార్లను గిరిప్రదక్షిణకు సాగించారు. కాగా ఆలయానికి అనుబంధంగా ఉన్న ఊరందూరు గ్రామానికి చెందిన నీలకంఠేశ్వరస్వామి ఆలయం నుంచి కూడా వేరుగా మరో పల్లకిలో నీలకంఠేశ్వరస్వామి గిరి ప్రదక్షిణ సాగింది. సంక్రాంతి సందర్భంగా నిర్వహించే గిరి ప్రదక్షిణ కైలాసగిరుల్లో వెలసిన ముక్కోటి దేవతలకు మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే 'పార్వతీ పరమేశ్వరులు కల్యాణానికి' పిలుపుగా అభివర్ణిస్తారు. తరువాత నిర్వహించే గిరిప్రదక్షిణ వచ్చిన అతిధుల్ని మళ్ళీ తమ స్వస్థానాలకు చేర్చేదే అని చెబుతారు. ఈ ఏడాది గిరి ప్రదక్షిణ పాలకులు, అధికారుల పర్యవేక్షణలో అంగరంగవైభవంగా సాగింది. మార్గంలో విశేష సంఖ్యలో స్వామి అమ్మవార్లకు పూజలు, హారతులిచ్చారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో అంతా ఆన్‌లైన్



శ్రీకాళహస్తి, జనవరి 16 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇకపై నగదు రాహిత్య పాలనకు శ్రీకారం చుట్టినట్లు శాసన సభ్యుడు బొజ్జల వెంటకసుధీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం రూ.1.4కోట్లతో ఏర్పాటు చేసిన 8 కౌంటర్లను ప్రారంభించారు. ఇక మీదట పట్టణం నుంచి వచ్చే భక్తులకు అన్ని రకాల పూజలు, అభిషేకాలు, రాహుకేతుదోష నివారణ పూజా టిక్కెట్లు ఒకే చోట లభించేటట్టు ఇక్కడ భక్తులు కూర్చొటానికి సకల సదుపాయాలు కల్పించారు. ఈ కౌంటర్లలో ఒక దానిని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి, మరో కౌంటర్‌ను ధర్మకర్తలి ఛైర్మన్ కొట్టెసాయి ప్రసాద్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయంలో నగదురహిత లావాదేవీలకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. ఇక మీదట ఎవ్వరూ శ్రీకాళహస్తీశ్వరాలయానికి నగదు లేకుండా వచ్చి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదన్నారు. ఏ టిక్కెట్టు అయినా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. అంతేకాక రాహుకేతుదోష నివారణ పూజా టిక్కెట్లును ఒకే చోట జారికి చర్యలు తీసుకున్నామన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం సన్నిధివీధి, సువర్ణముఖి నది, టూరిస్టు బస్టాండు పరిసరాల్లో పార్కింగ్ చేయటం వల్ల కొంత ఇబ్బందిగా మారిందని అయితే రాబోవు రోజుల్లో ఈ సమస్యను అధిగమించుటకు సన్నిధివీధి నుంచి 40అడుగుల రోడ్డును ఏర్పాటు చేయనున్నట్లు ఇందుకు అడ్డంకిగా ఉన్న లాడ్జిని శివరాత్రి లోపల తొలగిస్తామని ఎంఎల్ఏ ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సతీమణి రిషితారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి, గోపినాద్, వైశాలి, దండి రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు. ఇఓ డి.బాపిరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఫ్యాషన్ ఫ్యాషన్

# దుస్తులపై మెలికల ముగ్గులు







చుక్కలు పెట్టి, గీతలు మెలికలు తిప్పుతూ అందమైన చిత్రంగా తీర్చిదిద్దారు ముగ్గంటే ప్రతి మహిళకే అభిమానమే! అసలే సంక్రాంతి రోజులు, నెలపట్టి మరీ వాకిళ్లని పెద్ద పెద్ద రంగవల్లికలతో ఈ తీర్చిదిద్దుతుంటారు. ఆనాదిగా వస్తున్నదైనా ఒప్పందం మనకు ప్రత్యేక అభిమానమంటే కాదనడం కష్టమే. నేటి తరం అమ్మాయిలూ అందుకు మినహాయింపు కాదు. పైగా వాళ్ళు దీన్ని ఆర్ట్ నే కాదు, ఒత్తిడిని తగ్గించే మందుగానూ చూస్తున్నారు. కాబట్టే, పుస్తకాల మీద, వాకిళ్ల ముందు చుక్కలతో ప్రయోగాలు చేస్తున్నారు. ఇంత ప్రాముఖ్యం ఇస్తున్నాం కదా! దుస్తుల్లో తెద్దామను కున్నారో తెలియదు కానీ... ఇలా

# సముద్రంలో సాహస వనితలు






నీలి సముద్రం.. కను చూపు మేరంతా నీళ్లు... ఊహించుకోవడానికి ఆ చిత్రం ఎంత బాగుంటుందో! దాన్నే మరో కోణంలోచూద్దాం. భీకరంగా వీచే గాలులు... ఎగిసిపడే రాకాసి అలలు, జోరున పడేవాన... తుపానులు ఇప్పుదేమనిపిస్తోంది? భయం ఆవరిస్తుంది కదూ! అలాంటి వాతావరణంలో సత్తా చాటుతున్నారు భారత సైనికురాళ్లు! పాయింట్ నీమో... పసిఫిక్ సముద్రంలో ఒక నిర్జన ప్రదేశం. ఉపగ్రహాలు, అంతరిక్ష నౌకల్ని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఇక్కడ కూల్చేస్తుంటారు. దీనికి అంతరిక్ష నౌకల మరుభూమిగానూ పేరు. ఈ ప్రమాదకరమైన చోటు నుంచి నీళ్లను సేకరించారు మన లెఫ్టినెంట్ కమాండర్లు **దిల్నా, రూప** ఆ ఘనత సాధించిన తొలి భారత మహిళలుగా చరిత్ర సృష్టించారు. అత్యంత శీతల ప్రదేశంగా కేప్ హార్న్‌కు పేరు. ఇది అంటార్కి టికాకు 800కి.మీ. ఉంటుంది.అత్యంత వేగంతో వీచే గాలులు, 5మీ. మేర ఎగిసిపడే అలలు. అత్యంత ప్రమాదకరమైన ప్రదేశమని చెప్పే దాన్ని దాటారు ఈ ఇద్దరు నేవీ ఆఫీసర్లు, 'కేప్ హార్నర్స్'గా పేరు సంపాదించుకున్నారు. ఎనిమిది సముద్రయానంలో తుపానులు, భీకర గాలులు వంటి ఎన్నో వాతావరణ పరీక్షలు దాటి 25,400 నాటికల్ల లక్ష్యం పూర్తయింది. స్త్రీశక్తికి ప్రతీకగా నిలిచారు. వీళ్లిద్దరి సముద్ర ప్రయాణం గత అక్టోబరులో 'ఐఎన్ఎస్వీ తరిణి' మొదలైంది. గోవాలో శ్రీకారం. చుట్టిన ఈ సాహసయాత్ర దక్షిణాఫ్రికాలోని కేపెన్కు చేరుకుని... 8నెలల తరవాత ఈ ఏడాది ఆగస్టులో తిరిగి గోవాలో ముగిసింది. మధ్యలో సరకులు, మెయింటనెన్స్ కోసమే వీళ్ల కొన్ని. పోర్ట్లో ఆగారు మిగతా అంతా ప్రయాణమే. దేశం నుంచి ఇద్దరు మాత్రమే నిర్వహించిన పైనే యాత్రగానూ వీరిద్దరూ చరిత్ర సృష్టించారు. సముద్రంలో ఆపదలో చిక్కుకున్న వారికి సాయం చేయడం, అక్రమ రవాణా, చొరబాట్లను అడ్డుకోవడం వంటివెన్నో వీరి బాధ్యతలు. అలాంటప్పుడు హార్స్ నెవిగేషన్, సమాచారం ఇవ్వడం, టెక్నికల్ అంశాలు, ప్లానింగ్‌లపై అవగాహనతోపాటు నిర్భయంగా అత్యా రిస్క్ తీసుకోవడానికి ఉండేవారి అవసరమే ఎక్కువ వాటిని బిజాత చేయడానికి మన నేవీ 'ఓషన్ సెయిలింగ్ ఎక్స్ పెడిషన్స్' ని ఉంచుతుంది. సముద్ర నౌకాయాన నేవీ సాహసాల్లో భారత ఉనికి ముఖ్యంగా మహిళా శక్తిని తెలియజేయాలన్న ఉద్దేశ్యమూ ఇప్పుడు ఎనిమి భాగమే. ఫలితంగానే లెఫ్టినెంట్ కమాండర్లు దిల్నా, రూపాలతో నావికాసాగర్ పరిక్రమ2. ప్రారంభమైంది. దీనికోసం వీళ్ల మూడేళ్ల కఠినమైన శిక్షణనీ తీసుకున్నారు.

**ఈసారి బృందంగా...** 'సాగర ప్రదక్షిణ' ఇదీ మన సైన్యంలో నారీశక్తిని నిరూపించడానికి ప్రారంభించిన సాహసయాత్రే! అయితే ఈసారి బృందంగా ప్రయాణమయ్యారు. ఆర్మీ, నేవీ, ఎయిర్‌పోర్స్‌కి చెందిన పదిమంది మహిళా అధికారులు భాగమయ్యారు. ఈ ఏడాది సెప్టెంబరులో వీరి యాత్ర ముంబయిలో జరగనుంది. దేశీయంగా నిర్మించిన 50 అడుగుల 'ఐఏఎస్వి త్రివేణి' నౌకలో 9 నెలలపాటు వీరి ప్రయాణం సాగనుంది. సుమారు 26వేల నాటికల్ మైళ్ల చరిత్ర సృష్టించనుండి బృందం. ఇందులో భాగంగా అత్యంత ప్రమాదకరమైనవిగా పేరున్న మూడు గేట్‌కేప్లు... కేప్ లీవిన్, కేప్ హార్న్, కేప్ ఆఫ్ గుడ్ హోప్స్, దక్షిణ మహాసముద్రం, డ్రెక్ పాసేజ్‌లో వీరి ప్రయాణం సాగనుంది

# విశ్వమంతా వ్యాపించి..

**వామనస్వామి, బలి** చక్రవర్తిల కలయిక మహత్తరమైంది. ఆ దేవ దేవుడు అప్పుడు నరసింహుడి రూపం దాలిస్తే.. ఇప్పుడు వామనుడిలా అవతరించాడు. మహాదాత, గొప్ప బలశాలి అయిన బలి.. తన వద్దకు వచ్చిన వామనుడిని సగౌరవంగా స్వాగతించి, సత్కరించాడు. 'బ్రాహ్మణోత్తమా! ఏం కావాలో కోరుకో' అన్నాడు. వామనమూర్తి మూడడుగుల నేల ఇస్తే చాలంటే. అంగీకరించాడు బలి. 'నీ వినాశనం కోసమే విష్ణు మూర్తి మారువేషంలో వచ్చాడు. ఇచ్చిన మాటను వెనక్కి తీసుకో!' అని గురువు శుక్రాచార్యుడు హెచ్చరించినా మాట తప్పలేదు బలి. అప్పుడు స్వామి ఒక అడుగుతో భూమండలాన్ని, రెండో అడుగుతో ఆకాశాన్ని ఆక్రమించాడు. మూడో అడుగును ఆ దానశీలి. శిరసు పైనే మోపి, అధఃపాతాళానికి తొక్క టానికి సిద్ధమయ్యాడు. 'వామన జయంతి'ని కేరళవాసులు 'ఓనమ్'గా వేడుక చేసుకుంటారు. వామనమూర్తి బలిని శిక్షించే ప్రదేశానికి చక్రవర్తి ధర్మపత్ని వింధ్యావలి, ప్రహ్లాదుడు, బ్రహ్మదేవుడు, విచ్చేశారు. బలి తన మనవడే అయినా.. అతడి అహం కారాన్ని అణచివేసిన విష్ణులీలకు ప్రహ్లాదుడు ఆనందించాడు. బలి అర్ధాంగి వింధ్యావలి మాత్రం 'స్వామీ! తాను మాట ఇవ్వకుండా కట్టుబడి, ఎలాంటి సందేహం మూడు లోకాల్నీ ధారదత్తం చేశాడు కదా! మరి అలాంటి నా భర్తను ఎలా శిక్షించావు? ఇది ధర్మమా? అని ప్రశ్నించింది. బ్రహ్మదేవుడు కూడా స్వామీ! బలిచక్రవర్తి సంపదల తృణప్రాయంగా సమర్పించే గొప్పదాత. అటువంటి బలిని శిక్షించటం న్యాయమా? అని సందేహాన్ని వ్యక్తం చేశాడు. అప్పుడా పరంధా ముడు ప్రసన్నవదనంతో ఎవరిపై నేను కరుణ చూపా లని అనుకుంటానో.. ముందుగా వారి సకల సంపదలను హరించే స్తాను. సంసార సంబంధమైన మైకంలో పడి ఎవరు లోకాన్నీ, నన్ను దిక్కిస్తారో అతడు అనేక జన్మలెత్తి అవస్థలు పడతాడు. ధనం, వయసు, రూపం, విద్య, బలం, ఐశ్వర్యం, కర్మల వల్ల వచ్చే గర్వాన్ని చుడండి, ఎలాంటి మాలిన్యం లేనివారిని రక్షిస్తాను. నన్ను నము ్మకున్న ఎన్నడూ లోభం, అభిమానం, సంసారం, వైభవం అనే వాటి వలన చెడిపోరు అని స్పష్టం చేశారు. తాను బంధించినా బలిచక్రవర్తి కోపోద్వేగా లకు లోను కాకుండా నిశ్చలంగా నిలబడటాన్ని చూసి విష్ణుమూర్తి హర్షించాడు. ఆ దానవాగ్రజుని భవిష్యత్తు లో దేవ లోకానికి అధిపతి అయిన దేవేంద్రుణ్ణి చేస్తానన్నాడు. బలిచక్రవర్తి దానవుడైన దేవదేవుడిపై అపార భక్తిని చూపినందుకు స్వామి కృపకు పాత్రుడయ్యాడు.

# పంచరతన్ లడ్డు



కావలసిన **పదార్థాలు:** తెల్ల నువ్వులు: అర కప్పు, అవిసెలు: అర కప్పు, గుమ్మడి గింజలు: అర కప్పు, పొద్దు తిరుగుడు గింజలు: అర కప్పు, సబ్జా: అర కప్పు, ఎండు ద్రాక్ష : ఒక కప్పు, యాలకులు: రెండు లేదా మూడు.

**తయారీ విధానం:** ముందుగా అన్ని రకాల గింజల్నీ విడివిడిగా నూనె లేకుండా దోరగా వేయించుకోవాలి. చల్లారిన తర్వాత మిక్సీ జార్‌లో వేసి మెత్తగా పొడి చేసుకుని చివరగా ఎండుద్రాక్ష, యాలకులు వేసి మరోసారి గ్రైండ్ చేయాలి. మెత్తగా అయిన మిశ్రమాన్ని గిన్నెలోకి తీసుకుని చిన్నచిన్న లడ్డూలు చుట్టుకుంటే సరి.

ఆరోగ్య భాగ్యం

# తీపి రుచి

నాలుకన కొన భాగంలో తీపి రుచిని తెలిపే రుచి మొగ్గలుంటాయి. తీపి తిన్నప్పుడు నోరు తియ్యగా అవు^ంది. స్వీట్‌నెస్ అనేది కాంప్లెక్స్ ఫిజియోలాజికల్ ప్రాసెస్ అని చెప్పవచ్చు. వి రెండు రకాలు అని చెప్పవచ్చు.

**నేచురల్ షుగర్స్ :** గ్లూకోజ్, సేక్రోజ్, ఫ్రక్టోజ్, మాల్టోజ్, లాక్టోజ్ అనే 5 ఎనర్జీని, విటమిన్స్‌ని కల్గి ఉంటాయి. **ఉదా:** ఆపిల్ అరటి, చెర్రీస్, కివి. మాంగో, తేనె, మెలన్స్, బొప్పాయి, పియర్, పీచెస్, ఆప్రికాట్ వంటి పండ్లు. చిలగడ దుంపలు, బీట్‌రూట్, క్యారట్, దొస, ఆలివ్, పొటాటో వంటి కూరగాయలు. జీడి కోకోనట్స్ పిస్తావంటి నట్స్ మొదలైనవి నేచురల్ షుగర్స్. 2. అన్‌నేచురల్ షుగర్స్: వీటిలో కెమికల్ కాంపొడ్స్ అయిన ఆల్డిహైడ్ కీటోన్స్, షుగర్ ఆల్కహాల్ ముఖ్యమైనవి. ఆమినో ఆసిడ్స్‌గల పదార్థాలు అల్‌నైన్, గ్లైసిన్, సెరీన్. ఉదా: కాండ, ఫ్రూట్ జ్యూస్, కేక్, కుక్కీస్. ఆర్టిఫిషియల్ స్వీటెనర్స్ : దీన్నే షుగర్ సబ్‌స్టిట్యూట్స్ లేదా ఫుడ్ అడిటివ్స్ అంటారు. వీటినే కృత్రిమ చక్కెర పదార్థాలు అంటారు. ఉదా: ఆస్పా ట్రైమ్, ఎసిసల్ఫేమ్ శాక్రిన్, సూక్రలోస్, మిరాక్యులిన్, స్టీవియా. దీనిలో ఎటువంటి కేలరీలుండవు. నెగటివ్ ఎఫెక్ట్స్ కల్గి ఉంటాయి. ఇది మాములు షుగర్ కన్నా 600 రెట్లు ఎక్కువ తీపిగా ఉండడం వల్ల ఆరోగ్యంపై విపరీత మైన ప్రభావాన్ని చూపుతుంది. దీనివల్ల కేన్సర్స్ ఎక్కువగా వచ్చే అవకాశముంది. రెండు మొక్కల ప్రోటీన్స్ మిరకుయలిన్, కురుక్కులిన్ పుల్లని ఆహారమైన తీపి రుచిని కల్గిస్తాయి.

**కారణాలు :** చక్కెర శరీరానికి శీఘ్రశక్తిని అందించే ఒక సాధారణ కార్బోహైడ్రేట్. ఇది వాత పిత్తాన్ని తగ్గించి, కఫాన్ని ఎక్కువ చేస్తుంది. కీటోజెనిక్ డైట్‌ని తీసుకున్న, శ్వాసనాళాల్ని ప్రభావితం చేసే అంటు వ్యాధులు వచ్చిన తక్కువ కార్బోహైడ్రేట్స్ తీసుకోవడం వల్ల జలుబు, ఫ్లూ, సైనస్ ఇన్ఫెక్షన్స్, డయాబెటిస్, థైరాయిడిజమ్, వచ్చినపుడు లాలాజలంలో అధిక గ్లూకోజ్ ఉంటుంది. న్యూరాలాజికల్ కండీషన్స్, నర్వ్‌డామేజ్, మూర్ఛలు, స్ట్రోకో ఆసిడ్ రిఫ్లెక్స్ ఉన్న గర్భధారణలో హార్మోనల్ ఇంబాలెన్స్, విటమిన్ల లోపం కల్గి కీమో థిరపీ వల్ల మందుల వాడకం, వల్ల లంగ్, కోలన్ కేన్సర్, చెవి ఇన్ఫెక్షన్, బి12, జింక్ లోపాలు, చిగుళ్ళ వాపు ఉన్న కొన్ని మందుల సైడ్‌ఎఫెక్ట్స్ వల్ల, పెగార్స్, ముక్కు, గొంతు ఇన్ఫెక్షన్స్, దంత సమస్యలున్న, రసాయనాల వాడకం వల్ల సుడోమొనాస్ బాక్టీరియా ఇన్ఫెక్షన్ వల్ల నోటిలో తీపి రుచి వస్తుంది. స్ట్రెస్‌లో గ్లూకో కార్టికాయిడ్స్ వల్ల డైరక్ట్‌గా టెస్ట్ రిసెప్టర్స్‌పై పని చేయడం వల్ల. కిడ్నీ, లివర్ డిస్‌ఫంక్షన్స్ వల్ల, ఆసిడోసిస్ వల్ల రుచిలో తేడా వస్తుంది. కొన్ని రకాల పురుగుల మందులు, స్మోకింగ్ చేయడంవల్ల 30% జెనిటిక్‌గా టిఏఎస్1 ఆర్, టిఏఎస్1 ఆర్2, టిఏఎస్1 ఆర్3 జీన్స్ వల్ల, ఎన్విరాన్‌మెంటల్ ఫ్యాక్టర్స్ వల్ల తీపి రుచిలో తేడాలుంటాయి.



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

# 'మన శంకర వర ప్రసాద్ గారు' సక్సెస్ పార్టీ




మెగాస్టార్ చిరంజీవి మెగా ఎంటర్‌టైనర్ 'మన శంకర వరప్రసాద్ గార్ధు అద్భుత విజయాన్ని నమోదు చేసుకుంది. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం కేవలం రెండు రోజుల్లోనే రికార్డులను బద్దలు కొట్టి, సంచలనాత్మకంగా 100 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా 120 కోట్లు వసూలు చేసింది. ఇండియాలో ద్భుతమైన జోరును కొనసాగిస్తూ, ఉత్తర అమెరికాలో 2 మిలియన్ డాలర్ల మైలురాయికి చేరువవుతున్న తరుణంలో మెగాస్టార్ ఇంట్లో వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ బ్లాక్‌బస్టర్ విజయాన్ని పురస్కరించుకుని, చిరంజీవి తన హైదరాబాద్ నివాసంలో ఒక గ్రాండ్ పార్టీని ఇచ్చి, ఆ సాయంత్రాన్ని సంక్రాంతి వేడుకల కొనసాగింపుగా మార్చారు. తారల సందడితో కూడిన వేడుకకు రామ్ చరణ్, వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెలతో పాటు పలువురు హాజరయ్యారు. ఈ వేడుకను విజయోత్సవంగా మాత్రమే కాకుండా ముందస్తు భోగి, సంక్రాంతి సంబరాలుగా ఆనందంగా జరుపుకున్నారు. టీంలో కనిపించిన ఐక్యత, సినిమాకు లభిస్తున్న డ్రీమ్ రన్ కలిసి ఈ వేడుక మెగా మెమరబుల్ మూమెంట్‌గా నిలిచింది.

# 'నాగబంధం' ఫస్ట్ లుక్ విడుదల



ఈ సమ్మర్ లో పాన్‌ఇండియా థియేటర్లలో రిలీజ్ అభిషేక్ నామా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మైథలాజికల్ యాక్షన్ డ్రామా 'నాగబంధం', విరాట్ కర్ణ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం, ప్రొడక్షన్ చివరి దశకు చేరుకుంది. ఈ చిత్రం ఇప్పటికే తన గ్రాండ్ స్కేల్, ఆధ్యాత్మిక కథాంశంతో సంచలనం సృష్టిస్తుండగా, ఇప్పుడు చిత్ర బృందం హీరోయిన్ నభా నటేష్ ను పార్వతి పాత్రలో పరిచయం చేస్తూ ఆకట్టుకునే ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా విడుదల చేసిన ఈ పోస్టర్‌లో, నభా నటేష్ అద్భుతమైన, సాంప్రదాయ లుక్ లో కనిపిస్తుంది. హుందాతనం, పవిత్రత, ఆధ్యాత్మికత వెదజల్లుతోంది. ఆమె ముఖంలో కనిపించే ఆత్మీయమైన భావం, భక్తి, పురాణాల మూలాల నుంచి పుట్టిన పాత్రను సూచిస్తుంది. పోస్టర్‌కు మరింత వైభవాన్ని జోడిస్తూ ఆమె చేయి సమీపంలో నీలి రంగు పక్షి దర్శనమిస్తుంది. పక్కనే రాజసంగా నిలిచిన నెమలి, వెనుక కనిపించే ఆలయ నేపథ్యం ఈ అన్నీ పాత్రను అద్భుతంగా ఆవిష్కరిస్తున్నాయి. ఐశ్వర్య మీనన్ మరో కథానాయికగా నటిస్తుండగా, జగపతి బాబు, జయప్రకాష్, మురళి శర్మ, బి.ఎస్. అవినాష్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నాగబంధం భారతదేశంలోని పురాతన విష్ణు దేవాలయాల నేపథ్యంలో సాగుతుంది. ఈ కథాంశం నాగబంధం సంప్రదాయంలోని పవిత్ర రహస్యాలను అన్వేషిస్తుంది,

# తెర

# 'ఎల్లమ్మ' తో దేవి శ్రీ హీరోగా అరంగేట్రం




అద్భుతమైన కథలని ఎన్నుకునే విజనరీ స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు, బలగం ఫేమ్ డైరెక్టర్ వేణు యెల్దండి దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మక చిత్రంఖి 'ఎల్లమ్మ'ను రూపొందిస్తున్నారు. జాతీయ అవార్డు గెలుచుకున్న తొలి చిత్రంతో దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందిన వేణు పవర్ ఫుల్, ఆధ్యాత్మికతతో నిండిన కథని సిద్ధం చేశారు. ప్రతిష్టాత్మక శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌లతో దశాబ్దాలుగా సంగీత ప్రపంచాన్ని ఏలిన రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ కెమెరా ముందు అడుగుపెడుతున్నాడు. ఈ చిత్రంతో హీరోగా అరంగేట్రం చేయడం ఎక్సయిట్మెంట్ ని మరోస్థాయికి తీసుకెళ్ళింది. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఈ అరంగేట్రానికి ఆయన ఎంచుకున్న సబ్జెక్ట్ ఆయన ఎనర్జీ, క్రియేటివ్ పర్స నాలిటీకి పర్ఫెక్ట్ యాప్ట్. ఇందులో హీరోగా నటించడమే కాకుండా చిత్రానికి సంగీతాన్ని కూడా డిఎస్‌పినే అందిస్తున్నారు. ఎల్లమ్మ సినిమా దైవిక శక్తి నేపథ్యంగా, స్థానిక సంప్రదాయాలు, జానపద విశ్వాసాలు, ఆధ్యాత్మిక భావాన్ని బలంగా ప్రతిబింబించేలా రూపొందుతోంది. మకర సంక్రాంతి శుభ సందర్భంగా విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమా మిస్టికల్ వరల్డ్‌కు అద్భుతంగా పరిచయం చేసింది. తుఫాను నడుమ, చెట్టుకు ఆనించి ఉన్న కొడవలి పక్కన, ఒంటి మీద చొక్కా లేకుండా ఒక వ్యక్తి నడుముకు డోలు కట్టుకొని రాయిపై కూర్చుంటాడు. వెనుక నుంచి తేలుతూ వచ్చిన వేపాకు అతని వెనుక నెమ్మదిగా వాలుతుంది. అతను తిరిగే క్షణంలో.. పర్శిగా దేవి శ్రీ ప్రసాద్ కనిపించడం అదిరిపోయింది.

# 'పల్నాడు' టైటిల్ పోస్టర్ రిలీజ్



రోహిత్ వర్మ వర్మ హీరోగా గోవింద రెడ్డి చందా దర్శకత్వంలో క్రేజీ కింగ్స్ స్టూడియోస్ లిలిశ బ్యానర్ పై ఓ యాక్షన్ ఎంటర్టైనర్ రూపొందుతోంది. రియా సుమన్ హీరోయిన్ గా నటిస్తున్నారు. అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు అందించిన మేకర్స్ ఈ సినిమా టైటిల్ ని రివిల్ చేశారు. ఈ చిత్రానికి ఖిపల్నాడుఖి అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. ఎగిరే నిప్పురవ్వల బ్యాక్ డ్రాప్ లో హీరో మండుతున్న కర్రని పట్టుకొని, పవర్‌ఫుల్ ఇంటెన్స్ గా కనిపించిన టైటిల్ లుక్ పోస్టర్ సినిమాపై క్యురియాసిటీ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో హరీష్ ఉత్తమన్, నవీన్ నేని, వినోద్ కుమార్, దేవి ప్రసాద్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. మెలోడీ బ్రహ్మ మణిశర్మ మ్యూజిక్ అందిస్తున్నారు. రవికుమార్.వి డీవోపీ, ఎడిటర్ చోటా కె ప్రసాద్. నటీనటులు: రోహిత్ వర్మ, రియా సుమన్, హరీష్ ఉత్తమన్, నవీన్ నేని, వినోద్ కుమార్, దేవి ప్రసాద్, నిఖిల్ దేవదూల, అక్షర నల్లా, బలగం సంజయ్, టెంపర్ వంశీ, శ్రవణ్, శుభోదయం సుబ్బారావు, నాగ మహేష్, శంకర్ మహంతి, సురభి ప్రభావతి, తాగుబోతు రమేష్

# 'కటాలన్' సెకండ్ షాకింగ్ లుక్ రిలీజ్



క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై షరీఫ్ మహమ్మద్ నిర్మించిన గ్రాండ్ యాక్షన్ థ్రిల్లర్ 'కట్టాలన్' సెకండ్ లుక్ పోస్టర్‌ను లాంచ్ చేశారు. ప్రేక్షకులను ఉర్రూతలూగించిన ఫస్ట్ లుక్ తర్వాత, రెండవ లుక్ మరింతగా ఆశ్చర్యపరిచేలా రూపొందించారు. ఏనుగుల వేట నుండి ప్రేరణ పొందిన ఉత్కంఠభరితమైన మాస్ యాక్షన్‌ను సూచిస్తూ, ఈ పోస్టర్ మలయాళ సినిమా చరిత్రలో మునుపెన్నడూ చూడని మాస్ అవతార్‌లో ఆంటోనీ వర్గీస్‌ను పరిచయం చేస్తుంది. సినిమా టైటిల్‌కు తగ్గట్టుగానే, ఆంటోనీ వర్గీస్‌ను ఫస్ట్ లుక్ లోనూ, తాజాగా విడుదలైన సెకండ్ లుక్‌లోనూ పవర్ ఫుల్ లుక్‌లో చూపించారు. మలయాళ సినిమా చరిత్రలోనే బిగ్గెస్ట్ రిలీజ్‌గా నిలవనున్న 'కటాలన్', మే 14, 2026న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ చిత్రానికి నూతన దర్శకుడు పాల్ జార్జ్ దర్శకత్వం వహించారు. షరీఫ్ మహమ్మద్ నిర్మించిన పాన్‌ఇండియన్ బ్లాక్‌బస్టర్ యాక్షన్ థ్రిల్లర్ 'మార్కో' తర్వాత క్యూబ్స్ ఎంటర్‌టైన్ మెంట్స్ నుండి వస్తున్న మూవీ. మాస్ అప్పీల్ , యాక్షన్ పరంగా ఈ సినిమా 'మార్కో'ను అధిగమించాలని లక్ష్యంగా పెట్టుకుందని పోస్టర్లు సూచిస్తున్నాయి. ఈ చిత్రం మొదటి టీజర్ జనవరి 16న విడుదల కానుంది.

# సాయి దుర్గతేజ్ స్పెషల్ పోస్టర్



మెగా సుప్రీం హీరో సాయి దుర్గతేజ్ ప్రతిష్టాత్మక పాన్‌ఇండియా పీరియడ్ యాక్షన్ డ్రామా ఎస్‌వైజి (సంబరాల యేటిగట్టు) నుంచి సంక్రాంతి సందర్భంగా అద్భుతమైన కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ చిత్రానికి రోహిత్ కెపి దర్శకత్వం వహిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ హనుమాన్ అందించిన బ్యానర్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్ మెంట్ పై కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. తాజాగా రివీల్ చేసిన పోస్టర్ లో సాయి దుర్గతేజ్ రస్టిక్ అవాతర్ అదరగొట్టారు. పోస్టర్ సాయి తేజ్‌ను విలేజ్ లుక్‌లో ప్రజెంట్ చేస్తోంది. బూడిద రంగు చొక్కా, సాంప్రదాయ పంచె కట్టు ధరించి, గ్రామీణ నేపథ్యంలో చెప్పులు లేకుండా నడుస్తూ, తెల్లటి ఎద్దును సున్నితంగా నడిపిస్తున్నట్లు కనిపించడం ఆకట్టుకుంది. గుబురు గడ్డం, తీక్షణమైన చూపు, చిరునవ్వు ఈ మూడు కలిసి ఆయన లుక్ అదిరిపోయిందిబీ ఈ పాత్ర కోసం సాయి దుర్గ తేజ్ కంప్లీట్ గా ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. చిత్రంలో ఇప్పటివరకూ ఎన్నడూ చూడని అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలు చేయను న్నారు. ఇప్పటికే విడుదలైన అసుర ఆగమన గ్లింప్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.



# అండర్19 ప్రపంచ కప్‌లో భారత్ ఘన విజయం

**న్యూఢిల్లీ:** అండర్19 పురుషుల ప్రపంచ కప్‌ను భారత్ విజయంతో ప్రారంభించింది. తొలి మ్యాచ్‌లో ఆ జట్టు అమెరికాను 6 వికెట్ల తేడాతో ఓడించింది. బులవాయోలో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్, అమెరికాను 107 పరుగులకే ఆలౌట్ చేసింది.ఆ తర్వాత టీమిండియా కేవలం 17.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది. అమెరికా 39 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పేలవమైన ఆరంభాన్ని సాధించింది. అమ్రీందర్ గిల్ (1), సాహిల్ గార్గ్ (16), ఉత్కర్ష్ శ్రీవాస్తవ (0), అర్జున్ మహేష్ (16), అమోఘ్ అరెపల్లి (3) విఫలమయ్యారు. ఆ తర్వాత అద్నీత్ జాంబ్ 18 పరుగులు చేసి జట్టు స్కోరును 50 దాటించాడు. చివరికి నితీష్ సుడిని 36 పరుగులతో జట్టును 35.2 ఓవర్లలో 107 పరుగులకు చేర్చాడు. భారత్ తరపున హెనిల్ పటేల్ 5 వికెట్లు పడగొట్టాడు. వైభవ్ సూర్యవంశీ, దీపేష్ దేవేంద్రన్, ఆర్ఎస్ అంబ్రిస్, ఖిలాన్ పటేల్ తలా ఒక వికెట్ పడగొట్టారు. ఇక 108 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. వైభవ్ సూర్యవంశీ కేవలం రెండు పరుగులకే ఔటయ్యాడు. అమెరికన్ పేసర్ రిత్విక్ అప్పిడి బౌలింగ్‌లో బౌలింగ్ వేశాడు. వర్షంతో ఆట నిలిచిసే సరికి భారత్ నాలుగు ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 21 పరుగులు చేసింది. తిరిగి ప్రారంభమైనప్పుడు, జట్టుకు 96 పరుగుల సవరించిన లక్ష్యాన్ని ఇచ్చారు. కెప్టెన్ ఆయుష్ మాత్రే (19), వేదాంత్ త్రివేది (2) విహాన్ మల్హోత్రా (18) ఔటయ్యారు. ఆ తర్వాత వికెట్ కీపర్ అభిజ్ఞాన్ కుందు కనిష్క్ చౌహాన్‌తో కలిసి 18వ ఓవర్‌లో జట్టుకు విజయాన్ని అందించాడు. కుందు 42, కనిష్క్ 10 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. అమెరికా తరపున రిత్విక్ అప్పిడి 2,రిషబ్ సింపి, ఉత్కర్ష్ శ్రీవాస్తవ తలా ఒక వికెట్ తీసుకున్నారు.



6 వికెట్ల తేడాతో అమెరికా చిత్తు

# న్యూజిలాండ్‌పై ఓటమి: టీమిండియా పోస్టుమార్టం

## బ్యాటింగ్ వైఫల్యం

## చేతులెత్తేసిన స్పిన్నర్లు

## కెప్టెన్ గిల్ వ్యూహాత్మక తప్పిదం



**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్ జట్టుతో జరిగిన రెండో వన్డేలో ఆతిథ్య భారత్ ఊహించని పరాజయాన్ని మూటగట్టుకోవడంతో భారత్ క్రికెట్ బోర్డు పోస్టుమార్టం చేస్తోంది. బ్యాటింగ్‌లో టాపార్డర్ వైఫల్యం, బౌలింగ్‌లో స్పిన్నర్ల ప్రభావం లేకపోవడం, కెప్టెన్సీలో అనుభవలేమి వెరసి భారత్‌ను ఓటమి పాలు చేశాయి. భారత్ ఓటమికి తొలి అడుగు బ్యాటింగ్‌లోనే పడింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్, ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, రోహిత్‌ల పుణ్యమా అని వికెట్ నష్టపోకుండా 70 పరుగులు చేసింది. కానీ ఆ తర్వాతే అసలు కథ మొదలై కేవలం 48 పరుగుల్లో 4 కీలక వికెట్లు కోల్పోయింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వంటి దిగ్గజాలు తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరడం జట్టును దెబ్బతీసింది. హాఫ్ సెంచరీతో మంచి టచ్‌లో కనిపించిన కెప్టెన్ గిల్, దానిని భారీ సెంచరీగా మార్చడంలో విఫలమయ్యాడు. ఒక దశలో 250 పరుగులు కూడా కష్టమనుకున్న స్థితిలో కేఎల్ రాహుల్ (112 నాటౌట్) ఒంటరి పోరాటం చేసి జట్టుకు 284 పరుగుల గౌరవప్రదమైన స్కోరును అందించాడు. కానీ ఈ పిచ్‌పై అది ఏమాత్రం సరిపోలేదని తేలిపోయింది. ఇక కెప్టెన్ గిల్ వ్యూహాత్మక తప్పిదం మరో కారణం. ఫీల్డింగ్ సమయంలో కెప్టెన్‌గా గిల్ తీసుకున్న కొన్ని నిర్ణయాలు జట్టుపై ఒత్తిడిని తగ్గించాయి. న్యూజిలాండ్ 46 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్నప్పుడు, భారత్ అటాకింగ్ బౌలింగ్‌ను కొనసాగించాల్సింది. 13వ ఓవర్లో ప్రసిద్ధ్ కృష్ణ వికెట్ తీసిన తర్వాత, తదుపరి ఓవర్లో సీనియర్ పేసర్లు సిరాజ్ లేదా హర్షిత్ రాణాను ప్రయోగించి ఉంటే కివీస్‌పై పట్టు బిగించే అవకాశం ఉండేది. అనుభవం లేని నితీష్‌కి బౌలింగ్ ఇవ్వడం కివీస్ బ్యాటర్లు డారిల్ మిచెల్, విల్ యంగ్‌లకు వరమైంది. వారు స్వేచ్ఛగా షాట్లు ఆడి క్రీజులో నిలదొక్కుకున్నారు. అక్కడి నుండే మ్యాచ్ భారత్ చేతుల్లోంచి జారిపోయింది. అలాగే స్పిన్నర్లు చేతులెత్తేశారు. భారత గడ్డపై టీమిండియాకు బలం స్పిన్ బౌలింగ్. కానీ ఈ మ్యాచ్‌లో అదే బలహీనతగా మారింది. చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ కెరీర్‌లోనే అత్యంత పేలవమైన ప్రదర్శన ఇచ్చాడు. 10 ఓవర్లలో ఏకంగా 82 పరుగులు ఇచ్చి కేవలం ఒకే వికెట్ తీశాడు. సీనియర్ ఆటగాడు అయిన రవీంద్ర జడేజా కూడా కివీస్ బ్యాటర్లను కట్టడి చేయలేకపోయాడు. 8 ఓవర్లలో 44 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ప్రత్యర్థి బ్యాటర్లు భారత స్పిన్నర్లను ఏమాత్రం భయం లేకుండా స్వీప్, రివర్స్ స్వీప్ షాట్లతో చెడుగుడు ఆడుకున్నారు. ఈ స్పిన్నర్లు తమ ప్రభావాన్ని చూపలేకపోవడంతోనే టీమిండియా పరాజయం పాలైంది.





# మహిళల ప్రీమియర్ లీగ్‌లో యుపి తొలి విజయం


## ముంబైపై 7 వికెట్ల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్–2026లో యూపీ వారియర్జ్ తొలి విజయం నమోదు చేసింది. డిఫెండింగ్ ఛాంపియన్స్ ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్లు తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై నాట్ సీవర్ బ్రంట్ (65) అర్ధ సెంచరీతో రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 161 పరుగులు చేసింది. అమన్‌జోత్ కౌర్ (38), నికోలా క్యారీ (32 నాటౌట్) ఓ మోస్తరు ఇన్నింగ్స్ ఆడారు. ఈ ఎడిషన్‌లో అద్భుతంగా రాణిస్తున్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (16) ఈ మ్యాచ్‌లో తక్కువ స్కోరుకే ఔటయింది.

వారియర్జ్ బౌలర్లలో శిఖా పాండే, దీప్తి శర్మ, సోఫీ ఎక్లేస్టోన్, ఆశా శోభన తలో వికెట్ తీశారు. అనంతరం ఓ మోస్తరు లక్ష్యఛేదనలో ఆది నుండే నిలకడగా ఆడిన వారియర్జ్ 18.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి గెలుపు తీరాలు చేసింది. ఒత్తిడిలో హార్లీన్ డియోల్ ( 39 బంతుల్లో 64 నాటౌట్, 12 ఫోర్లు) అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి వారియర్జ్‌ను గెలిపించింది. ఆమెకు లాన్నింగ్ (25), లిచ్‌ఫీల్డ్ (25), క్లో ట్రాయాన్ (27 నాటౌట్) సహకరించారు. ఇక ముంబై బౌలర్లలో నాట్ సీవర్ బ్రంట్ 2 వికెట్లు, అమేలియా కేర్ ఒక వికెట్ తీశారు.

# ప్రో రెజ్లింగ్ లీగ్.. పంజాబ్ రాయల్స్ విక్టరీ

## యుపి డామినేటర్స్ 5–4తో ఓటమి



**న్యూఢిల్లీ:** ఐదవ ఎడిషన్ ప్రో రెజ్లింగ్ లీగ్–2026 పంజాబ్ రాయల్స్ విజేతగా నిలిచింది. యూపీ డామినేటర్స్‌పై 5–4 తేడాతో విజయం సాధించి రెండు పాయింట్లు సాధించింది. పురుషుల విభాగంలోని ఈ మ్యాచ్‌లో పంజాబ్ రాయల్స్‌కు బలమైన ఆరంభం లభించింది. చంద్రమోహన్ (74 కిలోలు) అర్మేనియాకు చెందిన యుపి డామినేటర్స్ అర్మాన్ ఆండ్రియా స్యాన్‌ను ఓడించాడు. ప్రారంభ సమయం 2–2తో సమానంగా ఉంది. రెండవ పీరియడ్‌లో మోహన్ పవర్ మినిట్ సమయంలో ఆటతీరు మారిపోయింది. వరుసగా రెండు మలుపులు సాధించి ఎనిమిది పాయింట్లు సాధించింది. గాయం తర్వాత ఆండ్రియాస్యన్ ఆటను కొనసాగించలేకపోయాడు. దీంతో మోహన్ 12–5తేడాతో విజయం సాధించాడు. మ్యాచ్ లోని రెండవ బౌట్‌లో (పురుషుల విభాగంలో 86 కిలోల విభాగంలో) డామినేటర్స్‌కు చెందిన టారియెల్ గఫ్రిందాష్విలిని మైఖైలోవ్ వాసిల్ 5–3తో ఓటమి చెందాడు. ఇక మహిళల విభాగంలో పోలిష్ రెజ్లర్ రోక్సానా జసినా (మహిళలు 57 కిలోలు) తన అనుభవాన్ని ప్రదర్శించి యుఎస్‌ఎకి చెందిన బ్రిడ్జెట్ మేరీ డ్యూటీపై 13–6 తేడాతో విజయం సాధించింది. పంజాబ్ రాయల్స్ విలువైన విజయంతో 2–1 ఆధిక్యాన్ని సాధించింది. పంజాబ్‌కు చెందిన చిరాగ్ చికర (పురుషులు 57 కిలోలు) రాహుల్ దేస్వాల్‌పై 10–5 తేడాతో విజయంసాధించాడు. యుపి డామినేటర్స్ నిషా దహియా (62 కిలోల మహిళలు) మ్యాచ్‌లో అత్యంత ఆధిపత్య ప్రదర్శన ఇచ్చింది. పంజాబ్ రాయల్స్ కెప్టెన్ అనా గొడినెజ్‌ను టెక్నికల్ ఆధిపత్యంతో 22–4తో ఓడించింది. నిషా మొదటి పీరియడ్‌లో 12–0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

# ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్ షిప్స్: స్వర్ణంతో మెరిసిన తాన్య



**న్యూఢిల్లీ:**ఇంటర్ యూనివర్శిటీ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్–2026లో తాన్యా చౌదరి మహిళల హ్యామర్ త్రో జాతీయ రికార్డును అధిగమించింది. శుక్రవారం జరిగిన ఈ పోటీల్లో తాన్యా 65.60 మీటర్లు దూకి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. నందిని (61.84 మీ) మరియు గ్రిమా (56.46 మీ) తర్వాతి స్థానంలో నిలిచారు. తాన్యా దూరం సరితా సింగ్ 65.25 మీటర్ల కంటే 35 సెం.మీ. మెరుగ్గా ఉంది, ఇది 2017 నుండి ఈ ఈవెంట్‌లో ప్రస్తుతం ఉన్న జాతీయ రికార్డు. ఇంటర్ యూనివర్శిటీ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లలో తాన్యా అత్యుత్తమ ప్రదర్శన నిర్వహించింది. గత ఏడాది ఆగస్టులో ఆమె వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన 63.91 మీటర్ల కంటే ఇది భారీ మెరుగుదల. కాగా తాన్యా 2023లో హాంగ్‌జౌలో జరిగిన ఆసియా క్రీడలలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది, 60.50 మీటర్ల ఉత్తమ ప్రయత్నంతో ఏడవ స్థానంలో నిలిచింది.

# నష్టాల నుంచి ఈక్విటీ సూచీల రికవరీ

## ఐటి, బ్యాంకింగ్ సేవల సూచీలు మద్దతు



వాణిజ్యం

**న్యూఢిల్లీ, జనవరి 16:** బెంచ్‌మార్క్ ఈక్విటీ సూచీలు వారాంతంలో స్వల్పలాభాలతో ముగిసాయి. రెండురోజుల నష్టాలనుంచి కొద్దిగా రికవరీ కనిపించింది. ఐటి స్టాక్స్‌లో కొనుగోళ్లు పెరిగాయి. డిసెంబరు త్రైమాసికం ఫలితాలు ఇన్వెస్టర్లకు కొంత ఊత్సాహాన్నిచ్చాయి. ఐటి షేర్లు ఎంపికచేసిన బ్యాంకింగ్ స్టాక్స్‌తో నిఫ్టీ 25,560 స్థాయికి పైబడింది. మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి శివసేన కూటమి ఆధిక్యంతో రావడం కొంత ఇన్వెస్టర్లకు భరోసా ఇచ్చింది. రాజకీయ సుస్థిరత కనిపించడంతో కొనుగోళ్లుపెరిగాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 187.64 పాయింట్లుపెరిగి 83,570.35 పాయింట్లు వద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ 50 సూచీ 28.75 పాయింట్లుపెరిగి 25,694.35 వద్ద ట్రేడింగ్ ముగించింది. ఇన్ఫోసిస్ 5.58శాతం, ఎస్‌బిఐ 1.19శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.55శాతం చొప్పున పెరిగాయి. ఇక బిఎస్‌ఇలో మిడ్‌క్యాప్ 0.15శాతం,పెరిగితే స్మాల్‌క్యాప్‌సూచీ 0.45 శాతం క్షీణించింది. మార్కెట్లపరంగా బిఎస్‌ఇలో 1875 కంపెనీలషేర్లు పెరిగాయి. 2359 షేర్ల క్షీణించగా 163 కంపెనీలషేర్లు స్థిరంగా కొనసాగాయి. ఇకడాలరుతో రూపాయి మారకం విలువలు 90.84రూపాయలుగా కొనసాగింది. ఎంసిఎక్స్‌లో గోల్డ్‌ఫ్యూచర్స్ ఫిబ్రవరి 5నాటి సెటి ల్‌మెంట్లు 1,43,194గా కొనసాగాయి. కమోడిటీ మార్కెట్లపరంగా బ్రెంట్ ముడిచమురు మార్చినెల సెటిల్‌మెంట్లు 50 సెంట్లు లాభపడి బ్యారెల్‌కు 64.26 డాలర్లుగా కొనసాగింది. ఇక కంపెనీలపరంగాచూస్తే విప్రో 2.73శాతం పెరిగితే ఎల్అండ్‌టి టెక్నాలజీషేర్లు 7.67శాతం క్షీణించాయి. ఎలటి మైండ్‌ట్రీ 4.46 శాతం పెరిగింది. ఏంజెల్‌వన్ 9.14 శాతం, సౌత్ ఇండియన్ బ్యాంకు 3.68శాతం ఫెడరల్ బ్యాంక్ ఫైనా న్షియల్ సర్వీసెస్ 9.50 శాతం, ప్రెస్టిజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ 1.80శాతం, అహ్లూ వాలియా కాంట్రాక్టులు 1.17శాతం, ఆనంద్‌రాఠి షేర్లు 3.35శాతం పెరిగితే నెల్కో 4.10శాతం చొప్పున క్షీణించాయి. అలాగే స్టెర్లింగ్ అండ్ విల్సన్ రెన్యూవబుల్ ఎనర్జీ 5.90శాతం పెరిగింది.

# సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లాభాలు రూ.1263 కోట్లు





**ముంబయి, జనవరి 16:** ప్రభుత్వరంగంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నికరలాభాల్లో 32శాతం వృద్ధి నమోదుచేసింది. మూడో త్రైమాసికంలో రూ.1263 కోట్లు ఆర్జించింది. రానిబాకీలు తగ్గించడంలో గణనీయమైన ప్రగతి కనిపించడంతో నికరలాభాలు పెరిగాయి.గత ఏడాది ఇదేకాలంలో కేవలం 959 కోట్లుమాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయవనరులు రూ.10,969 కోట్లు ఆర్జించింది. గత ఏడాది రాబడులు రూ.9739 కోట్లతోపోలిస్తే గణనీయంగాపెరిగాయి. బ్యాంకు వడ్డీ రాబడులు కూడా రూ.9033 కోట్లుగా ఉన్నాయి. నికరవడ్డీ మార్జిన్‌కూడా 2.96శాతంగా ఉంది. బ్యాంకు నిర్వహణ లాభం కూడా మెరుగుపడి 2293 కోట్లకు చేరుకుంది. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 2.7శాతానికి తగ్గాయి. నికర నిరర్థక ఆస్తులు కూడా 0.45శాతానికి చేరాయి.దీనితో రానిబాకీలకోసం బ్యాంకు 276 కోట్లు కేటాయించింది. బ్యాంకు క్యాపిటల్ అడక్వేసీ రేషియో స్వల్పంగా మారింది. 16.13శాతంగా ఉంది. బ్యాంకు కేటాయింపుల నిష్పత్తి మెరుగుపడి 96.69శాతంగా ఉంది. బ్యాంకు మొత్తం బిజినెస్ 7,74,106 కోట్లుగా ఉంది. స్థూల అడ్వాన్సులు రూ.52,752కోట్లుపెరిగి రూ.3,23,531కోట్లుగా ఉన్నాయి. మొత్తం బ్యాంకు డిపాజిట్లు కూడా రూ.4,50,575కోట్ల వరకూ ఉన్నట్లు బ్యాంకు ప్రకటించింది. వార్షికపద్ధతిలో 13.24శాతంపెరిగినట్లు తేలింది. మూడు త్రైమాసికాలవారీగాచూస్తే నికరలాభాలు రూ.3644 కోట్లు, రూ.2752కోట్లుగా ఉన్నాయి. మొత్తం రాబడులు రూ.31,593 కోట్లుగా ఉన్నాయని బ్యాంకు ప్రకటించింది.



# టెక్ మహీంద్ర నికరలాభం రూ.1122 కోట్లు

**ముంబయి, జనవరి 16:** టెక్ మహీంద్ర కంపెనీ మూడో త్రైమాసికంలో నికరలాభం 1122 కోట్లు ఆర్జించినట్లు వెల్లడించింది. గత ఏడాది ఇదేకాలంలో 983.2కోట్లతో పోలిస్తే 14 శాతం పెరిగిందని తెలిపింది. క్రమానుగతంగాచూస్తే 1194 కోట్లుగా ఉంది. కంపెనీ రాబడులు 8.34శాతం పెరిగి 14,393 కోట్లుగా ఉన్నాయి. గత ఏడాది ఇదే కాలంతోపోలిస్తే 2.85శాతంపెరిగింది. కంపెనీ ప్రతి వాటాకు 12.64 రూపాయలు రాబడులు వచ్చినట్లు వెల్లడించింది. కంపెనీ సిఇఒ ఎండి మోహిత్‌జోషి మాట్లాడుతూ ఆర్థిక ఫలితాలు కంపెనీ ఆర్థికపరిపుష్టిని ప్రతిబింబిస్తున్నాయని తొమ్మిదో క్వార్టర్‌లోకూడా మార్జిన్ విస్తరించిందని, నగదు సమీకరణలో కూడా పరిపుష్టి నెలకొన్నదని అన్నారు. వర్కింగ్ క్యాపిటల్ కొరతలేని విధంగా సమీకరించుకున్నట్లు తెలిపారు. 2027 ఆర్థికసంవత్సరంలో మరింత మెరుగుపడాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు సిఎఫ్ఒ రోహిత్ ఆనంద్ వెల్లడించారు. టెక్ మహీంద్రషేర్లు 1672 చొప్పున కొనసాగాయి. ఎన్ఎస్ఇలో ఈ షేర్లు 83.50 రూపాయలు పెరిగాయి.

# టాటా టెక్నాలజీస్ రాబడులు రూ.1365.73కోట్లు

**ముంబయి, జనవరి 16:** గ్లోబల్ ఇంజినీరింగ్ ఉత్పత్తులు, డిజిటల్ సేవల సంస్థ టాటా టెక్నాలజీస్ శుక్రవారం తన నికరలాభాల్లో భారీ క్షీణత నమోదుచేసింది. 96శాతం క్షీణించి నికరలాభం మూడోత్రైమాసికంలో రూ.6.64 కోట్లుగా ఉంది. కంపెనీ గత ఏడాది ఇదేకాలంలో రూ.168.64 కోట్లు ఆర్జించింది. రాబడులు ఈ త్రైమాసికంలో రూ.1365.73 కోట్లుగా ఉన్నాయి. మొత్తం వ్యయాలు కూడా రూ.1119.31 కోట్లనుంచి రూ.1217.99 కోట్లవరకూ వెళ్లాయి. కంపెనీకి కొత్త లేబర్‌కోడ్ అమలు ద్వారా రూ.114 కోట్లు అదనపు భారం పడిందని, వేతన నిర్వచనంలో వచ్చినతేడాలవల్ల కొంతమేర 25.87 కోట్లుకూడా బయటపడిందని కంపెనీ తెలిపింది. వేతన నిర్వచనం కూడా మారడంతో అదనపుభారం వచ్చిందని తెలిపారు. కంపెనీ యూరోప్‌లోని ఈస్ ట్రీగ్రూప్‌ఆఫ్ జర్మనీ కంపెనీని కొనుగోలుచేసింది. అత్యంత లగ్జరీ ఆటోమోటివ్ ఇంజినీరింగ్ సరేవలు అ కంపెనీ అందిస్తుంది. డ్రైవింగ్; డిజిటల్ ఇంజినీరింగ్ అధునాతను వ్యవస్థలున్న ఈకంపెనీని 51.4 మిలియన్‌యూరోలు అంటే 532.29 కోట్లకు కొనుగోలుచేసామని వెల్లడించింది.






# రికార్డు స్థాయికి దూసుకుపోతున్న పసిడి, వెండి ధరలు

**ముంబయి, జనవరి 16:** ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక ఉద్రిక్తతల నేపథ్యంలో పెట్టుబడులకు సురక్షిత స్థావరంగా మారిన బులియన్‌రంగంలో పసిడి,వెండిధరలు ఊపందుకున్నాయి. కమోడిటీ ఆధారిత బంగారం, వెండి ఇటిఎఫ్‌లు కూడా బలమైనా ర్యాలీని నమోదుచేసాయి. గత ఏడాదితోపోలిస్తే పసిడిధరలు 80శాతం కంటే ఎక్కువగాను వెండిధరలు 190శాతంవరకూ పెరిగాయి.వెండి ఇటిఎఫ్‌లు 188శాతం రాబడిని ఇస్తే బంగారంపై ఈటిఎఫ్‌లు 80శాతంకంటే ఎక్కువ లాభాలు అందించాయి. ప్రస్తుతం ఇటిఎఫ్‌లు రెండూ కూడా రికార్డు గరిష్టాలవద్దనే ట్రేడ్ అయ్యాయి. ఈ భారీ పెరుగుదలలో పెట్టుబడులు ప్రమాదకరమని బులియన్‌రంగ నిపుణులు చెపుతున్నారు. అదనపు పెట్టుబడులు తగ్గించి పోర్ట్‌ఫోలియోను సమీక్షించుకోవాలని సూచిస్తున్నారు. రికార్డుస్థాయి ధరలకారణంగా ఇన్వెస్టర్లలో భయం కూడా నెలకొంటున్నది. వెండిధరలు ఇప్పటికే 200శాతం పెరిగిన క్రమంలో కొత్తపెట్టుబడులు అప్రమత్తంగా చూసుకోవాలని చెపుతున్నారు. ఎంసిఎక్స్‌లో మార్చి ఐదునాటికి ఫ్యూచర్స్ వెండిధరలు కిలోకు రూ.600 పసెరిగి రూ.2,92,152కి చేరాయి. రికార్డు గరిష్టానికి సమీపంలో ఉంది. ఫిబ్రవరి ఐదు ఫ్యూచర్స్ పసిడిధరలు పదిగ్రాములకు రూ.70తగ్గి రూ.1,43,056గా నిలిచింది. దీర్ఘకాలికంగా పెట్టుబడులకు అనుకూలమే అయినా రికార్డుస్థాయి ధరలవద్ద కొత్తపెట్టు బడులకు ముందు పునఃసమీక్షించుకోవాలని నిపుణులు చెపుతున్నారు.




# విప్రో రాబడులు రూ.23,556 కోట్లు





**బెంగళూరు, జనవరి 16:** విప్రో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంస్థ మూడో త్రైమాసికంలో రూ.3119 కోట్ల నికరలాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంలో 3353.83 కోట్లు ఆర్జిస్తే ఈ ఏడాది మూడోత్రైమాసికంలో ఏడుశాతం తగ్గాయి. త్రైమాసికం వారీగాచూస్తే 3.9శాతం క్షీణించింది. 3246.2 కోట్లనుంచి 3119 కోట్లకు పడిపోయింది. బెంగళూరు కేంద్రంగా ఉన్న ఐటి సంస్థ కొత్తలేబర్‌కోడ్స్ అమలుచేయడంవల్లనే నికరలాభంలో క్షీణతకనిపించిందని అన్నారు. ఎంప్లాయీ ప్రయోజనాల ప్రభావంతోపాటు గ్రాట్యుయిటీ బాకియపై సేవా రుసుంకూడా భారీగానే పడింది. కొత్త లేబర్‌కోడ్‌వల్ల 302.8 కోట్లు అదనపు వ్యయం జరిగినట్లు కంపెనీ బిఎస్‌ఇకిఫైలింగ్ ఇచ్చింది. కార్యకలాపాలద్వారా రాబడులు 5.5శాతంపెరిగి 23,555.8 కోట్లకు చేరాయి. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో 22,318.8 కోట్లు రాగా గత త్రైమాసికంలో 22,697.3 కోట్లు వచ్చాయి. ఈ రెండింటితో చూసిన రాబడులు పెరిగాయి. విప్రో బోర్డు తాత్కాలిక డివిడెండ్‌ను ప్రతి వాటాకు ఆరు రూపాయలుగా ప్రకటించింది. డివిడెండ్ రికార్డుతేదీ ఈనెల 27గా ప్రకటించింది. మా అంచనాలకు తగినట్లుగానే మంచి ఫలితాలు వచ్చాయని, విప్రో ఇంటెలిజెన్స్ కీలకంగా కొనసాగిందని సిఇఒ శ్రీని పల్లియా తెలిపారు. కొత్త లేబర్‌కోడ్స్ మాత్రం లాభాల మార్జిన్లపై ప్రభావం చూపించిందన్నారు. విప్రో షేర్లు బిఎస్‌ఇలో 267.25గా కొనసాగాయి.

# 8 ఇ కామర్స్ సంస్థలపై కేంద్రం రూ.44 లక్షల జరిమానా



**న్యూఢిల్లీ,జనవరి 16:** ఆన్‌లైన్ వ్యాపార రంగంలో తిరుగులేని శక్తులుగా వెలుగొందుతున్న అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థలకు కేంద్ర ప్రభుత్వం గట్టి హెచ్చరిక జారీ చేసింది. దేశ భద్రతా నియమాలను తుంగలో తొక్కి అనుమతి లేని వాకీటాకీలను విక్రయించినందుకు 8 ప్రముఖ ఈ కామర్స్ సంస్థలపై కేంద్ర వినియోగదారుల రక్షణ సంస్థ (సిసిపిఎ) మొత్తం రూ. 44లక్షల జరిమానా విధించింది. దేశభద్రతకు ముప్పు కలిగించే వైర్‌లెస్ పరికరాల విక్రయంపై ప్రభుత్వం తీసుకున్న ఈ సుమోటో చర్య ఇప్పుడు పారిశ్రామిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మెటా ఫేస్‌బుక్ మార్కెట్ ప్లేస్, మీషో సంస్థలకు రూ. 10లక్షల చొప్పున జరిమానా వేశారు. జియోమార్ట్, టాక్ ప్రో, చిమియా, మాస్క్‌మ్యాన్ టాయ్స్ సంస్థలకు రూ. 1 లక్ష చొప్పున జరిమానా పడింది. వీరిలో మీషో, మెటా, జియోమార్ట్ వంటి సంస్థలు ఇప్పటికే జరిమానా చెల్లించగా మిగిలిన సంస్థలనుంచి చెల్లింపులు అందాల్సి ఉందని వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే వెల్లడించారు. ఈకామర్స్ ప్లాట్‌ఫారమ్‌లలో సుమారు 16,970 కి పైగా ఉత్పత్తులు ఈ పరిమితిని దాటి పని చేస్తున్నట్లు సిసిపిఎ గుర్తించింది. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న ఈ పరికరాలకు తప్పని సరిగా ఉండాల్సిన ఎక్విప్‌మెంట్ టైప్ అప్రూవల్ సర్టిఫికేషన్ లేదు. ఫ్లిప్‌కార్ట్‌లో సుమారు 65,000 యూనిట్లు ఫ్రీక్వెన్సీ వివరాలు లేకుండానే అమ్ముడు అయ్యాయి. ఈ అక్రమ విక్రయాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం "ప్రివెన్షన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఇల్లీగల్ లిస్టింగ్ ఆఫ్ రేడియో ఎక్విప్‌మెంట్ గైడ్‌లైన్స్ 2025"ను నోటిఫై చేసింది. ఇకపై ప్రతి ఈకామర్స్ ప్లాట్‌ఫారమ్ తమ వెబ్‌సైట్‌లోని రేడియో పరికరాలపై సెల్ఫ్‌ఆడిట్ నిర్వహించి, ఆ ధృవీకరణ పత్రాన్ని ఆన్‌లైన్‌లో ఉంచాల్సి ఉంటుంది. కంపెనీలు తాము మధ్యవర్తులం మాత్రమేనని వాదించినా కేంద్రం కొట్టిపారేసింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.